REGISTERED No1118.

విడిపత్రిక అణా

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212. 313897 Telephone No. 2544.

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1938-వ సం॥ మార్చినెల 8-వ తేది మంగళవారము
(ఈశ్వరనామ సంవత్సరము ఫాల్గునమాసము శుద్ధ సప్తమి)
MADRAS TUESDAY 8th MARCH 1938

సంచిక ౨౮౨ No. 282

Advertise in Annual Supplement ANDHRA PATRIKA For particulars apply to:— The Manager.

ఆంధ్రపత్రిక ఉగాదినంచికకు ప్రకటనలు పంపుడు.
వివరములకొరకు:—
మేనేజరుకు వ్రాయుడు.

అత్యధిక సంఖ్యాకుల ముక్తాల అయితే ఉపయోగించినవారము

1937—38 మదరాసు గుఱ్ఱపుపందెములు 2-వ యెక్స్ట్రా మీటింగు రెండవరోజు బుధవారం 9-3-1938

అమృతాంజనము

అమృతాంజనంవారి తామరతైలము.

"కందము శివలెఁ జెప్పే యందము మఱి గాన యెవరియందును గవిసం.
క్రందన యసదృశనూతన కందర్పా కుందవరపు కవిచౌడప్పా."

అమృతాంజనమువ్యాధి కుపశమనమైనది.

శ్రీదుర్గా కళామందిరము. బెజవాడ. 5-3-38 శనివారము మొదలు
న్యూఢియేటర్సువారి గొప్ప హిందీటాకీ
ప్రెసిడెంటు
PRESIDENT
12—3—38 శనివారం మొదలు
రోహిణీ పిక్చర్సువారి తెలుగుటాకీ
"గృహలక్ష్మి"

బెకహుర్ బ్లేడ్



శ్రేష్ఠమైన మెఫీడ్లు ప్రత్యేక ఉక్కుతో తయారుచేయబడినవి.
ప్రతిచోట దొరకును.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్
స్థాపితము : 1923
హెడ్డాఫీసు : మచిలీపట్నం
బ్రాంచీలు:—
బెజవాడ గవర్నరుపేట, గుంటూరు, నర్సారావుపేట, వంగోలు, ఖమ్మంమెట్టు, హైదరాబాదు, ఏలూరు, రాజమండ్రి, తాడేపల్లిగూడెము, తాపేశ్వరము, సామర్లకోట, కాకినాడ
—:సీజన్ డిపాజిట్లు:—
3½%
కా. సుబ్బారావు, కార్యదర్శి.

చంద్ర సీసా 1-కి రు. 2-0-0
స్త్రీల ఎఱ్ఱ తెల్లకుసుమలు, ముట్టుకొప్పి, యోనిబద్ధము, రజోదోషములు మొదలగు గర్భాశయవ్యాధులనన్నిటిని కుదుర్చును. కేట్లాగుచితిం. శ్రీరమణద్రం ఫార్మసీ, రాజమండ్రి

జర్మన్ పిస్టల్
చూచుటకు భయంకరమైన ఆయుధము. ప్రేలును శబ్దము మోటువంటి మొండి దొంగనైనను భయపెట్టును. అయినను లైసెన్సు లేదు. నిజమైన రివాల్వరు వలె శబ్దము మ్రోగును. సరసగా 10 సార్లు మ్రోగించవచ్చును. ఒక్కొక్క పిస్టలు పాస్టుతో రు 3/- లు మాత్రమే. పోస్టేజి వేరు.
అధికముగా షాట్సుకు 100 కి రు 1/-
GLOBE TRADING COMPANY
119, Fort Street, Fort, BOMBAY.

సీంకీ సాన్
(గవేరియా కు)
అండకోశపు వాపు, వీర్యనాళపు వాపు, మూడదినములలో చుట్టుకు మంజూపును.
సీసా కు 2-0
ప్రధాన
(రిజిస్టరు)
సీలక్షణము కనుగువారికు బుద్ధిమాలకరిభాషధము
4 బ్రాంచీలు
దుర్గామెడికల్ హాల్
గాంధీనగరం బెజవాడ
ప్రధాను స్టాకిస్టులు:—
ఆల్బర్ట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు,
182, హాంటురోడ్, మద్రాసు.

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నిస్త్రాణ, శుక్లస్రవము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
2 డబ్బీలు చాలును.
20 రుపాయల డబ్బీ రు 1-4-0 వి. పి. 0-7-0
(1) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

వ్రణాంతకసుమాకరము
అతిమూత్రము, మధుమేహము, తెల్లకుసుమ, జీర్ణసుఖవ్యాధులను సుఖనష్టమును, పోగొట్టును. క్యాటలాగుచితము.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
— ఏలూరు —

అజీర్ణము వేగు సంబంధమైన జబ్బులకు
HEWLETS MIXTURE
నిరపాయకరమై అమోఘమైన నివారిణి
60 యేండ్లకు పైగానుండి ప్రసిద్ధిగాంచినది.
4 ఔన్సులు 10 ఔ॥ సీసాలలో బజారువంగు దొరకును.
D 42

"NACET" BLADES



నాసెట్ బ్లేడులు కొని యితర చౌకరకము బ్లేడులవలన కలుగు యిబ్బందులను తొలగించుకొనుము. నాసెట్ బ్లేడులు శ్రేష్ఠమైనవి. చౌక. ప్రతిబ్లేడు పెక్కుసారులు పుదుపుగాను హాయిగాను క్షౌరముచేయును. అందువలనే యివి అందరికి ప్రీతికరముగానున్నవి. ఈ బ్లేడులు మూడు రంధ్రముల రేడరులకు పట్టును.
10 బ్లేడులు 7 అణాలు
INV

మీకు కావలసిన
కొలంబియా హచిన్సు ట్విన్ } రికార్డులు
కొలంబియా గ్రామోఫోనులు
కొలంబియా సూదులు పరికరములు
క్రాస్లీ రేడియో
క్రొత్త డిజైనులుగల
ఆభరణములు
వెండిసామానులు
ప్రసిద్ధిజెందిన ఆర్సు రోలెక్సు వాచీలు
వగైరా వగైరా
వెస్పిచుకొనుడు
ఆర్సు గ్రామోఫోన్ అండ్ టాకీస్ లిమిటెడ్
(మేనేజింగు యేజంట్సు పి. ఆర్. అండ్ సన్సు లిమిటెడ్)
క్రొత్త బ్రాంచి గాంధీనగరు,
బెజవాడ.

ప్రకటన

నరసాపురం సబ్ కోర్టులో
S. C. 311/1937
వాదులు: 1. పలాటి పిచ్చయ్య, 2. పలాటి మామిళ్లయ్య.
Vs
ప్రతివాది:—కందా సీతారామయ్య.
ఈ సెంబరు ప్రతివాదికి దావాపత్రమును 6 సార్లు చేయించి పట్టికిన్నీ అమలు జరుగనందున ఆఖరు పర్యాయము ది 21-3-1938 ఇల్లిం తేదీకి తిరిగి సమనునిమిత్తం యీ సెంబరు దావా వాయిదా వేయబడినది. కాబట్టి సదరు వాయిదా తేదీని 10 ఘంటలకు పెకోర్టువారియెదుట ప్రతివాది హాజరై అక్షేపణలను తెలియపర్చుటకు యెడల యెక్స్‌పార్టీ చేసి దావా డిక్రీ యివ్వబడును నని యిందుమూలముగా తెలియపర్చడమయినది.
నరసాపురం 5-3-38 } K. V. Raghavachari, Advocate for Plaintiffs.

నోటీసు

నరసాపురం డి॥ ము॥ కోర్టు
I. P. 4/37
పిటీషనరు, యిన్‌సాల్వెంటు:—కొల్లా చంచయ్య.
క్రెడిటర్లు:—పమిడిముక్కల పిచ్చయ్య వగయిరాలు.
బస్వాపురం కాపురస్తుడగు ప్రస్తుత పాలకొల్లు కాపురస్తుడు అయిన పిటీషనరు తనను యిన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయించమని కోరి మాకోర్టులో దాఖలుచేసిన పిటీషన్‌పై పిటీషనరును నరసాపురం డి॥ ము॥ కోర్టువారు 1-3-38 తేదీన యిన్‌సాల్వెంటుగా అడ్జూడికేటు చేసినారు.
(Sd) G. M. Gupta, Vakil
4-3-38

చీరాల కాల్పుల విచారణ

ఒంగోలు సబుకలెక్టరు సాక్ష్యము

దేశభక్త వెంకటప్పయ్య గారి క్రాసు రీక్షు

కార్మికస ఘపతియున విజ్ఞప్తి

న్యాయమూర్తి హార్వెలుగారి ఎదుట

(ప్రత్యేకవిలేఖరి)

బాపట్ల, మార్చి 7 —

న్యాయమూర్తి, హార్వెలుగారి సమక్షంలో నేటి ఉదయం 11 గంటలకు బాపట్ల జడ్జి మేజ స్ట్రేటు కోర్టు భవనమందు "చీరాల కాల్పుల" విచారణ ప్రారంభమైనది విచారణకు తోడ్పడ వలసినదిగ నియమింపబడిన ఆసెంబ్లీసభ్యుల లిరువురిలో శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు గారొక్కరుమాత్రమే నేడు హాజరైరి. శ్రీ పి. బుచ్చప్ప నాయుడుగారు రాలేదు. కోర్టు భవనము న్యాయవాదులచేతను, పౌరులచేతను క్రిక్కిరిసియుండెను. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కొత్తా చలపతి, చింతలనేని భావయ్య, డాక్టరు ఆముంచర్ల చలపతి, మూడభూషి నరసింహారావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, బూదరాజు లక్ష్మీ నారాయణ, మల్లాది యజ్ఞనారాయణ, బూదరాజు నరసింహారావు ప్రభృతులు విచారణను గమనించు చుండిరి.

శ్రీ పేపా సుబ్రహ్మణ్యంగారు యూనియన్ పక్షమునను, పంగులూరి శేషతల్పశాయిగారు పొగాకుకంపెనిపక్షమునను, డి. శ్రీనివాసరాయణ (పబ్లికు ప్రాసిక్యూటరు) ప్రభుత్వపక్షమునను వాదించిరి.

యూనియనుపక్షమున శ్రీ పేపాగారు ప్రభుత్వసాక్షులను క్రాసుషరీక్షచేయుట కీస్థితిలో నిరాకరించినందుచేత పలువురకు కొంతనిరుత్సాహము జనించెను. కాని శ్రీ వేంకటప్పయ్యపంతులుగారు సాక్షులను చాలవరకు అనేకమైన ముఖ్యమగు ప్రశ్నలను వైచిరి.

కార్మికసంఘపక్షమున విజ్ఞప్తి

యస్. పేపాగారు యీ క్రింది పిటీషన్లు కార్మికసంఘపక్షమున హార్వెలుగారికి సమర్పించిరి:—

"14-2-38 వ తేదినాయిచం జరిగిన విషయములనుగూర్చి విచారణ చేయుటకు దొరతనము వారు మొదట లేబరుకమీషనరుటి జి. రూథర్ ఫర్డు ఐ ఎస్ గారిని నియమించిరి. కాని రూథర్ఫర్డుగారు విచారణ నుజరుపలేదు. రూథర్ ఫర్డు గారు విచారణ చేయుచుని చీరాలలో తెలియగానే పోలీసువారు 9 మంది కార్మికులను అరెస్టుచేసి జామీనుమీద వదలిరి 1-3 38 న మరి 23 మందిని అరెస్టుచేసిరి. వారిని గూడ జామీనుమీద వదలిరి. 14-2-38 న అల్లరులు జరిగినప్పుడు దీ ల ను చుట్టుపట్ల గ్రామములలోను నివసించుచున్న చాలమంది వర్కరులపై నను యితరులపైనను పోలీసువారు కేసులను రిజిస్టరు చేసిరి. వీనిలోకేసు 148, 151, 152, 332 సెక్షనుక్రింద కేసులు రిజిస్టరు చేయబడెనని పోలీసువారు తెలిపిరి. పత్రికలలోగూడ నిటులనే ప్రకటింపబడెను.

2 వర్కరులందరును ఐ. ఎన్. టి. డి. కంపెనీపై నాధారపడియే బ్రతుకునున్నారు. అందువలన యజమానులకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు వారు భయపడుచున్నారు. తరువాత వారిపైని క్రిమినలు కేసుచేసి వారిని అరెస్టుచేసినందున వారికి భయము మరింత అధికమైనది. చీ రా ల లోను సమీపగ్రామములలో రిజర్వుపోలీసులు, ఆర్డ్లీపోలీసులు, పోలీసు ఆఫీసరులు, కానిస్టేబులు మున్నగువారు విస్కిలి హెచ్చుగా నున్నారు. చీరాల పోలీసుమయముగా నున్నది. 14-2-38 వ తేదీకి పిమ్మట వెంటనే శాంతి నెలకొల్పబడెనని దొరతనము వారు ప్రకటించిరి గాని పోలీసువారి నిటనుండి పంపివేయలేదు. "ఈ విచారణలో మీయెదుట సాక్ష్యమిచ్చినవారికి చాల కష్టములు కలుగును" అని పోలీసువారు ప్రజలను బెదరించుచున్నారు. ఇందువలన మీయెదుట సాక్ష్యమిచ్చుటకు ప్రజలు సాహసించుటలేదు. ఇప్పుడు చేయబడిన కేసులను రద్దుచేసినగాని వర్కరులు సాక్ష్యమిచ్చుజాలరని ప్రధానమంత్రితో స్పష్టముగా తెలిపియున్నాము. మాపక్షాలు ఎస్. పేపాగారు యీ నెల 5 వ తేదీ సాయంకాలము కివటికి వచ్చిరి. సాక్షులతో న్యాయవాది సంభాషింపలేకపోగా గాని ఆయనవద్దకు వచ్చుటకు గూడ వర్కరులకు ధైర్యము లేకపోయినది. అందువలన 14-2-38 వ తేదీని జరిగిన నిజస్థితి మా న్యాయవాదికి తెలుపుటకు గూడ వీలులేకపోయినది. ఈవిషయములనన్నిటిని అంతిమార్థద్వారా యీ నెల 6 వ తేదీని మా న్యాయవాది ప్రధానమంత్రికి తెలియజేసెను.

3. ఇప్పుడు చేయబడిన కేసులను రద్దుచేయవలెను. ఈవిషయము వర్కరులందరికిని బాగుగా తెలియవలెను. అంతవరకును గా సాక్ష్యమిచ్చుటకు మీయెదుట కు రాజాలరు.

4. వారిపైని కేసులు త్వరలో నే విచారణకు వచ్చునుగాన ఖరుదు మీయెదు. తొమ్మిదితెలిపిన విషయములను పోలీసువారు గ్రహించి కేసును కూర్చెదరనియును, యీవిషయములను తమకు ప్రతికూలముగా నుపయోగించెదరనియును వర్కరులు భయపడుచున్నారు. కావున దొంతనము వారుగాని నిరుగాని వారి భయము తొలగు పర్యాన్తము చేయగోరెదము. దీనిగూర్చి దొరతనము వారుగూడ విజ్ఞప్తి పంపబడెను.

5 కావున మీరు వీటిని దృష్టిని బాగుగా బాలోచించి ఉత్తరువుల నొప్పగగోరెదము. స్వేచ్ఛగా వర్కరులు సాక్ష్యమిచ్చుటకుఅవకాశమును కలిగింపవలెనని విన్నవించుచున్నాము.

ఈ నెల 7వ తేదిని న్యాయమూర్తి హార్వెలుగారియెదుట బాపట్లలో విచారణప్రారంభమునుగాన సాక్ష్యమియ్యగోరువారు తెలుపదలచినవిషయములు లిఖిత స్టేటుమెంటులను యూనియనువారు పంపుదుగా న్యాయమూర్తికి పంపవలెను. అని గుంటూరుజిల్లా కలెక్టరు ఈనెల 5 వ తేదీని వ్రాసినలేఖ 6 వ తేదీ ఉదయమున 10-45 గంటలకు యూనియను అధ్యక్షకార్యదర్శులకు చేరినది. మీలేఖ జిల్లాకలెక్టరు కెప్పుడుచేరినదో యూనియనువారికి తెలియదు. బాపట్లనుండి 5 వ తేదీన కలెక్టరు పంపిన లేఖ చీరాలలోనున్న యూనియను వారికి 6 వ తేదీన చేరుటకుగల కారణముగూడ తెలియదు. ఇటులనే లేఖ యూనియనుకు అలస్యముగా వచ్చుటచే యూనియనువారు వర్కరులను కలుసుకొనుట కవకాశము లేకపోయినది. నిన్నను ఆదివారము సెలవుదినమగుటచే వర్కరులలో చాలమంది స్వంతపనులమీద యితరగ్రామములకు వెళ్లిరి. వర్కరులలో సాక్ష్యమియ్య దలచినవారినిగూడ యూనియనువారు కలుసుకొనలేకపోయిరి.

కావున మీరు హెచ్చుకాలము గడువుయివ్వగోరెదము. అటులు చేసినచో యూనియనువారు దొరతనమువారికి విజ్ఞప్తిని పంపి యీకేసులను రద్దుచేయునట్లు కోరెదరు.

మీరటులు హెచ్చుకాలము వాయిదా నియ్యలేనిచో కనీసము మూడురోజులయినను గడువియ్యగోరెదము. ఈలోగా సాక్షులవద్దనుండి స్టేటుమెంటులను తీసుకొని తమకు పంపెదము." అని యూనియను న్యాయవాది బాపట్లలో ఎస్ క్వయికి ఆఫీసరు న్యాయమూర్తి హార్వెలుగారికి విజ్ఞప్తిని పంపెను.

ఈ పెటిషనున గలు ప్రధానమంత్రికిగూడ పంపబడెను. న్యాయమూర్తి హార్వెలుగారు నేడు విచారణను ప్రారంభించిరనిగూడ ప్రధానమంత్రికి తెలుపబడెను.

ఒంగోలు సబ్ కలెక్టరు సాక్ష్యము

జాయింటు మేజస్ట్రేటు, ఒంగోలు సబుకలెక్టరుఅయిన కారల్ స్టన్ గారు, న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పుచు, యీ క్రింద విధముగా సాక్ష్యమిచ్చిరి.

1937 అక్టోబరు 26 తేది పొగాకుకంపెనీ పనివారల union స్థాపింపబడినది. ఆ రోజు ఉదయం సమ్మె ప్రారంభమైనది 27 వ తేదీ రాత్రి union వారు పనివారలయొక్క కొరతలను ప్రకటించిరి 28 వ తేదీ కంపెనీ ఉద్యోగులను మాచి మాట్లాడితిని. పనివారల కోర్కెలు ఏవియో తెలిసికొనుటకుగాను, తమ సూచనాపత్రములు పంపితి మని కంపెనీ అధికారులు తెల్పిరి 27వ తేదీ యూనియను అధ్యక్షులు ప్రతిచేసి, పనివారందరి పక్షమున ఉపన్యసించెను వారు తాబూకాకాంగ్రెసుఅధ్యక్షులని నానమ్మకము. ఉపాధ్యక్షులుగా పదరుకంపెనీలో హెచ్చుసూస్తాగా ఎన్నుకొనబడెను. కార్యదర్శి, కంపెనీ ఉద్యోగి అవునో కాదో నాకు తెలియదు. 28 తేదీ పనివారు సమ్మెనూనివైచి పనిలో ప్రవేశించిరి. యూనియను అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, మేము అందరముకలసి, కంపెనీ నిర్వాహకుతో సంప్రతించితిమి. యూనియనువారి కోర్కెలకు 3 వారములలో సమాధానము నిచ్చెదమని, కంపెనీవారు చెప్పిరి. 3 వారములు గడువు కావలసినిమ్మట, జీతమును హెచ్చించుటకును, పనిచేయుగంటలను తగ్గించుటకును, మరి కొన్ని కోర్కెలు సమ్మతింపబడలేమని కంపెనీవారు సమాధానమిచ్చిరి. ఆ సంవత్సరమంతా మరేయియు చిక్కులు లేకయుండెను. ఒకరిద్దరు పనివారు మాత్రం పనినుండి తొలగింపబడిరి. యీ విషయమై నేను కంపెనీవారితో ఆలోచించగా, అటువైపు పనివారి నెవ్వరిని తొలగించమని వాగ్దానము చేసియుండిరి. యూనియను రిజిస్టరుఅగుటకు పూర్వము మరేవిధమైన తొందరలు కలుగలేదు. యూనియను రిజిస్టరు అయిన వెంటనే యూనియనువారివద్దనుంచి రాయబారములు ప్రారంభమాయెను. పనివారల కష్టసుఖములనుగూర్చి, వారి కొరతలను గురించి, ఎడతెగని ఉత్తరములు కంపెనీవారికిని, నాకును, యూనియనువారు పంపుచు వచ్చిరి. ఆ ఉత్తరములన్నియు, యజ్ఞనారాయణగారి సంతకము కల్గియుండెను. వాటిలోకక్షు కార్మికశాఖ మంత్రిగారికి, కార్మిక కమీషనరుగారికి, కలెక్టరు, సబుకలెక్టరు, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి, వీరలందరకు పంపబడెను. యీ విషయములో నేనేమియు చేయజాలకపోతిని. యూనియను వారలపట్ల, కంపెనీవైఖరి ఏమో తెలుసుకొనవలసినదిగా, కార్మికశాఖా మంత్రిగారు నాకు తెలియచేసిరి. నేనాపనియందును, కంపెనీయొక్క జిల్లా మేనేజరుకు వ్రాసితిని. యూనియను రిజిస్టరుయిన్నాళ్లు చేయుటకు, సిద్ధముగనున్నారో లేనిచో అందులకు కారణము లెవ్వియో తెలుపవలసినదిగా కంపెనీ మేనేజరుకు నేను వ్రాసితిని. యూనియను అధ్యక్షుడు, కార్యదర్శులనైనా కార్యనిర్వాహకులు, కంపెనీయొక్క ఉద్యోగులు కాకపోవుటచే, యూనియను రికగ్నయిజు చేయజాలమని తెలియచేసిరి. తరువాత కంపెనీవారిచ్చిన నోటీసు (ఉపసంహారపత్రము) పనివారలు నిరాకరించిరన్న విషయ మొక్కటి తప్ప వేరేవిధమైన చిక్కుగాని తటస్థించలేదు. ఫిబ్రవరి 8 వ తేదీ యజ్ఞనారాయణగారి వద్దనుండి నాకొక తంతివచ్చినది అందు కంపెనీవారు, పనివారలను కసిబూ పీడించు చున్నారనియు, సమ్మెజరుగు పరిస్థితి ఏర్పడవచ్చునని సూచింపబడియుండెను యీతంతివలన పరిస్థితు లంతగా విషమించినట్లు నేను భావించలేదు. కాని ఆ మరునాడు అనగా, 9 వ తేదీ నేను చీరాల మీదుగా పోవుట తటస్థించినది. కొన్ని గంటలకాలము చీరాలలో మకాం చేసి, స్థితిగతులను విచారించితిని. వర్కరులు యిన్ స్పెక్టరు నాకు, కనపించెను. పని చేయక మట్టము పడిన కొందరు పనివారలను కంపెనీవారు పనినుండి తొలగించిరనియు, యీ హేతువుచేత ఫ్యాక్టరీలో పని అంతయు నిలచిపోయినదనియు వారు చెప్పిరి. పనివారు ఫాక్టరీకివెళ్లకూడా పని చేయ నిరాకరించిరని తెల్పిరి. ది 9 న ఫ్యాక్టరీ కట్టివేయబడినట్లు నాకు తెల్పిరి. ఈ విషయమై కంపెనీ అధికారులనుకూడా నేను సంప్రతించితిని. ఆ వుదయమే లేబరు కమీషనరు, సెటిలుమెంటు తనిఖీకి అడ్డకడకు వచ్చియుండిరి నాటి సాయంత్రం లేబరు కమీషనరునుచూచి మాట్లాడితిని. 8 బర్వుపోలీసు 2 సెక్షనులను పిలిపించి వాని సిద్ధముగా యుంచవలసినదని లేబరు కమీషనరుగారు నాకు సలహానిచ్చిరి. 2 సెక్షనుల రిజర్వును బాపట్లలో సిద్ధముగనుంచి అవసరమైనప్పుడు చీరాలకు పంపవచ్చునదిగా జిల్లాపోలీసు సూపరింటెండెంటుకు, అవసరతంతిని పంపితిని. 10 వ తేదీ వుదయం వారు చీరాలవచ్చిరి డిప్యూటి తహసీలుదారు ఆఫీసువద్ద పోలీసువారు విడిది చేసిరి. లాఠీలను ప్రయోగించువారు 15 మంది, గుర్రపుస్వారీ ప్రేల్చువారు 15 మంది మొత్తం 30 మంది వచ్చియుండిరి. నెలకితీయులు పుచ్చుకొను వారందరును 10వ తేదీన పనిలో చేరవలసినదిగా, 9 వ తేది కంపెనీవారు ఒకనోటీసుపంపిరి. సమ్మె 13 వ తేది వరకు జరుగుచునే యుండెను. సుమారుస్తాలెవ్వరు పనిలో చేరలేదు. కార్మికులందరిని సాధ్యమైనంతత్వరలో పనిలో చేర్చుకొనవలసినదిగా 10వ తేది కంపెనీవారునోటీసుకట్టిరి. దానివలనకూడా ప్రయోజనము లేకపోయెను. 11వ తేది రాత్రి 2గంటలకు యజ్ఞనారాయణగారు హెడుసుమాస్తా వాయొద్దకు వచ్చి మాట్లాడిరి. మంత్రిగారు వచ్చులోపల సమ్మెను ఏవిధముగానైన పరిష్కారము చేయవలెనని ఆదుర్దాపడుచున్నామనిన్ని, అందులకు మీరేమిసలహాయిచ్చెదరని, నన్నడిగిరి. మేము చాలాసేపు సంభాషించితిమి. కార్మికులు నందరిని తిరిగి పనిలో చేర్చుకొనెదమని బహిరంగంగా టంటమాచేసినచో పనివారందరు వచ్చెదరని చెప్పిరి. అంతపైన నేను కంపెనీ అధికారుల చూచితిని. కాని వారు టంటమాచేయుటకు సమ్మతించ లేదు. ఫ్యాక్టరీపని ప్రారంభించుటకు సూచనగాబిగిలు స్ట్రేరించుటకు మాత్రం ఒప్పుకొనిరి. యజ్ఞనారాయణగారుమాత్రం పనివారలను పనిలో చేరవలసినదిగా నోటీసులు పంపిరి. 13వ తేది కార్మికమంత్రిగారు చీరాల రావలసి యుండెను. వారు వచ్చులోపల సమ్మెను ముగించుటకు యజ్ఞనారాయణగారు ఉత్సహించుచుండిరి.

కొండా వెంకటప్పయ్యగారు:—ఇది సమ్మెయా లేక లాకౌటా అని తెల్సుకొనగోరిరి.

న్యాయమూర్తి:—ఇది పనిమానుకొనుటయే. అనగా పనివారలు పనిలోనికివచ్చియు పనిచేయ నిరాకరించుటయే.

కారల్ స్టనుగారు చెప్పుచూ 12వ తేది తాము తిరిగి చీరాలవచ్చితిమనియు ప్రజలు విస్తారముగా అచ్చటచ్చట గుమిగూడి యుండుట మాత్రము చూచితిమనియు, పికెటింగుజరుగుచున్నదో లేదో చెప్పజాలననియు, పోలీసువారు బందోబస్తులో నుండిరనియు పికెటింగు నాపుటకై పోలీసువారు చర్య తీసికొనుట తాను గమనించి యుండలేదనియు, ప్రజలందరు మంత్రిగారికాకై ఎదురుచూచు చుండిరనియు చెప్పిరి.

13 వ తేది సాయంకాలం 3గంటలకు మంత్రిగారు వచ్చిరి మంత్రిగారు మొదట కంపెనీ అధికారులతో మాట్లాడిరి. పిదప యూనియను అధ్యక్షునితోను మాట్లాడిరి. యితర ప్రభుత్వోద్యోగులతోకూడ సంభాషించిరి. పనినుండి తొలగించబడిన 182 మందిని పూర్తిగా మరల చేర్చుకొనుటకు కంపెనీవారి అశక్తతను తెలియచేసిరి. కొoll వెంll పంతులుగారు పనివారందరును ఒకరోజులో చేర్చుకొనవలసినదిగా చెప్పిరా? లేక వారం పదిరోజులలో క్రమక్రమముగా చేర్చుకొనవలసినదిగా చెప్పిరా?

కారల్ స్టను:—ఆవిధమైన సూచనను వారేమియు చేసియుండలేదు. నిల్పివేయబడిన పనివారందరిని పనిలో చేర్చుకొనవలసిన దని మాత్రమే వారు నొక్కి చెప్పిరి.

కొoll వెంll పంతులుగారు:—వారు గడువు సూచించిరా!

కారల్ స్టను:—గడువు విషయమై రాలేదు. నిల్పివేయబడినవారందరి చేర్చుకొనుట సాధ్యము కాదని కంపెనీవారు చెప్పిరి. ఎందుకనగా కొత్తగా చేర్చుకొనినవారిని తీసివేయుటకు వారికి యిష్టము లేకపోయెను.

కొoll వెంll పంతులుగారు:—తమ అనుభవమునుబట్టి యజమానులకు యూనియనువారికి వచ్చిన తగాదాలలో ఒక్క పనికైన నష్టము కలుగచేయక అందరను పనిలో చేర్చుకొనుటయే మొదటి మరతు అని మంత్రిగారు చెప్పియుండిరా!

కారల్ స్టన్:—సమ్మె జరుగునపుడు నడుమంత్రంగా పనిలో చేయవారల నొకరినైన పనిలో నుంచుకుండుటయే యిట్టి పరిష్కారమునకు మొదటి మరతిని మంత్రిగారు నడివిరి

కంపెనీవారితో తాను నడపిన రాయబారములు నిష్ఫలమైనట్లు, గిరిగారు యజ్ఞనారాయణగారితో చెప్పిరి. ఈ వార్త వారికి ఆశాభంగము కలుగచేసినది. మంత్రిగారు పెటిల్మెంటు ఆఫీసరును, పోలీసువారితోను మాటాడుచు, వారందరు నిష్పక్షపాతముగా నుండవలసినదని హెచ్చరించిరి. గిరిగారు పనివారలపక్షంలో యీ సమ్మెనుగురించి ఏమియు చెప్పలేదు. తర్వాత కార్మికులలో కొంత ఆశాభంగము, అసంతృప్తికల్గినట్లు వినియుండితిని. చాలామందిమాలీలు మరునాడు పనిలో చేరుటకు సిద్ధముగనుండిరనియే నా అభిప్రాయము కాని తాను నుత్తర్వు యిచ్చువరకు పనికిపోవలదని యజ్ఞనారాయణగారు పనివారలకు తెల్పిరి. 14-వ తేది ఉదయం పికెటింగు జరిగినది. కొoll వెంll పంతులుగారు, రూథర్ఫర్డుగారు యిక్కడకు వచ్చి చేసినపని యేమి?

సాక్షి:—యూనియను కార్యదర్శి కలుసుకొని మాట్లాడెను. ప్రెసిడెంటుతో మాట్లాడినట్లు లేదు.

కొoll వెంll పంతులు:—కంపెనీవారి బంగళాలోనే వారు బస చేసియున్నారుగదా?

సాక్షి:—అవును.

కొoll వెంll పంతులుగారు:—9-వ తేది ఉదయంగదా వారు వచ్చినది? ఫ్యాక్టరీకట్టివేయుటనుగురించి వారేమని సలహానిచ్చిరి?

సాక్షి:—నాకేమి తెలియదు.

కొoll వెంll:—వారు కంపెనీ కట్టివేయబడినదను నోటీసును తీసివేయవలసినదిగా సూచనిచ్చిరా?

సాక్షి:—నాకు ఏమియు తెలియదు. కాని కంపెనీలో పని నిలచిపోయినందులకు ఆశ్చర్యము తెలిపిరి. సలహావిషయం నాకు తెలియదు.

14-వ తేది ఉదయం 6 గంటలకు, సర్కిలు ఇనస్పెక్టరుగారి తోబాటు నేను ఫ్యాక్టరీదగ్గరకు వెళ్లితిని. అప్పుడు పికెటింగు తీవ్రముగా జరుగుచుండెను. రోడ్లంతట ప్రజలు గుంపులు గుంపులుగా కూర్చుండిరి. బహుబలాత్కారంగా పనికిపోయెడివారిని అటంకపరచుట చూచితిని. కొంత సేపు అక్కడవుండి తిరిగి వచ్చునప్పుడు యజ్ఞనారాయణగారు ప్రక్కలో ఉపన్యసించుట దూరము నుండియే వింటిని 694 మంది పనిలోనికి పోయినారు యీ కలభావుండదని ఊహించితిని. సర్కిలు ఇనస్పెక్టరు పోలీసుదళముతో అచ్చటనే యుండెను. మరల 12 గంటలకు ఫ్యాక్టరీకి వెళ్లితిని కాని అప్పటికి కూడా అల్లరి యేమియు లేకుండెను.

కొoll వెం.—పనివారు తమ చేతులలో కర్రలు పుచ్చుకొని యుండిరని వాటిలో కొన్ని ప్రాణ ఉపద్రవము కలిగించునవి అని సాక్షి చెప్పెను. వాటివివరము మేమి?

పోలీసువారు 4 కర్రలను కోర్టులో చూపించిరి. కొన్ని పొడవును పొట్టిగను యుండెను. 2 లావుపాటివి 2 కేరలం చెక్క కర్రలు వంటివి అంతే కాని మరేవిధమైన వస్తువులు కావు. ఆ కర్రలు చేత పుచ్చుకొని వెంకటప్పయ్య పంతులుగారు ప్రాణహానిని కలుగచేయు ఆయుధములా యివి అని సాక్ష్యముగ అనిరి.

న్యాయమూర్తి:—గుంపులో ఒకరు వుమిని పట్టుకొని యుండుటవలన పబుకలెక్టరు కాల్పులు ఉత్తర్వు లెనినటుల సూచింపబడినది నిజమేనా?

సాక్షి:—ఒక మనిషి ఉలిని చేతిపట్టుకొని యుండెను. దానిని ఆతనిచేతి నుండి లాగివేసితి నని పబుఇనస్పెక్టరు నాకు చూపెను.

కొం. వెం. ఆమనిషిని ఎందులకు పట్టి అరెస్టు చేయలేదు.

సాక్షి:—పబు ఇనస్పెక్టరు పట్టుకొనుటకు ప్రయత్నించెను గాని, ఆతడు పారిపోయెను.

అచట చేరిన గుంపులో కొందరివద్ద కర్రలు వున్నవి. పనివారందరు ఫ్యాక్టరీ చుట్టు మూగియుండిరి. తుపాకులు కాల్చుటకు ముందు గుంపును చెదరకొట్టుట, వెనుకకు నెట్టుట యీ మొదలైన వ్యవహారం కాడ ఒక గంట సేపు పట్టెను.

పిమ్మట పోలీసువారు కాల్పులకు ముందు ప్రజలను హెచ్చరించు జండాను ప్రదర్శించిరి. ఆ జండాపైని తెలుగుతోపెద్ద అక్షరములతో యీవిధమున వ్రాయబడియున్నది.

"యీ గుంపు తక్షణం చెదరిపోవలెను. లేని యెడల మీరు తుపాకితో కాల్చబడెదరు",

కొoll వెంll యీ జెండాను పోలీసువారు అప్పుడు తీసివెంట తెచ్చియుండిరా.

సాక్షి:—రిజర్వువారు తమతో దీనిని తెచ్చిరి. గుంపుకు కొంతదూరము వరకు నెట్టివైచితి మనిన్నీ, మరల వారు ముందుకు రా సాగికినిన్నీ చిట్టచివరకు గత్యంతరము లేక వారిపై తుపాకులు పేల్చితిమనియు నుడివిరి. తుపాకులు కాల్చులకు పూర్వం 3 మార్లు ప్రజలను వెనుకకు నెట్టితిమని సాక్షి చెప్పెను.

వెంll పంతులుll ఒక్కొక్కతూరి ఎంతేసి దూరం నెట్టితిరి.

సాక్షి:—మొదటసారి 50, 60 గజములు వరకు 2 వ తూరి షుమారు 100 180 గజముల వరకు 3 వ మారు షుమారు 100 గ. వరకు.

కొoll వెంll ఫ్యాక్టరీ వెలుపల అంతా యిసుకగదా! యీ రాళ్లు ఎక్కడ నుండి వచ్చెను.

సాక్షి:—ఆ ప్రక్కనే సురక యుండెను.

కొoll వెంll ఫ్యాక్టరీ కాంపౌండు లోపలనా? వెలుపలనా!

సాక్షి:—వెలుపలనే.

కొoll వెంll ఆ రాళ్లు ఎతవాటివి

సాక్షి:—ఆ రాయి దెబ్బ తలపైన తగిలితే మనిషి చనిపోతాడు. యీ రాళ్లను మేము మరు సటిదినం బాగ్రత్త చేసినాము.

కొoll వెంll గారి ప్రశ్నలకు సమాధానము చెప్పగు 2 బార్లు తుపాకులు పేల్చబడెననిన్నీ ఆసమయమున తా మచ్చట లేకపోవుటచేత మొదట బారుపెట్టి కాల్చినప్పుడు ఎవ్వరైనా వచ్చిరో లేదో తాను చెప్పజాలననిన్నీ, చెప్పిరి.

కొoll వెంll మీరు తర్వాతనైనా విచారించ లేదా!

సాక్షి:—లేదు,

వెంll పంతులుll ఆ సమయమునే ఒకమనిషి ఆస్పత్రికి మోసుకొని పోబడిన సంగతి తెలియునా?

సాక్షి:—నాకు తెలియదు

కొoll వెంll తర్వాతనైనా విచారించితిరా?

సాక్షి:—ఒక మనిషి ఆస్పత్రికి లెచ్చినట్లు తర్వాత తెలియవచ్చెను.

ఆతడు మొదట కాల్పులలో ఆహతి అయెనో లేక 2 వ మారు దెబ్బ తగిలెనో నాకు తెలియదు.

కొoll వెంll ఆ మనిషి మొదటి కాల్పులకే చనిపోవుటల మీతో ఏదైన చెప్పిరా?

సాక్షి:— చెప్పలేదు.

కొoll వెంll చనిపోకపూర్వము ఏమైనా వాఙ్మూలము తీసుకొనబడెనా?

సాక్షి:— నేను చూడలేదు. కాని తీసుకొనబడెనని నా నమ్మకము.

కొoll వెంll చీరాలలోను, గుంటూరులో కూడా, చనిపోవుటకు ముందు వాఙ్మూలములు గైకొనబడిన విషయము మీకు తెలియునా?

సాక్షి:— కావచ్చును.

అంతటితో కోర్టు వారు ఫలహారమునకు లేచిరి.

మధ్యాహ్నము తిరిగి సమావేశమైనప్పుడు, కారల్ స్టనుగారు కొలది నిముషములో సాక్ష్యమిచ్చిరి. పికెటింగు బలాత్కారముగా జరుపబడెనని చెప్పిరి.

తర్వాత చీరాల డాక్టరు కె. ఆర్. రామచంద్రశాస్త్రిగారు, గుంటూరుజిల్లా అసిస్టెంటు సర్జనుగారు, బాపట్ల సర్కిలు యస్ ఇన్స్పెక్టరు రావుసాహెబు బి. యల్. నారాయణరావు నాయుడుగార్లు సాక్ష్యమిచ్చిరి.

నేటి సాయంకాలము 5-30 గంటలకు పోలీసు సాక్ష్యము ముగింపబడెను. రేపటిదినము పొగాకుకంపెనీ అధికారులను విచారింపబడుదురు.

రాయలసీమ వైశ్యసభా స్థాయిసంఘము

రాయలసీమ వైశ్యసభా స్థాయిసంఘపదస్థుల సమావేశము 15-3-38 తేదినను కర్నూలు జిల్లా వైశ్యసంఘ కార్యనిర్వాహకవర్గమువారి చేత 16-3-38 వ తేదీనను నంద్యాల పట్టణమున జరుపుటకును నిర్మాణకార్యక్రమము పట్టుదలగా సాగించుటకును నిశ్చయించినాము గాని ఆయా సంఘములతో సభ్యులెల్లరు తప్పక హాజరుకావలయునని వేడుచున్నాము. వైశ్యసంఘములలోగల వైమనస్యములను తొలగించి వికేంద్రీకరణ గూర్చుటకై రాయలసీమ వైశ్యమహాసభవారిచే నియమింపబడిన జడ్ కమిటివారుకూడా యిప్పుడే తమ బాధ్యతను నిర్వహింపవలసియున్నది. గనుక తప్పక హాజరగుదురని ప్రార్థన.

వసుమర్తి వీరభద్రస్వామి,
అధ్యక్షులు

చీరాల కూలీలసహాయనిధి

గుంటూరు, మార్చి 6:—

గుడివాడ తాలూకా కాంగ్రెస్ కార్యవర్గం వారు చీరాల కాల్పులలో చనిపోయినవారి కుటుంబములకుగాను 5-3-38 న మనిధార్థరు ద్వారా రు 15-0-0 లు పంపియున్నారు.

ఉప్పుటూరు వెంకటపున్నయ్య

సాక్షి:—ఒక మనిషి ఆస్పత్రికి లెచ్చినట్లు తర్వాత తెలియవచ్చెను.

ఆతడు మొదట కాల్పులలో ఆహతి అయెనో లేక 2 వ మారు దెబ్బ తగిలెనో నాకు తెలియదు.

కొoll వెంll ఆ మనిషి మొదటి కాల్పులకే చనిపోవటుల మీతో ఏదైన చెప్పిరా?

సాక్షి:— చెప్పలేదు.

కొoll వెంll చనిపోకపూర్వము ఏమైనా వాఙ్మూలము తీసుకొనబడెనా?

సాక్షి:— నేను చూడలేదు. కాని తీసుకొనబడెనని నా నమ్మకము.

కొoll వెంll చీరాలలోను, గుంటూరులో కూడా, చనిపోవుటకు ముందు వాఙ్మూలములు గైకొనబడిన విషయము మీకు తెలియునా?

సాక్షి:— కావచ్చును.

అంతటితో కోర్టు వారు ఫలహారమునకు లేచిరి.

మధ్యాహ్నము తిరిగి సమావేశమైనప్పుడు, కారల్ స్టనుగారు కొలది నిముషములో సాక్ష్యమిచ్చిరి. పికెటింగు బలాత్కారముగా జరుపబడెనని చెప్పిరి.

తర్వాత చీరాల డాక్టరు కె. ఆర్. రామచంద్రశాస్త్రిగారు, గుంటూరుజిల్లా అసిస్టెంటు సర్జనుగారు, బాపట్ల సర్కిలు యస్ ఇన్స్పెక్టరు రావుసాహెబు బి. యల్. నారాయణరావు నాయుడుగార్లు సాక్ష్యమిచ్చిరి.

నేటి సాయంకాలము 5-30 గంటలకు పోలీసు సాక్ష్యము ముగింపబడెను. రేపటిదినము పొగాకుకంపెనీ అధికారులను విచారింపబడుదురు.

ప్లాటినంగోల్డుతో చిట్లనిపాయింటు

అతనికలము చాలసార్లు ఇబ్బందికలిగించెను

C/54 M/X7209 London, Nov 26 1937
Midland Bank Limited 196, PICCADILLY, W.1.
Pay John Jones or Order
£ M

—అపుడతను పార్కర్ వాక్యుమటిక్ కొనెను

ఈ టెలెవిజన్ కలము చివరవరకు ప్రతివిషయములో బాగుగా పనిచేయును!

102% ఎక్కువసిరా పట్టును. లోపల యెంత సిరా యున్నది స్పష్టముగా కనబడును. మీరు యితరులు-కలము వాడువా రందరు యిటువంటి కలమునే కోరియున్నారు. పార్కరువారి నూతనమైన కలము, మీకు ఇబ్బంది కలిగింపనికలము, సిరా 102% యెక్కువపట్టుకలము, ఎంతసిరా యున్నది స్పష్టముగా తెలుపుకలము. ఇతరకలములకు చేతగానిపని చేయుగల కలము—పార్కర్ కలము.

కేవలము క్రొత్తమాడలు, ఆభరణమువలె ప్రకాశించుచు పెరల్ అండ్ జెట్-బంగారము-అందమైన ఆకారము-చిట్లని పాయింటుగల పాలి - యిన్నియు కలిసి పార్కర్ కలము అత్యుత్తమమైనదిగా నున్నది.

దీనికి సంబంధించిన పరికరములన్నియు సీలుచేయబడును. ఈవిధముగా ప్రతి పార్కర్ వాక్యుమటిక్ అన్నివిషయములలోను నిర్దుష్టమైనదిగా గ్యారంటీ చేయబడును.

దీనిని వాడుచున్నచో చాల మనోహ్లాదముగా నుండును. బహుమతిగా నొసంగుటకుగూడ మేలైనది. బాణము నుత్తుకలిగిన క్లిప్ గూడ అమర్చబడియున్నది "పార్కర్ వాక్యుమటిక్" అనుస్టాంపుగూడ యుండును. ఇవి అసలురకము పార్కర్ కలములకు చిహ్నములు.

సిరా స్పష్టముగా కనబడును.

Parker VACUMATIC

ధరలు: రు. 31/- 30/- 25/- 16-8

ఫ్యాక్టరీ సేల్సు రిప్రజంటేటివులు:—డాక్టర్ అండ్ సీమర్ లిమిటెడ్, 100, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

క్వింకు బాగుగా వ్రాయును మీకలమును మంచి స్థితిలో నుంచును.

చిట్లని ప్లాటినం బంగారు పాయింటు ఇరిడియం పాయింటు

ఆంధ్రదేశవార్తలు

నరసాపురం

పీ డ్యూ్కలు

(స్వకీయవిలేఖరి)

నరసాపురం, మార్చి 6:—

ఇచ్చట స్కూల్ ఫైనలు సీనియర్ డిప్యూటీయిన్స్పెక్టరుగా నున్న శ్రీయుత పన్నీరు నరసింహారావుగారు పిఠాపురమునకు బదిలీ చేయబడిరి. కందుకూరులో నున్న శ్రీయుత పి. చార్లెస్‌గారు యిచ్చటికి నరసింహారావుగారిస్థానే సీనియర్ డిప్యూటీ యిన్స్పెక్టరుగా నియమింపబడిరి. ఈ పందర్భమున నరసింహారావుగారికి పీడ్యూ్కలున్ను చార్లెస్‌గారికి స్వాగతమున్ను యిచ్చుటకు నిన్నటిదినమున టెయిలరు బ్రాంచిస్కూలులో శ్రీయుత యర్రమిల్లి నారాయణమూర్తిగారి యధ్యక్షతక్రింద నరసాపురం పౌరులు ప్రాథమికోపాధ్యాయులు సభ గావించియుండిరి.

తిరుత్తని

లక్షదీపముల మహోత్సవము

(స్వకీయవిలేఖరి)

తిరుత్తని, మార్చి 6:—

ఈయూరియందలి శ్రీ సుబ్రహ్మణ్య స్వాములవారి కోవెలలో నిన్నటిదినము లక్షదీప మహోత్సవము మిగుల వైభవోపేతముగ జరిగినది.

ఈ మహోత్సవమునకు నానాభాగములనుండి సుమారు ఒక లక్షమంది యాత్రికులు వచ్చినందున నీయూరియం డేయూల జూచినను నీలయే యానినట్లుండెను. శ్రీస్వామివారి తిరుకోలను సోపాన పంక్తులయందును, పర్వతసోపానముల కిరువైపులలోను దేవాలయ ప్రాకార గోపురాదులయందును, మంటపములయందును, ఊరియందలి సౌధములు, సౌధాంతరములు, మంగిళ్లు మున్నగు చోటులయందును దీపాలు వెలుంచి నిన్నటిదినము సాయంత్రము అయిదుగంటలకు ఒక్కమారుగ వెలిగించిరి. ఈదీపములు మట్టి క్రమిదలలో నూనెతో ఒక లక్షకుపైగా వెలిగింపబడినవి. దీపములన్నియు వెలుగునప్పటి దృశ్యము మిగుల మనోహరమై చూపరుల కనుల కానందమును గల్గించుచుండెను.

కాంగ్రెసు పోలంటియర్ల సేన

నార్తార్కాడు మండలమందలి కరియాకాశం సెమ్మలి గ్రామమునుండి శ్రీయుతులు యం. కుప్పస్వామి మొదలియారుగారి నాయకత్వమున యిరువది మంది కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు కాంగ్రెసు పతాకములతో శాలినడకను నీయూరికివచ్చి వందేమాతరగీతములతో నగర సంకీర్తన మొనర్చి లక్షదీప మహోత్సవ కార్యములయందు పాల్గొని యాత్రికాళికి సేవయొనర్చిరి. ఈదినము సాయంత్రము పీ. కే. యూరినుండి నాగచేడు మీదుగా స్వస్థలమునకు పయనమై పోయిరి.

కంట్రాక్టరుల సభ

తిరుత్తని, పుత్తూరు డివిజనుల కంట్రాక్టరులు ఈ నిన్నటిదినము మధ్యాహ్నము రెండుగంటలకు శ్రీయుతులు యం. అరణాచలం నాయుడుగారి యాజమాన్యమున నీయూరియందలి ట్రావెలర్సు బంగళాలో జరిగినది. తిరుత్తని, పుత్తూరు, రెండు తాలూకాలలోని డిస్ట్రిక్టుబోర్డు, డి. పి. డబ్ల్యు. డిపార్టుమెంట్లు, తదితరశాఖల కంట్రాక్టరులందరు సభకువచ్చియుండిరి. కంట్రాక్టరులసంఘమును సంస్థాపించుచు లోగడచేసికొన్న ఏర్పాట్లనుపరించి అన్నిపనులమీదను పెండర్లపద్ధతితో పోటాపోటీలు లేకుండా తమపనులను సాగించుకొనవలసినట్లు తీర్మానించుకొనిరి.

వసురాయకవి నిర్యాణము

ఆంధ్రకవిశేఖరుడగు శ్రీ వడ్డాది సుబ్బరాయకవిగారి నిర్యాణమునకు దుఃఖమును వెలిబుచ్చుచు కవిగారి కుటుంబమునకు సానుభూతిని ప్రకటించుటకుగాను నేడుదయము 9 గంటలకు నీయూరియందలి మిత్రమండలి పక్షమున శ్రీయుతులు బూచూరు రామానుజులు రెడ్డిగారి యాజమాన్యమున నొకసభ జరిగినది. ఆసభలో శ్రీయుతులు బొమ్మనేని నారాయణస్వామి నాయుడుగారు, మిక్కిలినేని కృష్ణానందమంగారలు వసురాయకవిగారినిగూర్చి ప్రశంసించుచు మాట్లాడిరి. సభాధ్యక్షులగు శ్రీ రెడ్డిగారు కవిశేఖరుని జీవితము నుద్గమించుచు వీరి నిర్యాణమువలన రాజమహేంద్రవరమునకు మాత్రమేగాక ఆంధ్రదేశమునకంతకును తీరనినష్టము వాటిల్లినదని చెప్పిరి.

తదుపరి కవిగారికుటుంబమునకు సానుభూతిని ప్రకటించుచు తీర్మానములుగావించుటతో సభముగిసినది.

కాలమానము

పెద్దలుచెప్పేలాగు శివరాత్రితో శివ శివా! యంటూ చలి ఆగిపోయినది. పగటివేడిమి ఎక్కువై ఎండలు బహుతీవ్రముగా కాయుచున్నవి. రాత్రులయందు వైశాఖ అర్ద్రత యెక్కువగానేయున్నది. రైతాంగము రాగి, వేరుశనిగ పైరులకు మోటలతో నీరుపారించుకొంటూ కాలక్షేపము చేయుచున్నారు.

రాజమండ్రి

శ్రీ వసురాయ స్మారకసభ

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, మార్చి 6:—

కవిశేఖరసూక్తి సుధానిధి శ్రీ వడ్డాది సుబ్బరాయకవిగారు ఈనెల 2 వ తేదీ బుధవారం రాత్రి స్వర్గస్థులైరి. వారిమరణమువలన ఆంధ్రదేశమునకును, అందు ముఖ్యముగా ఆంధ్రసారస్వతమునకును గలిగిన లోపమునుగురించి పంతొమ్మిదు వెల్లడించుటకును, వారి కుటుంబమునకు సానుభూతి తెలియజేయుటకును వీరేశలింగపురమందిరములో నిన్న సాయంకాలము, పౌరమహాజనసభ జరిగినది.

ఈసభకు మ-రా-రా-శ్రీ న్యాయపతి సుబ్బారావుపంతులుగారి రధ్యక్షత వహించిరి.

ముందిని శ్రీరామాచారిగారి ప్రార్థనతో సభ ప్రారంభ మయ్యెను.

ప్రారంభోపన్యాసములో అధ్యక్షులిట్లు చెప్పిరి. 1932 సంవత్సరములో వీరేశలింగపురమందిరములోనే ఆంధ్రదేశీయుల పక్షమున పర్ పల్వేపల్లి రాధాకృష్ణగారి రధ్యక్షత క్రింద పెద్ద పౌరజనసభచేసి కీర్తిశేషులగు సుబ్బరాయకవిగారికి "సూక్తిసుధానిధి" యనెడిబిరుదము నిచ్చిరనియు, గత సంవత్సరము ట్రయినింగుకాలేజీలో శ్రీ సుబ్బరాయకవిగారి ఛాయాపటమును డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు బహిర్గతము గావించిరనియు, రెండు మాసములక్రిందట వారి సహస్రమాస ఉత్సవమును జయప్రదముగా జరిపిరనియు, పండితలోకములో కీ॥ శే॥ వీరేశలింగం పంతులు, కీ॥ శే॥ వావిలాల వాసుదేవశాస్త్రి, కీ॥ శే॥ వడ్డాది సుబ్బరాయకవిగారిని నూతనకవిత్రయమని పిలిచెడివారనియు తెలుగుభాష తెలిసినవారందరు భక్తిచింతామణిని చదివియేయుందురనియు, కీ॥ శే॥ వసురాయకవిగారు మహాకవియనియు, వారి కవిత్వము పండితులకు, జనసామాన్యమునకుకూడా చాలా ఆహ్లాదకరముగా నుండునని యు నుడివిరి.

తరువాత కాళ్లకూరి హనుమంతరావుగారు శ్రీ వసురాయకవిని స్తుతించుచు కొన్ని పద్యములను చదివిరి.

పిమ్మట చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారు మాట్లాడుచు జ్ఞానమును వెదజల్లిన కవిచంద్రుడు పాడ్యమినాడు అస్తమించెనని యు, వారు సహజపండితు లనియు, వారికళామాధుర్యము అద్భుతమనియు, 45 సంవత్సరములపాలు రాజమహేంద్రవరపట్టణమున ఏదియో ఒక్కతావున తెలుగుపండితులుగా పనిచేసిరనియు, 62 సంవత్సరములనుండి నిడమర్తి జలదుర్గప్రసాదరాయుడుగారు, కీ॥ శే॥ కవిగారు గురుశిష్యవ్యాయముతో వర్తిలుచుండిరనియు, పర్ కూర్మావెంకట రెడ్డిగారు, బండి శ్రీహరిరావుగారు, మంత్రిప్రగడ నరసింహంగారు మొదలైనవారు వీరి శిష్యులనియు, "భక్తచింతామణి"లో మంచిభావము, కల్పన, చమత్కారములకలదనియు, 1895 వేణీసంహారనాటకమును ప్రదర్శింపగా తామురచితమనియు, ఆనాటకమును చూడగానే తామకవిత్వమును చెప్పుటకు ప్రారంభించితి మనియు, అప్పటినుండి వసురాయకుగా రన్న తమకు చాలాగౌరవమనియు, వేణీసంహారములో అశ్వత్థామ, ధర్మరాజు పాత్రలు స్వయముగా చక్కగా ప్రవర్తించెడివారనియు, సుబ్బరాయుడుగారు చాలామంచివారనియు, కవులుసామాన్యముగా దీనవారనియు, వసురాయుడుగారు మాత్రము కొద్దిగా ధనవంతులనియు, జనసమ్మతముగా జీవితమును గడిపిరనియు, ఆయనయే మొదటిభావకవి యనియు నుడివిరి.

తరువాత శతావధాని చెళ్లపిల్ల వేంకటశాస్త్రిగారు కీ॥ శే॥ సుబ్బరాయ కవిగారిని గురించి కొన్నిపద్యములను చదివిరి.

రాజమండ్రి ట్రయినింగుకాలేజు బి. ఇ. డి. విద్యార్థియు, హాస్టలులో నివసించుచున్నట్టియు గొడవర్తి సూర్యనారాయణగారు కవిశేఖరుల యింటికి ఎదుటగా తమవసతిగృహమున్నదనియు, కవిగారిని నే విందు అవకాశము వసతిగృహవిద్యార్థులకు ఎక్కువగాకలిగెననియు, రెండుతేదినుండి విద్యార్థులు అట్టి అవకాశమును కోల్పోయి రనియు నుడివిరి.

పిమ్మట ట్రయినింగుకాలేజి ప్రిన్సిపాలుగారగు శ్రీయుత విస్సా అప్పారావు పంతులుగారు మాట్లాడుచు శ్రీయుతులగు నిడమర్తి జలదుర్గప్రసాదరాయుడు, ఆడపికొలను కనకరాజుగార్లు, కీ॥ శే॥ కవిగారు, కవిగారి మేడ క్రిందనున్ను అరుగులపై ప్రతిదినము కూర్చుని అనేకవిషయములను గురించి చర్చ జరుపుచుండెడివారనియు తాము అప్పుడప్పుడు అక్కడికి వెళ్లుచుండెడివార మనియు, కీ॥ శే॥ కవిగారు 21 సంవత్సరములు ట్రయినింగు కాలేజిలో పనిచేసిరనియు, కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్థులు పక్షమున కవిగారి కుటుంబమునకు తాము సానుభూతిని తెలియజేయుచున్నామని యు నుడివిరి.

తరువాత కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు మాట్లాడిరి.

పిమ్మట డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు సంతాప, సానుభూతి తీర్మానములను ప్రవేశపెట్ట సభవారు లేచి నిలుచుని తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

మునిసిపల్ పరిస్థితులు

1938-39 బడ్జెట్టు, 1937-38 రివైజుబడ్జెట్టు, తదితర ముఖ్యవిషయములగురించి ఆలోచించుటకు నిన్న సాయంకాలము 4½ గంటలకు మ్యూజియముహాలులో అవసర మునిసిపల్ సంఘ సభ పిలువబడెను. కాని కోరములేనందున సభ జరుగలేదు. ఇదివరలో రెండు పర్యాయములు బడ్జెట్టుసభ కీస్థితియే పట్టినది.

ధవళేశ్వరములో సభ

డి. పి. డబ్ల్యు. వర్కర్సు యూనియనువారి యాజమాన్యమున వాల్లరతేవి సాయంకాలము, దివ్యజ్ఞాన సమాజమందిరముద్వద్ద శ్రీయుతులగు వన్నేటి పట్టాభిరామయ్య, గాడేపల్లి సూర్యనారాయణశర్మ, అరవ ఆదినారాయణమూర్తిగార్లు దేశములోని కార్మికులస్థితినిగురించియు, మద్యపానని షేధచట్టమును గురించియు ముచ్చటించిరి.

హరిపురకాంగ్రెసు

స్థానికకాంగ్రెసుసంఘమువారి యాజమాన్యమున నిన్న సాయంకాలము శ్రద్ధానందఫుట్టుములో శ్రీయుతులగు చెలుకువాడ నరసింహం, గ్రోవ్విశి లింగరాజు, అరవ ఆదినారాయణమూర్తిగార్లు "హరిపురకాంగ్రెసు"ను గురించి ఉపన్యసించిరి.

తెనాలి

గోవాడ ఇశుప్రదర్శనము

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మార్చి 6:—

తెనాలితాలూకా గోవాడ గ్రామమున శివరాత్రి మహోత్సవసందర్భమున శ్రీయుతులు ఆలపాటి సూర్యనారాయణ, తుమ్మల సూర్యనారాయణగార్లు యాజమాన్యమున పశుప్రదర్శనము గావింపబడె ననియు అందు వివిధతాలూకాలనుండి పంచవిధములగు జవసత్వములు గలిగి సుందరరూపములు గల శృంగభేదములును, గోగణములును లేమూడలను అరుదంచినవనియూ, ఆరువేలమంది పాల్గొనిరనియూ వృషభములకు పోటీపందెము జరిపిరనియూ, మొలలోతు బురద, యిసుకలో (20) గజాల దూరం ఆయిసుకబస్తాలు గల బండిని ఒకేయెద్దు లాగునట్లు పందెము యేర్పాటు జేయబడెననియూ, అట్లులాగిన యెద్దునకు యెనుబదిరూపాయిల విలువగల బంగారుగంటను ప్రథమ బహూకృతిగా నిర్మయించిరనియూ, మొదటి బహుమానము తెనాలితాలూకా నీరిపురగ్రామవాసి పొన్నూరి కోటయ్యగారి యెద్దునకు యిచ్చబడిన దనిన్ను, రెండవబహుమానము ఆరువదిరూపాయిల విలువగల బంగారుగంట బాపట్లతాలూకా దోప్పలపూడిగ్రామవాస్తవ్యులగు మండవ అప్పయ్యగారియెద్దుకున్ను, మూడవబహుమానము పెండిగంటలోలను తెనాలితాలూకా యడ్లపల్లి వాస్తవ్యుల అలపర్తి నాగభూషణంగారియెద్దునకున్ను యివ్వబడినట్లు తెలియుచున్నది.

అందమూ బారూ

మిగిలిన అందమూ బారుగల యెద్దులకు మరియితరబహుమతులున్ను, అవులకును దూడలకును పెండిగంటలూ మున్నవలూ బహుమతులుగా యివ్వబడె ననియూ.

చేతి పరిశ్రమ

యెద్దులకు పచ్చులు తయారుజేయుటలో నేర్పుప్రదర్శించినవారికి పెండిఆరెలున్ను చెప్పులు తయారుజేయువారికిని, చెన్నాకాలలు తయారుజేసినవారికిని, మువ్వలపట్టెలు తయారుజేయువారికిని పెండిపతకములు యెద్దులకుకలకమిటి బహుమతులుగా నొసంగినట్లు తెలియుచున్నది. ప్రదర్శనములు జరుగు రెండురోజులున్ను యెద్దులకు గ్రామమున్ను, వాటియజమానులకు బోజనాది సౌకర్యములున్ను ఆలపాటి సూర్యనారాయణగారు దయతంగా యేర్పాట్లు గావించిరని తెలియుచున్నది.

ఎలమంచిలి

ప్రెసిడెన్సీ హైస్కూలుకప్పు

(స్వకీయవిలేఖరి)

ఎలమంచిలి, మార్చి 6:—

ఈ గ్రామమున 1936 సం॥రంలో అప్పటి హైస్కూలు యిన్స్పెక్టరుగానైన శ్రీయుత బులుసు సోమయాజులు పంతులుగారిచే జరుపబడిన 18 వ జాతీయ శిశువారోర్పణములు, యీ ప్రెసిడెన్సీ హైస్కూలునగల పంచాయితీ బోర్డులన్నిటికంటె, స్థానిక పంచాయితీబోర్డు ఏరియాలో ఘనతగా జరుపబడినవను కారణమున "పర్ ముత్తయ్య చెట్టి"గారిచే బహూకరింపబడిన ప్రెసిడెన్సీ హైస్కూలుకప్పు మా బోర్డునకు బహుమతిగా నొసగబడెను. యీ పందర్భమున నిన్నటిదినము క్లబ్బు ఆవరణలో 200 మందికి పైగా గ్రామములోని వున్నతోద్యోగులకును, పురప్రముఖులకును, తాలూకాలోని పెద్దలకును అల్పాహారం దొసగబడెను. ప్రెసిడెన్సీ, జిల్లాకప్పుల సహితము ఫోటోతీయబడెను.

తదుపరి ఏటిఒప్పాక మొఖాసాదారగు శ్రీయుత చింతలపాటి సూర్యనారాయణ రాజుగారి అధ్యక్షతను బహిరంగసభ గావింపబడెను. పలువురు సభ నలంకరించిరి. జిల్లా హైస్కూలుఆఫీసరుగారగు రావుసాహేబు సి. ఎస్. వెంకోబారావుగారు పుపన్యసించుచు, గ్రామస్థులును, తాలూకాప్రజలును యిటువైపున కూడ యిదేవిధముగ ఆరోగ్యప్రచారములుసల్పి, యిందువిషయమై ప్రజలు తగుశ్రద్ధ చూపవలసినదిగా చెప్పి పంచాయితీబోర్డు స్పెషలు ఆఫీసరువారికి పదరుకప్పును అందజేసిరి. 1937 సం॥రంలో జరుపబడిన ఆరోగ్యవారోత్సవముల సందర్భమున హాజరయిన గౌ॥ మంత్రి గోపాలరెడ్డిగారు, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీయుత మాగంటి బాపినీడుగారు, జిల్లాజడ్జీ ఎ. ఎస్. పి. అయ్యంగారగార్లచే యివ్వబడిన యోగ్యతాపత్రములు కూడ సభలో చదువబడెను. అధ్యక్షునకు వందనములతో సభ ముగిసెను.

నెల్లూరు

వెంకటగిరిరాజాగారి కళాశాలకు నూతన కార్యదర్శి

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, మార్చి 6:—

నిన్న (5-3-38) సాయంకాలము వెంకటగిరి రాజాగారి కళాశాల భవనమున శ్రీయుత కె. వెంకటరత్నంనాయుడు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతక్రింద కళాశాలా కమిటీవారు సమావేశమై శ్రీయుత తూములూరు వేంకట శివరామయ్య, బి. ఎ. బి. యల్., గారిని రాజాగారి కళాశాలా కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

బ్యాంకును నెలకొల్పుట

నెల్లూరుపురమున ప్రిమియర్ బ్యాంకును నిన్న (5-3-38) ఉదయము అత్తితోట అగ్రహారములో నెలకొల్పిరి.

డాక్టర్ ఎ. లక్ష్మీపతిగారి 59-వ జన్మదినోత్సవము

3-3-38 తేదీన సాయంకాలమున 5 గంటలకు డి. ఆర్. వై. శ్రీనివాసాచార్యులవారి యిండియన్ మెడికల్ సోర్టస్, అందు డిస్పెన్సరీ భవనమందు శ్రీయుతులు ఆయుర్వేదవిశారద పులుగుండ్ల నరసింహశాస్త్రులుగారి ఆధిపత్యమున జయప్రదముగ జరుపబడెను. పలువురు వైద్యులును, పౌరులును సభ నలంకరించిరి. ఆయుర్వేద ప్రచారాంగముగ భారతీయస్వాస్థ్య సంరక్షణ పద్ధతులనుగూర్చి డాక్టర్ లక్ష్మీపతిగారిచే మాట్లాడించి పంపబడిన విషయములనుగురించి పండితులచే ఉపన్యాసము లొసంగబడినవిమ్మట యీ క్రింది తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

ఆంగ్లవైద్యమునందు పరిపూర్ణ ప్రజ్ఞగలవారయ్యు దేశీయవైద్యోద్ధరణమొనర్చు సకలవిధముల శ్రద్ధతో పాటుపడు శ్రీ లక్ష్మీపతిగారికి చిరాయు రారోగ్యైశ్వర్యముల ప్రసాదించవలయునని శ్రీ ధన్వంతరిని ప్రార్థించుచు యిట్టి యుత్సవములు అసంఖ్యాకములుగ ఇతోధిక వైభవములతో ఒక చెన్నపట్టణమందేగాక సకల దేశమందును జరుగవలయునని ఈ సభవారు కోరుచున్నారు.

మచిలీపట్టణము

నోబుల్ హైస్కూలుబహుమానములు

(స్వకీయవిలేఖరి)

బందరు, మార్చి 6:—

బందరు నోబుల్ హైస్కూలు ప్రయిజు డిస్ట్రిబ్యూషన్ సందర్భమున నిన్న సాయంకాలము కాలేజీహాలునందు రైట్ రివరెండు ఎ. బి. ఎలియట్, ఎం. ఏ. గారి యాధిపత్యమున సభ జరిగెను. హైస్కూలు హెడ్‌మాస్టరు గారగు డి. నిత్యానందశాస్త్రిగారు సాలియానా రిపోర్టును చదువుచూ, రగ్బీస్కూలువారు యీనోబుల్ హైస్కూలుకు భూరివిరాళముల నొసంగునున్నందుకు కృతజ్ఞతాపందనము లర్పించిరి. విద్యావిధానము హిందూదేశీయుల ఆశయములకు తగినటుల మార్చవలె చేయవలెను. జాతీయ తాదేశముల పురస్కరించుకొనుటయు, వివిధజీవకళోపాధుల కనువగు విద్యను గరుపుటకును ప్రస్తుత విద్యావిధానమును దుర్వినియోగము మార్చవలె చేయుటయు, విద్యార్థుల విశ్రాంతికాలమును వలెననియు చేయకుండుటకుగాను తగిన ఏర్పాటుగటులు అభిప్రాయ మిచ్చిరి.

రివరెండు, కానన్, డి అనంతంగారు విద్యావిషయక చర్చలయొక్కయు, ఆటలయొక్కయు పోటీలలో గెలుపొందినవారికి బహుమతుల నిచ్చివేసిరి.

అధ్యక్షులు, హైస్కూలు ఉపాధ్యాయులు నిపుణతతో పాఠశాలను నడపిన దందుకు వారిని అభినందించుచూ యికను నోబుల్ కాలేజీలోని కాలేజీ డిపార్టుమెంటును తీసివేయుదురు గావున పదరు కాలేజీకి వినియోగింపబడు వసతులతో హైస్కూలు ఎక్కువవృద్ధికి రాగలదనియు చెప్పిరి.

లేడీ ఆమ్ స్థిల్ గవర్నమెంటు పాఠశాల

లేడీ ఆమ్ స్థిల్ గవర్నమెంటు శెకండరీ అందు ట్రయినింగుస్కూలు (ఆడవారి పాఠశాల) హరియొక్క స్కూలుడే, జరుపుటకును బహుమానముల నిమ్మటకును నిన్నటిరోజు సాయంకాలము పాఠశాలలో సభను శ్రీయుత టి. భాస్కరరావు, ఐ. సి. యస్ (కలక్టరు)వారి యాధిపత్యమున జరిగెను.

పాఠశాల హెడుమిస్ట్రెస్‌గానైన ఏ. కోటమ్మగారు సాలియానా రిపోర్టును చదువుచూ, రిపోర్టు సంవత్సరములో సకాలములో ఉపాధ్యాయుల నియమించకపోవడమువల్ల స్కూలులోనైన అంతరిజల్టులు సంతృప్తికరముగాలేవని చెప్పిరి.

శ్రీమతి టి. లక్ష్మీబాస్కరరావుగారు పోటీ పరీక్షలలోను, పోటీ ఆటలలోను గెలుపొందినవారికి బహుమతుల నిచ్చిరి. తర్వాతను, పాఠశాల విద్యార్థినులు, ఒకల్లో, ప్రసన్న యాదవము నాటకముల ప్రదర్శించిరి. అధ్యక్షులు సభను పూర్తిచేయుచూ, పాఠశాల స్త్రీవిద్య విషయములో చేయబడుచున్న కృషికి సంతోషమును వెలిబుచ్చుచూ, స్త్రీలు కనీసము శెకండరీ కోర్సు వరకైనను విద్య నభ్యసించవలెననియు, తలిదండ్రులు తమ బాలికలను యీపాఠశాలకు బంపి విద్య నరపించుటయు, పాఠశాలాధికారుల కృషికి తోడ్పడవలెననియు హెచ్చరించిరి.

మదనపల్లి

బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, మార్చి 6:—

నిన్నటిదినము సాయంత్రము 6 ఘంటలకు బోర్డుస్కూలు భవనమున శ్రీమతి కజిన్నపతిగారి యధ్యక్షతమున బోర్డు ఉన్నత పాఠశాల జినోత్సవము అతి జయప్రదముగ జరుపబడెను. పెక్కుమంది పురప్రముఖులు విచ్చేసిరి.

కార్యక్రమము విద్యార్థుల ప్రార్థనాగీతముతో మొదలిడెను.

ప్రథమమున శ్రీ జయరాం పిళ్లగారు పాఠశాల నివేదికను జదివి వినిపించుచు, 10 వత్సరములుగ ఏలూనున పాఠశాల అభివృద్ధిని పొందుటను గూర్చి తెలియజేసిరి.

ఆటపాటలందును, గ్రిగ్గు ఆటలను, వక్తృత్వ పోటీ పరీక్షలందును తెలుగు వ్యాకరచనలందును, తదితరములందు జయమునందిన విద్యార్థులకు బహుమానములను శ్రీమతి కజిన్నపతిగారు పంచిపెట్టిరి.

పాఠశాల విద్యార్థులు ఆంగ్లమునందును, తెలుగు నాటకములందును జూలియస్ సీజరు మొదలగు నాటకములనుండి పెక్కు రంగముల ప్రదర్శించిరి. శ్రీయుత ఓబుల రావుగారు (దాదాపు 40 సంవత్సరములు వయసు గల్గి 2½ అడుగులు ఎత్తు గలిగినవారు) గావించిన కౌర్యములు మిక్కిలి ఆశ్చర్యకరములు, ఆశ్చర్యభీతములు, వర్ణనాతీతములు. ప్రేక్షకులకు వారు నాటకరంగ మెక్కినది మొదలు తుదలరకు నవ్వు కల్గించుచుండిరి.

విద్యార్థుల కొసంగిన బహుమతులను కొనియాడుచు, విద్యార్థులకొసంగిన బహుమతులన్నియు స్వదేశవస్తువులైనందున చాల పతిసించుచు) తాను పెక్కుబోట్ల విద్యార్థులకు జపాను వస్తువు లొసంగుటచూచి విసుగియున్నాలనియు, ఇప్పుడే తనకు మిగుల సంతోషము కల్గుచున్నదనియు ముచ్చటించుచు ప్రధానోపాధ్యాయుడు గారిని శ్లాఘించిరి. కడమాటగ ఇకమీదట భారత దేశమున విద్యావిధానము బాలురు తమంతట వారికి కావలసిన సామగ్రుల వారు చేసికొన శక్తిగల వారిగ జేయవలయునని యు ప్రభుత్వోద్యోగమునకు మాత్రము తక్కిదు చేయునట్టి ఆశయముల నుపవలయునని యు ఈ లాగు గావించినచే మనము భారత దేశము చక్కని బునాదివేసినవారమగుదుమని చక్కని యుపన్యాసము గావించిరి.

ప్రధానోపాధ్యాయుడుగారి అభినందన పత్రికలతో సభ ముగిసెను.

డాక్టరు హార్టుగారికి మదనపల్లిపౌరుల వీడ్కోలు

నేటిదినము సాయంత్రము హోపుస్కూలు ప్రాంగణమున చక్కని పూలతోరణములతోను, రంగు కాగితములతోను అలంకరింపబడియున్నట్టియు, ఆ తరుణమునకు ఏర్పాటు గావింపబడినట్టి పెండాలునందొక గొప్పసభ గావింపబడెను. పెక్కుమంది పురప్రముఖులు స్త్రీ పురుషులు సభకు విచ్చేసిరి

నాటిసభకు శ్రీయుత టి. యస్. రామకృష్ణారెడ్డి బి. ఏ. బి. యల్. ఎం. ఎల్. ఏ. (చిత్తూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు) అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

శ్రీయుత టి. యస్. రామకృష్ణారెడ్డిగారు తన్ను అధ్యక్షుపదవి స్వీకరింపమన్నందులకు తన సంతోషమును, కృతజ్ఞతను వెలిబుచ్చుచు, డాక్టరు హార్టుగారి సేవ అమోఘమనియు, వర్ణనాతీతమనియు, దాదాపు 42 సంవత్సరములుగ ఈ గ్రామమున స్త్రీ జనమునకు ప్రత్యేకించి మిగుల సహాయకారిగనుండెననియు వారిసేవ మరువరాదనియు, ప్రస్తుతము డాక్టరు హార్టుగారు తమ స్వదేశమునకు వెళ్లుచున్నారన్నమున మందరకు కొరత కలిగి నప్పటికి డా॥ చార్లి మొదలగువార్లు ఆశంకను తప్పక బాలగలరనియు, డాక్టరు చార్లిగారు అప్పుడే మదనపల్లెలో చేరువడకిరనియు, ఈ సమయమున డాక్టరు హార్టుగారికి భగవంతుడు ఆయురారోగ్యములు సంగి శాపాడులయుననియు నుపన్యసించిరి.

పిమ్మట శ్రీవేదాంతాచారిగారు పౌరుల తరపున వీడ్కోలు ప్రత్రమును చదివి వినిపించిరి. శ్రీ, వి ఆర్. వేణుగోపాల మొదలియారు. బి. ఏ. గారు డా॥ హార్టుగారికి పౌరుల జ్ఞాపకార్థము సుందరమైట్టియు చిత్రింపబడినట్టియు చందనపు పెట్టె నొకదానిని బహుమతిగ నిచ్చిరి.

తదుపరి శ్రీమతి పరోజ రామకృష్ణనుగారు డాక్టరు హార్టుగారి ఛాయాపటమును బహిరంగపరచిరి. శ్రీవేంకటస్వామి నాయుడుగారు ఆ పటమును చదివి లోకంపలోమున కొసంగిరి.

శ్రీ పి. నరసింహాచారిగారు పౌరుల తరపున డాక్టరు హార్టుగారికి కృతజ్ఞతను తెల్పిరి.

డాక్టరు హార్టుగారు ప్రజలకు సమాధానమొసంగుచు, తనకు గావించిన గౌరవమునకు వారలకు తన కృతజ్ఞతను తెలియజేయుచు మదనపల్లిని మఱవట కష్టతరమనియు, తనపై ప్రజలకుగల ప్రేమ వర్ణనాతీతమనిరి. నిమ్మట డాక్టరు హార్టుగారు క్రమమున ఏలూరున ఇచ్చట ఆస్పత్రి స్థాపించుటకు కష్టపడినదియు, తనకుగల పరిచయమును తెలియజేయుచు పౌరుల ఆదరభావమునకు తోడ్పాటునకును మిగుల శ్లాఘించిరి. ఆమ మదనపల్లి విడిచిపోవు సమయమున, ఆస్పత్రియందు డాక్టరుగార్లు, డాక్టరు బ్రంట్ మొదలగువార్లు యథాప్రకారముగ కార్యక్రమములు చక్కచేయుదురనియు, వారలకు ఏలాటి సంతోషము అవసరమనియు తెలియజేసిరి. కడపటి మాటగ డాక్టరు హార్టుగారు మదనపల్లి పురజనులు తన్నెప్పటికిని తలంచుదురనియు, జరుగు ఉపద్రవప్రభావమున ప్రత్యేకించి మరియు భగవంతుని ప్రార్థించుచు, తమ గౌరవప్రభావమును తెలిపిరి.

అనంతపురము

కళాశాల సంఘముల వార్షిక సమావేశము

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, మార్చి 6:—

సారస్వత, చారిత్రకాది సంఘముల వార్షికోత్సవము 4 వ తేదీ సాయంత్రం రావుసాహెబ్ పట్టాభిరామయ్య చౌదరిగారి యాధిపత్యమున జరిగెను. వివిధసంఘములవారి నివేదికలు చదివిన పిమ్మట వ్యాకరచనాది పరీక్షలందు దుర్తీర్ణులైన వారికి బహుమతు లొసగబడెను.

వి. ఆర్. కృష్ణస్వామి ఎం. ఎ. గారు 'ఆంగ్ల వాఙ్మయము-ఆంధ్ర భారత నాగరకతకుగల స్థానమును గురించి చక్కని ఉపన్యాసము గావించిరి. పదునారవ శతాబ్దినుండి నేటివరకు ఆంగ్ల సారస్వతమున పేరుబొందిన భారతీయుల వివరించుచు రమేశదత్తు, శరత్ కుమారఘోషు, వెంకట్రమణి మొదలగు మహనీయులు తదభివృద్ధికై ఎక్కువ తోడ్పడిరనియు, తరుణ భారతోన్నత్యమునకు ఆంగ్లభాష మిక్కిలి సహాయపడునని తెలుపుచూ విద్యార్థులు ఆ భాషాపరిజ్ఞానము ఎక్కువగాసల్పి నాగరకతాభివృద్ధికి పాటుపడగోరిరి.

అధ్యక్షులగు చౌదరిగారు నిరుద్యోగము దారిద్ర్యము ఎచట చూచినను తాండవించుచున్న పనియు ఒకరిని మరియొకరు, ఒకజాతి నింకొక జాతి అణచి ఆక్రమించుకొన జూచుటతో నవితొలగజాలవనియు, యువకులు సేవాధర్మములపరచుకొని పనిచేయు సంకల్పము చేసుకొన్న దేశములో నిరుద్యోగ సమస్య తొలగగలదని నుడివిరి.

చిలకూరి నారాయణరావుగారు అధ్యక్షునకు ఉపన్యాసమునకు వందనము లర్పించుచూ, దేశభాషలయెడ గూడనిరాదరణ జూపక దైనందిన వాడుకలో ఎక్కువగా నుపయోగించ వలెనని కోరిరి.

పోలీసుస్టేషనులో దొంగతనము

ఇచటికిరువదిమైళ్లలోనున్న పామిడి పోలీసుస్టేషనులో మూడవతేదీరాత్రి దొంగలు దొరబడికొన్నితోటాలు, రివాల్వరు, 16 రూపాయల నగదు దొంగలించిరని తెలిసినది. పోలీసు ఉద్యోగులు విచారించుచున్నారు. మందుసామాన్లు, రివాల్వరు తర్వాత దొరకినవనియు పైకముమాత్రము చిక్కలేదనియు తెలిసినది.

పద్యపఠనము

5-3-38 వ తేదీ సాయంకాలము అయిదున్నర గంటలకు ప్రిన్ మెమోరియల్ టౌన్ హాలునందు శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణ ఎం. ఎ. గారు తమ కావ్యములనుండి రచనత్తరములను కొన్ని ఘట్టములను సుశ్రావ్యముగ చదివి వినిపించిరి. బిల్లాజడ్జి సత్యనారాయణచౌదరిగారు అధ్యక్షులుగ నుండిరి. భాషాభిమానులు పెద్దలనేకులు సభకువచ్చియుండిరి.

దామెర్ల వెంకటరావు ఎం. ఎ ఎల్. టి. గారు కవిగారిని సభికుల కెరుకపరచుచూ నూతనయుగకవులలో పేరుమోసిన కొద్దిమందిలో

బెజవాడ

మునిసిపలు కౌన్సిలు సమావేశము

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, మార్చి 6:—

ఈనెల 4 వ తేదీన సాయంత్రం 6-30 గంటలకు బెజవాడ మునిసిపలు కౌన్సిలువారి సమావేశము చైర్మన్ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిగారి అధ్యక్షతను మునిసిపల్ ఆఫీసువంటి సమావేశమై చాలారోజులనుండి నిర్వయిస్తున్న ఎజండా కార్యక్రమమును పరిష్కరించుచుండిరి. అందు బెజవాడలోని రోడ్లు మరమ్మతు నిమిత్తం కంట్రాక్టరుకి ఆర్డరుయిచ్చి తిరిగి ఆపివేసినందులకుగాను వారు నష్టమును కోరుతూ యిచ్చిన అర్జీమీద ఇష్టము ఆకంట్రాక్టరుగారికే ఆపని యిచ్చివారి గనుక అర్జీ పునఃపరిశీలించుకొనవలెనని కోరుచూ తీర్మానించిరి

కొన్ని తీర్మానములు అయినతరువాత రావు సాహెబు ఆలపాటి కుటుంబరావుగారు ఒకటవ వార్డులోని స్థలములకిపంపిన ప్లానులను అంగీకరించుచు దానికి కుటుంబరాయపురమని పేరుపెట్టవలసినదిగా వచ్చినఅర్జీ విచారణకు వచ్చెను. అది టౌన్ ప్లానింగు సబుకమిటీకి వేయబడెను. దాని తరువాత ఇ కొకసబ్జక్టు తీసుకొనుటతోడనే కాంట్రాక్టర్ పిచ్చయ్యగారు లేచి సభ అభిప్రాయం లేకుండా అది సబుకమిటీకివేయరాదనియు టుల కుటుంబరాయపురము అని పేరుపెట్టుటో తీసివేయుటో నిర్ణయించవలసినదనిరి. అయితోయిన దానినిగురించి చర్చించమని లేదనుచయిర్మన్‌గారు చెప్పిరి. దానిమీద కవుతా సుబ్బారావుగారు సభ్యులయొక్క వోట్లుతీసుకోకుండా చయిర్మన్‌గారు నిరంకుశముగా వాయిదావేసినందులకు గాను నిరసనగా మనసభ వాయిదాకయవలెనని కోరిరి దానికి దంటుత్రినివాసశర్మగారు తీర్మానము పూర్తిగాచర్చించి వాయిదా వేయబడి తరువాత రెండువిషయములు పరిష్కారమైనతరువాత విషయములు పరిగా వినకుండాయుండినారు గనుక ఎమెండుమెంటువిషయములు పరికావు గనుక ఈతీర్మానము చెల్లనేరదనిరి. ఆప్రకారము చయిర్మన్‌గారు తీర్మానం చెల్లదని రూలింగు యిచ్చిరి. వెంటనే యీరూలింగుమీద ప్రోటెస్టుగా సభ వాయిదావేయవలెనని సుబ్బారావుగారు తీర్మానంతెచ్చిరి. చయిర్మన్‌గారి రూలింగుమీద ప్రశ్నించుచు సభ్యులకు అర్హత లేదు గనుక యీఅజెండ్రమెంటుమోషను చెల్లనేరదని దంటు త్రినివాసశర్మగారు చెప్పిరి. ఆప్రకారం యీఅజెండ్రమెంటుమోషను చెల్లదని చైర్మన్‌గారు రూలింగు యిచ్చిరి.

వెంటనే ఆరుగురుసభ్యులు ప్రోటెస్టుగా సభ వదలి వెళ్లిపోయిరి. తరువాత మార్కెట్టునుగురించి శానిటరీ ఇంజనీయరుగారి తనిఖీరిపోర్టు చర్చకు వచ్చెను. కాంట్రాక్టర్ పిచ్చయ్యగారు ఆచట పేర్లు చెప్పివేసిన రాళ్లనుగురించి ప్రశ్నించిరి. ఈలోపల కొంతమందిసభ్యులు కోరం లేదని కేకలువేసిరి. సభ కోరంలేనందున ఆపివేయబడెను తిరిగి యీరోజు సమావేశమై ఎజండా కార్యక్రమము సంతను పూర్తిచేసిరి. అందు ఏలూరు కాల్వకు వుత్తరమునవోవు రోడ్డున కు॥ శే॥ కట్టమంచి కృష్ణారెడ్డిగారిపేరుతో పిలువవలసినదిగా తీర్మానించిరి. విద్యాధరపురమువందు నూతనముగా నిర్మించబడిన పాఠశాలను కృష్ణాజిల్లా కలెక్టరుగారి భార్య చేత ప్రారంభోత్సవము జరిపించవలసినదిగా అబ్దుల్ ఖాదరుగారు తెచ్చిన తీర్మానము అంగీకరించబడెను.

కమీషనరుగారిని వాణీప్రెస్‌హాలునకు పరిమెంటు లైసెన్సు యివ్వమని తీర్మానించిరి. పదరు వాణీప్రెస్‌హాలునకు లైసన్సుయిచ్చినందులకుగాను మునిసిపాలిటీమీద డామేజి యిప్పించవలసినదిగా అడ్వకేటు సి. రాజగోపాలాచారిగారు, ఇకటూరి సాంబశివరావుగార్లు యిచ్చిన నోటీసులకి జవాబు యివ్వవలసినదిగా మునిసిపల్ వకీలుగారిని కోరిరి. మల్లికార్జునపేటలో పోతిని గణపతిరావు పాత్రుడుగారిపేరుతో ఒక పార్కు నిర్మించవలెనని తీర్మానించిరి. తరువాత మునిసిపల్ ఆఫీసు ప్రస్తుతమున్నచోటనుండితీసివేసి గవర్నరుపేటలో సబుకలెక్టరుఆఫీసుకు తూర్పుగనున్న పి.దిల్లియవారి స్థలములోగాని పడమటవుపును ప్రక్కనుగాని కట్టవలసినదిగా గవర్నమెంటువారి వుత్తర్వుమీద చర్చించి ఒకచోటు లేదాతో పడమటవుపును పక్కన కట్టవలెనని తీర్మానించిరి.

కర్నూలు

అపరిమితముగు ఎండలు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, మార్చి 6:—

అప్పుడే యెండలు అపరిమితముగ కాయుచున్నవి మొన్న 99, నిన్న 100 యెండ కాసినది.

కర్నూలు తాలూకాలోని గూడూరు, కోడుమూరు ఫిర్కాలందును, పత్తికొండ తాలూకాయందును యెమరిస్థితులు కష్టరూపము దాల్చుచున్నవి.

మదరాస్ కార్పొరేషను సభ

ఆస్తిపన్నును హెచ్చించిరి

1000 రూపాయల విలువకు పైబడిన ఆస్తిపై నూటికి 1 రూపాయిపన్నును హెచ్చించిరి

ఆర్థికపరిస్థితులు ఇంత చక్కగ మం దెన్నడును లేవు

మద్రాస్, మార్చి 4:—

నిన్న సాయంకాలము కార్పొరేషనుసభలో 1938-39 ఆర్థికపత్రమును ప్రవేశపెట్టుచు కార్పొరేషను ఆర్థికస్థితులింతకుముందెన్నడును ఇంతి బాగుగ లేవను కే. వేంకటస్వామినాయుడుగారనిరి. ఈ సభవారి చర్చకు సంతృప్తికరమగు ఆర్థికపత్రమును ప్రవేశపెట్టగల్గినందులకు సంతసించుచున్నాడనెను.

ఆర్థికపరిస్థితులు

ఇదివరలో ఆర్థికపరిస్థితులు బాగులేకపోవుటచే నగర అభివృద్ధికి పూనుకొన వీలులేకుండెను. 1937 నుండి మన ఆర్థికాభ్యుదయము ప్రారంభిమైనదనవచ్చును. ఈ సంవత్సరము పనులు ఎక్కువగ చేయగలెను. 1937-38 ఆర్థికపత్రమునకు అత్యధికముగ ఆదాయము తేలెను. 1000 రూపాయల విలువకు పైబడిన ఆస్తిపై పన్నును నూటికి 1 రూపాయిచొప్పున హెచ్చించుటచేతను వృత్తిపన్నును హెచ్చించుటచేతను కూడ ఈ నిలువ తేలుటకు వీలాయెను. బాకీలను వసూలుచేయుటలో కమీషనరు చూపినశ్రద్ధకు చతురోపాయములకు ఆయన ఎంతయు పందుకులు. "మోటారు వెహికిల్సు ఆక్టు" క్రింద పన్నులు బాకీలేవు. ప్రజలు సత్వరముగ తమపన్నులను చెల్లించుబాధ్యతను గ్రహించవలెను.

1937 38 లో ఎన్నియో అభివృద్ధికరమగు పనులను చేసుకొనగల్గితిమి.

1938-39 ఆర్థికపత్రము

1938-39 కు ఆదాయము 71,17,820 రూపాయలు మదింపు చేయబడెను. ఇది "నార్మల్" శీర్షికక్రింద చేయబడెను. వాక్ రికరింగ్ శీర్షిక క్రింద 203200 రూపాయలు మదింపు చేయబడెను.

వ్యయము

"రెవిన్యూఅక్కౌంటుక్రింద నార్మల్, నాన్ రికరింగు శీర్షికలు రెండింటిక్రింద 7330250 రూపాయలు వ్యయముగ జూపబడెను. క్యాపిటలుక్రింద అనగా ఋణముల అక్కౌంటుక్రింద 6248000 రూపాయలవచ్చునని మదింపువేసిరి. క్యాపిటలవసరాన్నినిమిత్తము ఋణము చేయవలసియున్నది. నగరములో రోడ్లు అసంతృప్తికరమగు స్థితియందున్నవి. వీటిని అభివృద్ధి చేయుటకు ప్రభుత్వమునుండి 6లక్షలు స్పెషలురోడ్ గ్రాంటు బదులు చేయవలసియున్నది. అందుకొరకు ప్రభుత్వమును కోర నిశ్చయించితిమి. పాఠశాలల భవనములు చాల అసంతృప్తికరముగ నున్నవి. ఆరోగ్యవిషయమును బట్టియు పనుపాయమును బట్టియు ఈభవనములు ఉపయోగముగలేవు. ఈవిషయము సభ్యులందరకును తెలియును. 5 సంవత్సరములపాటు పాఠశాలల భవనములను నిర్మించవలెను.

గృహనిర్మాణవిధానము

నగరములో గూడెములను త్వరలో బాగు చేయవలెను. బీదలకు మంచి గృహవసతి కేర్పాటు కేయవలెను. వీటిని జేసినగాని నగరమును అభివృద్ధిచేసినట్లు పీలులేదు బీదలకు గృహసౌకర్యమును గలుగజేయుటకుకూడ ఋణము చేయవలసియున్నది. స్వరలో గూడెమును అభివృద్ధి చేసినగాని నగరముయొక్క ఆరోగ్యమునకు భంగకరముగ గూడెములు ఏర్పడగలవు. నగరములో జనసమ్మర్దమును తొలగించుటకు ప్రయత్నించవలెను. త్వరలోనే ఇది జరుగునని నా యభిప్రాయము.

భిక్షగాండ్ర సమస్య

ఈ విషయమును పరిష్కరించుటకు శాసనము చేయవలెను. ఈవిషయములో సభ్యులందరును నాతో ఏకీభవించెదరను కొనెదను. ఇంకొక గృహమును అదనముగ భిక్షగాండ్రకు నిర్మించుటకును కుష్టురోగభిక్షగాండ్రకు ఇంకొక ఇల్లును నిర్మించుటకును 50 వేల రూపాయలు ఖర్చు చేయబడెను. ఈ భిక్షగాండ్రబాధ నగరమున నానాటికి ఉపద్రవకరముగ పెరుగుచున్నది. ప్రభుత్వమువారి సహకారమైన శాసనమును గావించుచు కార్పొరేషనుకూడ తప్పక సహకారము పలుపవని ఇదే నేను ప్రభుత్వమునకు అభినందనము పంపుచున్నాడను.

ఈపనులన్నిటికి 56.58 లక్షల ఋణముచేయుటకు ఏర్పాటుచేయబడెను. ప్రభుత్వమువారైన కార్పొరేషనుకు ఈ ఋణము నీయవలెను. లేదా కార్పొరేషను బదులుచేయుటకు ప్రభుత్వమువారంగీకరించవలెను.

ఆస్తిపన్నును హెచ్చించిరి

ఆస్తిపన్నును హెచ్చించుటచే కార్పొరేషనుకు సాలు 1 కి 89,300 రూపాయలు వచ్చును. ఈ మొత్తమును కార్పొరేషను చేయనున్న 12 లక్షల ఋణమునకు నష్టపూర్ణనిధిగ చేతురు. ఇపుడు హెచ్చించిన ఆస్తిపన్నా ఇతర రాష్ట్రములందున్నవానికంటె చాల తక్కువ ప్రాథమిక విద్యానిధి పరిస్థితులు తృప్తికరముగ నుండుటచే ఆనిధిని 309000 రూపాయలనుండి 240,000 రూపాయలకు తగ్గించగల్గితిమి

వ్యయము

రోడ్లకు రాకపోకల సౌకర్యములకు 45000 రూపాయలను ఏర్పరిచితిమి. ఇందులో 20000 స్థలములను సంపాదించుటకును 5000 వంతెనలకును 10000 కాలిబాటలకును 10,000 ఒట్టేరు వంతెనకును వినియోగించబడును.

మరికొన్ని గ్రంథాలయములను స్థాపించుటకు 20,000 రూపాయలను నిర్ణయించితి. రోగులను స్విమ్మింగు బ్యాత్‌ను యభివృద్ధిచేతురు. (ఈత) క్రీడారంగముల నేర్పరచెదరు దోబీఘాటాలకు (చాకిరేవులకు) 6000, కీలజనులు అల్లాటుమెంటు క్రింద 80,000 ఏర్పాటుచేయబడెను. సూపరింటెండెంటు గూడెముల అభివృద్ధికై 50,000 రూపాయలను మదింపువేసితి. ఇదంతయు నాన్‌రికరింగువ్యయ మనబడును.

క్యాపిటలు వ్యయము

ఆస్తిపన్నును హెచ్చించుటచే లభించిన ముత్తెముతో చేసేపనులను గాక మేము 5 లక్షలను ప్రత్యేకముగ రోడ్లను వేయుటకును ఒక లక్ష అధునాతన పశువుల దొడ్ల నిర్మాణమునకును 225000 లను క్రొత్త పథాభవనమునకును (కర్ఫ్యు నివారణ చేంబరు) 25000 లను కర్నూలు లేబొరేటరీ కార్యాలయమునకును (లాబొరేటరీ) 5½ లక్షలను గూడెములను యభివృద్ధిచేయుటకును, 4 లక్షలు వంతెననిర్మాణమునకు, స్థలమును సంపాదించుటకును, నగరములోనున్న మార్కెటులను కార్పొరేషనువారే నిర్వహించుటకు 7 లక్షలను మదింపువేసితిమి.

ఎస్. ఐ. ఏ. ఏ. భవనమును కొనుటకు ఇంకొక 50,000 రూపాయలను మదింపువేసితిమి. ఆభవనమును బాగుచేయుటకు కూడ ఖర్చు దీనిలోనిదే. నీటిసప్లయి మరుగుకాల్వల ఏర్పాటులకు కూడ కొంత రూపాయి మదింపువేసితిమి.



బెజవాడ ఎల్లోపతి డాక్టర్లు మహాసభా కమిటి అధ్యక్షులగు డా॥ ధన్వాడ రామచంద్రరావుగారు, సభాఅధ్యక్షులగు డాక్టరు సి. హెచ్. యస్. జాన్‌గారును మధ్యను పుష్పమాలాలంకృతులయి కూర్చొనియున్నారు. (స్వ॥ వి॥)



తెనాలితాలూకా గోవాడలో పశుప్రదర్శన సందర్భమున పందెములలో గెలుపొందిన వృషభములు:—(1) కుడివైపుననున్న యెద్దునకు యెనుబది రూపాయల వెలగల బంగారుగంట బహుమానముగా నివ్వబడెను. (2) ఎడమవైపుననున్న యెద్దునకు అరువది రూపాయాల వెలగల బంగారుగంట యివ్వబడెను. (స్వ. వి.)

శ్రీమతి సంబూరి మహాలక్ష్మమ్మగారు హైదరాబాదు వైశ్యస్త్రీల మహాసభాధ్యక్షురాలు.

రాజమండ్రి ఆర్ట్సుకళాశాల ప్రాతవిద్యార్థుల సంఘ వార్షికోత్సవము గౌ॥ టి. ప్రకాశంపంతులుగారు జరిపిరి. వారిప్రక్కన ప్రిన్సిపాలు డి. వి శాస్త్రిగారు గలరు. (వీనస్)

దేశీయవైద్య మహాసభ, చికిత్సా కేంద్ర ప్రారంభోత్సవము ద్వారపూడి: తూర్పుగోదావరిజిల్లా.

కాకినాడ జిల్లా బోర్డు

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు విరాళము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, మార్చి 6:—

కాకినాడ జిల్లాబోర్డు నిన్న మధ్యాహ్నం బోర్డు ఆఫీసులో శ్రీ మెండు వీరన్నగారి యాధ్యక్షతక్రింద సమావేశ మయ్యెను. 1938-39 బడ్జెటు విచారించుట కొక కమిటీ యేర్పరుపబడెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు ఒక ప్రొఫెసర్‌షిప్ నిమిత్తము రు 3000/ లు బోర్డువారు సాంక్షను చేసిరి. రాజమండ్రి బోర్డువారు కూడ యింతే మొత్తమునే యొసంగెదరని తెలియుచున్నది.

హరిజనుడు మ్యునిసిపలు కమీషనరుగా నియమింపబడుట

మదరాసు, మార్చి 7:—

ఇదివరలో పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శాఖా మాత్యులు శ్రీ. ఎస్. రామనాథం గారిదగ్గర పర్సనల్ క్లార్కుగా పనిచేయుచున్న సి.ఎమ్.గణేశన్ అను హరిజనులు, శివకాశీ మ్యునిసిపలు కమీషనరుగా నియమింపబడిరి. హరిజనులు, మ్యునిసిపలు కమీషనరుగా నియమింపబడుట కిదే ప్రథమము కాంగ్రెసు ప్రభుత్వము వారధికారము లోనికి వచ్చినవిమ్మట హరిజనుల కొసంగబడిన పెద్దయుద్యోగములలో నిదియొకటి. ఇదివరలో ముగ్గురు హరిజనులు జిల్లా పంచాయతీ ఆఫీసరు, అసిస్టెంటు పర్జను డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు పదవులకు నియమింపబడి యున్నారు.

మాంబళంలో హరిజనసేవ

మాంబళం కాంగ్రెసు కమిటీవారు హరిజనసేవ తమ ముఖ్య కార్యక్రమములో భేర్చుకొని ఆవిషయమై సహాయము చేయవలసిన దని కోరిన మీదట, శ్రీయుత మూగంటి బాపినీడుగారు ప్రతి ఆదివారము కొన్ని గంటలకాలము అందులకై వినియోగించెదమని చెప్పిరి. ఆప్రకారము నిన్న యుదయము శ్రీయుత బాపినీడుగారు, మాంబళం కాంగ్రెసు కమిటీ కార్యదర్శి, మద్రాసు మేయరు శ్రీయుత శివమణ్ముగం పిళ్లెగార్లతో కలసి దాపునున్న హరిజనచేరికి వెళ్లి వారికష్టనిష్ఠురముల విచారించిరి. చేరీలోనుండు హరిజనులు కోరిన ఒకపంపు, లైట్లు, రోడ్డునున్నసౌకర్యములను వెంటనే చేయించెదమని మేయరుగారు వాగ్దాన మొసంగిరి.

మిగిలిన చేరీలలోని పరిస్థితులను గూడ పర్యవేక్షించుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

వచ్చేసంవత్సరము త్యాగరాయ నగరమున మరుగుకాలవల పనిని ప్రారంభించెదము. ఇందులకు టెండర్లను అందుకొంటిమి. ప్లష్‌పాకీదొడ్ల నిర్మాణమునకు 50 వేల క్రొత్తలారీలనుకొనుటకు ఇంకొక 15000 వ్యయమును మదింపు వేసితిమి. జంతుప్రదర్శనశాలనుకూడ అభివృద్ధి చేయదలచితిమి.

నార్మలువ్యయం (మామూలుఖర్చు)

వ్యయభారమును ఖర్చును తగ్గించితిమి. రెవిన్యూ ఆఫీసరుతీతమును మనసిద్ధాంతముచొప్పున తగ్గించితిమి. ఎలక్ట్రికలు ఆఫీసరు విద్యాశాఖాధికారి జీతములనుగూడ తగ్గించితిమి. వ్యయకర్తన సంఘమువారి సిఫారుసులనే అవలంబించుచున్నాము. ప్రత్యేకజీతములను భృతులను తీసివేసితిమి. లెక్కలశాఖను క్రొత్తగ ఏర్పాటు చేసితిమి. ఎక్కవుంట్సు ఆఫీసరునునియమించెదము. అంటురోగ వైద్యాలయము 'రాజా సర్ రామస్వామి మొదలియారు లైయింగ్ ఇన్ ఆస్పత్రి' సిబ్బందినివిస్తరింపజేసితిమి. నగరములో మార్కెటులను శుభ్రముగ నుంచుటకు మార్కెటు సూపరింటెండెంట్సును నియమించెదము. వాటరుపర్కు డిపార్టుమెంటును నిరుడే ప్రత్యేకశాఖగ జేసితిమి. నగరమున పాకీపనిని శుభ్రముగచేయుటకు అదనపు సిబ్బందిని నియమించితిమి.

ప్రతి డివిజనుకు ఒకఓవర్సీరు ఒక మేస్త్రిని ఒకశానిటరీ ఇన్స్పెక్టరును ఒక ప్రోసెస్‌సర్వరును నియమించితిమి. వర్తమాన విధానమును అవలంబించి సాగించితిమేని త్వరలోనే దక్షిణ ఇండియాలో మద్రాస్ మంచిఅందమైన నగరముగ నుండగలదని వెంకటస్వామి నాయుడుగారనిరి.

ఇదివరలో ఆపు చేయబడినసభ మరల మంగళవారము 8 గంటలకు సాయంకాలము 5-15 గంటలకు సమావేశమగును. ఆపుడు ఆర్థికపత్రముపు గూర్చి సాధారణచర్చ జరుగును. ఆదివారమునాడు 9 తేదీనిమాడ చర్చ జరుగును.

మరల సభ 17 తేదీని గురువారము సాయంకాలము 5-15గంటలకు కూడును. ఆదివారములు తప్ప తక్కినరోజులలో ఆర్థికపత్రమును చర్చించెదరు. ఆర్థికపత్రమునకు చేరగలను మేయరుకు 8 తేదీ సాయంకాలము 5 గం॥ లలోపుగ పంపవలెను. (యునైటెడ్)

సంయుక్త రాష్ట్రీయ బడ్జెటు

శాసనసభలలో విమర్శలు

గ్రామాభివృద్ధి విధానమునకు అసమ్మతి

లక్నో, మార్చి 7:—

సంయుక్తరాష్ట్రీయ శాసనసభలు రెండును నేడు ఉదయము బడ్జెటును చర్చించెను. రాజ్యాంగప్రతిష్ఠంభిమువలన కొంతి కాలహరణమైనను పశాలమున శాసన సభలకు బడ్జెటును నివేదించినందులకును, బడ్జెటుకు ఆధారభూతమైన భావములకును ఎసెంబ్లీలో ప్రధాని పండిత గోవిందవల్లభ పంతుగారు అభినందింపబడిరి. ప్రభుత్వమువారి గ్రామపునర్నిర్మాణ విధానమును ప్రభుత్వ ప్రతిపక్ష వర్గమువారు నిరసించిరి. కొద్దిగాటు గల బడ్జెటే మిగులు గల బడ్జెటుకంటె మంచిదని ప్రధాని చెప్పిన మాటలను వారు అంగీకరింపలేదు.

సర్ మహారాజ సింగుగారి విమర్శ

ప్రస్తుతము తమ ఋణము 80 కోట్లుగానుండెననియు, ప్రతి సంవత్సరము లోటువచ్చు బడ్జెటులే యుండుచో ఋణము మరింత హెచ్చునని యు సర్ మహారాజా సింగుగారు చెప్పిరి. ఖర్చులకై పెద్ద మొత్తములు కావలెననిరోరి దాని వివరములు తెలుపనందుకు ఆయన తప్పుబట్టెను. పురుషులకు పిల్లలకు పశువులకు పైతము స్కీము లేర్పరచి పథలోను మంత్రివర్గములోను స్త్రీ ప్రతినిధులున్నను వారి యభివృద్ధికై యేమియు చేయకుండిరని ఆయన చెప్పెను. భారతక్రైస్తవులకు తగినప్రాతినిధ్యము సమకూర్చలేదనిని ఆయన కోరెను. చీఫ్‌కోర్టును రద్దుచేతురనిఆయన భయపడెను. ఈమాట నిజముకాదని ప్రధాని చెప్పెను. గ్రామాభివృద్ధి స్కీములు రాజకీయోద్దేశ్యములతో నిర్వహింపబడుచుండినను అభిప్రాయమును ప్రజలమనములనుండి తొలగింపవలెనని ఆయన కోరెను. ప్రధానికి ఆర్థికశాఖ, జనరల్ ఎడ్‌మినిస్ట్రేషనుశాఖ, ఫారెస్టుశాఖ, పోలీసు, లా, ఆర్డరుశాఖలపై యధికారముండుటవలన ఆయనపని భారముగా నుండుననియు ఆర్థిక మంత్రి ఖర్చుపెట్టుశాఖలపై పెత్తనముకలిగియుండరాదనియు ఆయన చెప్పెను. బడ్జెలు మహారాజసింగుగారికి ఉత్సాహము గొలపలేదు. వేగిరపాటులేక ముందుకునడువవలెనని ఆయన ప్రభుత్వమువారిని హెచ్చరించెను.

లీగుప్రతినిధి విమర్శ

ఆదాయవనరులన్నిటిని ప్రభుత్వమువారు రూఢాచేసిరనియు, 5 సంవత్సరముల యనంతరము భారత ప్రభుత్వమువారి చేతియందు ఆగిపోయి, మద్యపానసమేధము పూర్తిగా అమలులోనికివచ్చునపు డేమగునోయని లీగుప్రతినిధి ఫరూకీగారు భయమందిరి. ప్రభుత్వమువారి గ్రామనిర్మాణ విధానము ప్రజలవిశ్వాసమునకు పాత్రమైయుండలేదని ఆయనచెప్పెను. చర్చలో పైచేయగుటచేగాని ఆర్థికగారడీవలన నేదోవిధముగా ఖర్చుకు ఆదాయమును సరిపుచ్చుటచేగాని ప్రజలకు విశ్వాసము కలుగజాలదని ఆయనచెప్పెను. పార్టీలాభమునకై ప్రజలధనము ఉపయోగింపబడుచుండెనని ఆయన చెప్పెను. వార్ధావిద్యావిధానమును ఆయన ప్రతిఘటించెను. నిరుద్యోగమును ప్రతిఘటించుటకు ప్రభుత్వమువారు యేర్పాటులు చేయకపోయినందులకు ఆయన దుఃఖించెను.

శీతారాంతుక్లా (కాంగ్రెసు)

జనసామాన్యమునకై ప్రభుత్వమువారు కొనసాగింపదలచుచున్న గ్రామపునర్నిర్మాణ విధానమును పత్రికలలో వివరింపవలెనని కాంగ్రెస్ ప్రతినిధియగు శీతారామ్ పుల్లాగారు చెప్పిరి.

ఆంగ్లోహైందవప్రతినిధి విమర్శ

భూమిసిస్తునుండి యింకను 20 లక్షల రూపాయలు ప్రభుత్వమువారికెట్లు వసూలగునని ఆంగ్లోహైందవప్రతినిధి యగు ఎచ్. జి. వాల్‌ఫోర్డుగారడిగిరి. ఇంతద్రవ్యము వసూలగునంతగా కవులుదారుస్థితి యభివృద్ధియయ్యెనాయని ఆయన యనెను. నేరియనర్సులశిక్షణము నాకై ప్రత్యేకింపబడిన 7 వేల రూపాయల విషయమై ప్రస్తావించుచు భారతీయుడైన ఆంగ్లోహైందవ నర్సుల కిది వినియోగింపబడునా యని ఆయన యడుగగా అట్లు జరుగదని శ్రీమతి పండితుపతి జబాబు చెప్పెను.

అజీజ్ అహమ్మద్

కాంగ్రెసు పార్టీయెడల ప్రజలకు అభిమానము కలుగుటకు బడ్జెటు ఉద్దేశింపబడినదని తిరుప్రతినిధి అజీజ్ అహమ్మదుగారు చెప్పిరి.

కెప్టెన్ పీకాక్‌గారు

పేలములు ఆపుచేయవలెనని ఉత్తరులువలనను, త్వరపడి శాసనములు చేయుటవలనను భూమిశిస్తు వసూళ్లలో 20 లక్షలు తగ్గెనని ఐరోపీయులపక్షమునను ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు పక్షమునను మాట్లాడుచు కెప్టెన్ పీకాక్ గారు చెప్పిరి. మద్యపానసమేధ విధానము కాంగ్రెసు కార్యక్రమములో నంతర్భాగమయినను అది సంతృప్తికరమగు పాలసీ యనితాను చెప్పజాలకుండెనని ఆయన చెప్పెను ప్రజలస్థితిని అభివృద్ధిచేయుటకు ప్రభుత్వమువారు స్నేహపూర్వకముగా ప్రయత్నించుచుండిరని పీకాక్ గారంగీకరించుచు ఎక్సైస్ గాబడి 15 లక్షలు తగ్గినతరువాత ప్రభుత్వమువారికి ద్రవ్య మెచ్చటినుండి వచ్చునని ఆయన యడిగెను. ప్రభుత్వమువారు గిరపడక ముందున వవలెనని ఆయన హెచ్చరించెను. మద్యనిషేధమువలన దొంగతనముగా మద్యము తయారగుట హెచ్చునని యు, త్రాగుట కలవాటుపడినవారు అంతకంటె గొప్పవ్యసనములలో దగుల్కొనుటకు అవకాశముండునని యు ఆయన చెప్పెను. ఇంకను ఖర్చులు తగ్గింపవలెనని ఆయన చెప్పెను. ఎందువలననగా, మార్కెటులో ఋణము చేయునప్పుడు అధిక వడ్డీలు లభించుట, లభించకపోవుట పరిపాలనా సౌష్ఠవముపై నాధారపడియుండునని ఆయన చెప్పెను.

రామశరణ్‌గారు

బడ్జెటులోటు సూచించు బడ్జెటు కాదనియు ప్రజాహితకార్యములకై 110 లక్షలు ఖర్చుపెట్టబడుచుండెనగనుక నది నిజముగా మిగులుమాపు ఆదాయవ్యయపట్టికయేయనియు ఆయన తేలిచెను.

పుట్టుకలపై పన్ను విధింపవలెను

లక్నో, మార్చి 7:—

నేడు సం॥ రా॥ కౌన్సిలులో బడ్జెటు చర్చ జరిగినప్పుడు ధైర్యముగా నొక స్త్రీ సూచన గావించెను. జనాభా విపరీతముగా హెచ్చుచుండెనుగనుక పుట్టుకలపై పన్నువిధింపవలసినదని బేగమ్ అజాజ్ రసూల్ పతి కోరెను. జనాభా విపరీతముగా పెరుగకుండ చేయుటయే గాక సాంఘికాభివృద్ధికికూడ నది తోడ్పడునని ఆమె చెప్పెను.

ఋణములు చేసి గ్రామాభివృద్ధి చేయు పద్ధతి ప్రభుత్వ ప్రతిపక్షవర్గమువారు నిరసించిరి. బడ్జెటునందలి ఆర్థికసూచనలు చాల తీవ్రమైనవి చేస్తుచు హెచ్చరికతో నుండవలెనని ప్రభుత్వమువారిని కోరిరి. (అ. ప్రె. స్వే.)

మాస్కోవిచారణ

రకోవస్కీ, బుకరిన్‌గార్ల సాక్ష్యము

లెనినును చంపుటకై కుట్ర

మాస్కో, మార్చి 7:—

నేటిదినము మాస్కోలో సోవియటు నాయకులపై తేబడిన కుట్రకేసు సందర్భమున లండనులో రష్యాప్రభుత్వపు రాయబారిగ కొంతకాలము పనిచేసిన నారును, నిందితులలో నొకరును అగు రకోవస్కీగారు ఈ క్రిందివిధమున సాక్ష్యమిచ్చిరి:—

బ్రిటను రహస్యపు పోలీసుశాఖతో సంబంధము నేర్పరచుకొన వలయునను ఉద్దేశముతో నేను 1924 వ సంవత్సరమున ఇరువురు బ్రిటను నావికోద్యోగులను స్నేహము చేసికొంటిని. వీరి ద్వార బ్రిటను రహస్యపు పోలీసుశాఖ అధికారులను కలసికొని సంభాషణల జరిపితిని. 1924 సంవత్సరాంతమున నేను మాస్కోకువచ్చి ట్రాట్స్కీగారితో ఈవిషయమై మట్లాడితిని బ్రిటషు రహస్యపు పోలీసుశాఖలో నేను చేరుట ఉచితమని వారి సూచించిరి. ఈ విధమున నేను బ్రిటను రహస్యపుపోలీసుశాఖయందుచేరి కొంతకాలము పనిచేసితిని 1934 వ సంవత్సరమున జపాను గూఢచారిగ పనిచేయ ప్రారంభించితిని జపానులో సోవియటు ప్రభుత్వపుపట్ల ద్వేషము వ్యాపింపజేయవలయునను ఉద్దేశముతో నేను రష్యాలో ఘోరములు జరుగుచున్నవను అసత్యపు వార్తలను జపానులో వ్యాపింపజేసితిని. నేను లండనువదలినప్పుడు బ్రిటనురహస్యపు పోలీసుశాఖతో కొన్ని సంవత్సరములవరకు సంబంధము నానుకొంటిని గాని 1934 వ సంవత్సరమున మూరియలు పేజెట్ ప్రభృతుల్ద్వారా మరల సంబంధము నేర్పరచుకొంటిని.

ఈవిషయమై రూటరుప్రతినిధి మూరియలు పేజటు ప్రశ్నింప ఆమె ఈక్రిందిప్రకటన గావించిరి: — నాకు రకోవస్కీగారితో ఎక్కువ పరిచయములేదు. రష్యాలో బ్రిటిషుపౌరుల క్షేమమునుగురించియు, రష్యాలో రెడ్ క్రాసు సంఘముల పనినిగురించియు నేను రకోవస్కీగారితో అప్పుడప్పుడు సంభాషించితినిగాని ఇతర ఏవిషయముగురించి కూడ మాట్లాడియుండలేదు."

బుకారినుగారు

సోవియటు నాయకులను నిందితులలో నొకరును అగు బుకారిన్‌గారు ఈక్రిందివిధమున సాక్ష్యమిచ్చిరి:—

నాపై గావింపబడిన ఆరోపణ లన్నియు సత్యమైనవనియు, ఈపట్రాలు కొంతబాధ్యతను వహింపవలసియున్నదనియు అంగీకరించుచున్నాను. కాని లెనినుగారిని చంపుటకై కుట్ర పలిపితినని యు, విదేశముల రహస్యపు పోలీసుశాఖలతో నాకు సంబంధముండెననియు, తిరుగుబాటునేర్పరచవలయునని రయితుల నుద్బోధించితిననియు నాపై గావింపబడిన ఆరోపణలు నిరాధారమయినవి 1929 వ సంవత్సరమున నేను కొంతమంది సైనికశాఖాధికారులతోను సైకాపుగారితోను కుట్రపలిపితిని. జర్మనికి కొంత రాజ్యభాగమునుఇచ్చి జర్మనితో స్నేహముకుదుర్చుకొనుటకై ఈ కుట్ర జరిగినదిగాని లెనిన్‌ను చంపుటకై కుట్రజరుగలేదు.

యికోవులివనతి సాక్ష్యము

కొంతకాలము రష్యా ప్రభుత్వమున ఆర్థికశాఖాధికారిగ పనిచేసినవారును నిందితులలో నొకరును అగు యికోవులివనతిగారు సాక్ష్యమొసగుచు 1918 వ సంవత్సరమున బుకారిన్‌గారు సోవియటు ప్రభుత్వమును అంతమొందించుటకును లెనిను స్టాలిను, యార్జోలాపుగార్లను చంపుటకును కుట్రపలిపిరని చెప్పిరి.

ఈవిషయమై కోర్టువారు బుకరిన్‌గారిని ప్రశ్నింప 1918 వ సంవత్సరమున పీరిరువురును నిర్బంధింపబడ్డారనియు కాని వీరిని చంపవలయునను ఉద్దేశము ఎవరికిని లేదనియు బుకారిన్‌గారు చెప్పిరి. (రూటరు)

బ్రిటను ఐర్లాండు సంభాషణలు

వర్తకపుటాడంబడిక కుదురననుసూచన

లండను, మార్చి 7:—

బ్రిటను ఐర్లాండు అధికారులు నేటిదినము కూడ వర్తకపుటాడంబడిక విషయమై సంభాషణలు జరిపిరి. కాని మంత్రులు ఐర్లండు ప్రతినిధులతో సంభాషణలు జరుపలేదు. రెండుదేశముల ప్రతినిధుల సమావేశపు తేది ఇంకను నిర్ణయింపబడలేదు. కాని రెండు దేశములకు ఆర్థిక వాణిజ్యవిషయముల గురించి ఒడంబడిక కుదరవచ్చునని తోచుచున్నది. (రూటరు)

ఇరాకు ఇరాను ఒడంబడిక

ఇరాకు పార్లమెంటుసభవారు ఆమోదించుట

బాగ్దాదు, మార్చి 6:—

ఇరాకు ఇరాను ఒడంబడికవిషయమై ప్రతికూలభావమును ప్రదర్శించుటకై నేటిదినము విద్యార్థులు ఒకగొప్ప ఊరేగింపుజరిపిరి. అల్లరి అధికముగనుండుటచే పోలీసువారు లాఠీలనుపయోగించి ఊరేగింపును చెదరగొట్టిరి ఇరాకు రాజ్యమునకుచేరిన షాటెల్ జిల్లాలో సగముభాగము ఇరానుకు ఇచ్చుట బాస్రాలేవు రెండురాజ్యములకు చేరినచేవుగ పరిష్కరించుట ఈఒడంబడికయందలి ముఖ్యవిషయములు. ఇరాకు పార్లమెంటు సభవారు నేటిదినము ఈ ఒడంబడికను ఆమోదించిరి. పార్లమెంటువారు ఈ ఒడంబడికను నిరాకరించెదరనియు అందువల్ల మంత్రివర్గము రాజీనామా ఇవ్వవలసి వచ్చునని యు కొందరు భయపడుచుండిరి. (రూటరు)

డచ్ ఇండీస్ సంరక్షణము

హాలండు పార్లమెంటులో చర్చ

హేగ్, మార్చి 7:—

నేటిదినము హాలండు పార్లమెంటుసభలో డచ్ ఇండీస్ సంరక్షణముగురించి కాలనీలమంత్రి వెల్టరుగారి క్రిందిప్రకటన గావించిరి:—

డచ్ ఇండీస్ ద్వీపమున ప్రభుత్వపైమానికబలము అధికముచేయబడినది. సైనికులసంఖ్యకూడ 60 వేలు అధికము చేయబడినది. ఈ కారణమువల్ల ఈ ద్వీపమేల నెదరింప ఏవిదేశరాజ్యముకూడ సాహసింపదని చెప్పవచ్చును."

కమ్యూనిస్టునాయకుడు లిన్‌కూపుగారు మాట్లాడుచు ఈద్వీపపు ప్రజలను సేనయందు అధికముగ చేర్చుకొనుటకై గట్టిప్రయత్నములను గావింపవలయునని సూచించుచున్నాను లిన్‌కూపుగారు తన ఉపన్యాసమును ముగించుచు ఈప్రాంత్యమున హాలండుకు శత్రువని చెప్పతగినది ఒక జపాను దేశమేయనిని. (రూ. రు)

పాలస్టైను అల్లరులు

అరబుజట్టునాయకుని అరెస్టు

హైఫా, మార్చి 6:—

మహమ్మదు కలీలుఅను అరబుజట్టునాయకుని పోలీసువారు అరెస్టుచేసిరని వార్తరవచ్చినది. నాజరతు ప్రాంత్యమున పోలీసువారు కొన్నిఇండ్లు సోదాచేసి అరబునాయకులలో ముఖ్యులైనవారిని నలుగురిని అరెస్టుచేసిరి. (రూటరు)

వైమానికటపా

ఈవారమున 1250 వేల జాబులు పంపబడుట

లండను, మార్చి 6:—

వైమానిక టపాఖర్చులు తగ్గించుటవల్లను బట్వాడాసౌకర్యములు అధికము చేయబడుటవల్లను ఈవారము టపావినూనములు బ్రిటను దాదాపు 19 టన్నుల బరువుగల టపాసంచులను తీసికొనివచ్చునని. 1250 వేల జాబులు ఈ వారములో వచ్చునని అంచనా వేయబడింది ఇంతకు ముందువారమునకు సగటున 7 టన్నుల బరువుగల టపాలాసంచులు మాత్రమే ఇంగ్లాండునకు వచ్చుచుండెడివి. (రూటరు)

లండను, మార్చి 6:—

లండాపైను, యూరుప్పైనగల పనివారు ఎక్కువజీతములనుకోరుచు యజమానులకుకోటీసు ఇచ్చియుండిరి. ఈగనులలో 60 వేలమంది పనివారు పనిచేయుచున్నారు పురుషులకు వారమునకు 8 పౌనులు స్త్రీకు వారమునకు 80 షిల్లింగులు ఇచ్చు నుద్యోగులు అంగీకరించిరి. (రూటరు)

భారత శాసనసభ

నిరాకరణ సంపూర్తి

రాష్ట్రప్రభుత్వములకిచ్చు మొత్తముల నిరాకరణ

వైస్రాయిబడ్జెటును పునరుద్ధరించును

జోసెఫ్‌గారి మరణమునకు సానుభూతి

ఢిల్లీ, ఫిబ్రవరి 7:—

ఇవ్వాళటితో 1938-39 బడ్జెటువ్యయాంశముల చర్చ (గ్రాంట్ల చర్చ) పూర్తియైనది. ఒక్కటి తప్పకుండ అన్నింటిని సభవారు నిరాకరించిరి. రాష్ట్రాలకిచ్చే మొత్తాలవిషయంలో నయినా దాక్షిణ్యం చూపలేదు. ఈవిధంగా పూర్తిగా సభవారు నిరాకరించిన బడ్జెటును వైస్రాయిగారేమి చేయుదురు? ఎల్లుండిలోగా పునరుద్ధరింతురని తెలియుచున్నది. ఎందుకనగా ఆర్థికబిల్లును ఎల్లుండి సభలో ప్రవేశపెట్టెదరు. ఆర్థికబిల్లనగా బడ్జెటులో వేసిన ఆదాయపు అంచనాను బట్టి ఆదాయానికి విధించే పన్నులను నిర్ణయించు బిల్లు. 1938-39 లో గ్రాంటు పన్నులను విధింపరుగాని కొన్ని పన్నుల కాలపరిమితి ముగియుటంబట్టి వాటిని పొడిగించవలసియున్నది. ఈ ఆర్థికబిల్లు బడ్జెటునకు సంబంధపడినదే గనుక, దానిని ప్రవేశపెట్టులోగానే వైస్రాయిగారు బడ్జెటును పునరుద్ధరింతురని ఊహించవచ్చును. ఈ మాటనే సర్కారుగారు గూడ నేడు సూచనగా తెలిపిరి.

చర్చావివరములు

ప్రశ్నానంతరం బడ్జెటుగ్రాంట్ల చర్చ ప్రారంభమయింది. కాంగ్రెసుపార్టీ సభ్యులలో ఒకరయిన జార్జి జోసెఫుగారి మరణాన్ని గూర్చి ప్రస్తావన జరిగెను.

జార్జిగారి మరణానికి సానుభూతి

దేశంలో జాతీయోద్యమానికి మార్గదర్శకంగా ఉండిన యంగిండియాపత్రికకు జోసెఫ్‌గారు సంపాదకులుగా పనిచేసినపంగతి భూలాభాయిగారు జ్ఞప్తికి తెచ్చి, పరిపూర్ణజ్ఞానం, వాక్శుద్ధి వీటివల్ల చేగాక, కార్యాచరణంవల్ల ప్రజాసేవవల్ల సర్వులమన్ననకూ, ఆదరణకూ వీరు పాత్రులయిరని తెలిపిరి. వారివంటివారు తమవార్టికి మళ్లీ లభించడం చాల కష్టమనిరి. వారి దేశసేవపట్ల సభవారి ప్రశంసాభావమును, వారి భార్యాబిడ్డలకు తెలియచెయ్యటం ఆవశ్యకమనిరి.

దేశానికిచేసిన గొప్పసేవ

వారుమాట్లాడే ప్రతిమాటలోనూ, గొప్పవిషయ పరిజ్ఞానం, గొప్పఆలోచన వ్యోతకమగుచుండెడివని ఆనేగారు ప్రశంసిస్తూ, కార్యాచరణకు ప్రధానంగా భావించినట్టు చక్కగా డాంబికం లేకుండ పనిచేసే శైలికి సంబంధించినవా రని పొగడిరి. "ఆంగ్లపరిపాలకులే దక్కని నమ్ముచున్న భారత క్రైస్తవులలో, భారతదేశంకోరకు పాటుబడవలెను, దక్కని నమ్ముకోవలసినది ఆంగ్లపరిపాలకులను గాదు. తోటి భారతీయులే అనేలూన్కిని వివేకాన్ని గలిగించడం, వారుచేసిన దేశసేవయొక్క ముఖ్యమైనవిశేషం" అని ఆనేగారభివర్ణించిరి.

ఆంగ్లసభ్యులైన బస్సుగారుగూడ జోసెఫ్‌గారిని ప్రశంసించిరి.

ప్రభుత్వం తరపున సర్కారుగారు మాట్లాడుతూ విశేషపరిశ్రమ చేసిగాని జోసెఫ్‌గారి విషయాన్నిగురించి మాట్లాడేనాగా దనిరి.

అధ్యక్షులునూ సభ్యులు తెలిపిన స్నేహపూరిత భావాలతో సంపూర్ణంగా ఏకీభవించిరి.

బడ్జెటుగ్రాంట్ల చర్చ

తరువాత నిన్న ముగియని బడ్జెటుగ్రాంట్లపై చర్చ ప్రారంభమయ్యెను. ఇవ్వాళ పూర్తియయ్యెను. ఇవ్వాళ నిరాకరించిన గ్రాంట్ల (వ్యయాంశముల) మొత్తం 16 లక్షలు.

రోడునిధి

కేంద్ర రోడునిధిలో వేసే ముత్తానికై నా అనుమతించ వలసినదనీ, ఈ మొత్తంలో 170 లక్షలు రాష్ట్రాలకే ముట్టునని ఆర్థికసభ్యులైన గ్రిగ్గుగారు బ్రతిమాలిరి. కాని సభవారు 68-45 వోట్లతో మొత్తాన్ని నిరాకరించిరి.

రాష్ట్ర సహాయ మొత్తములు

రాష్ట్రముల సహాయార్థం దానపూర్వకంగా ఇయ్యదలచిన 170 లక్షల రూపాయల మొత్తాన్నైనా అడ్డు చెప్పకుండ ఆమోదించవలసినదని గ్రిగ్గుగారు కోరిరి.

కూర్గు ప్రాంతాన్నిగురించి చర్చ

ఆంగ్లసభ్యులైన జేమ్సుగారు కూర్గు ప్రాంతానికి ఇంకా ఎక్కువ సహాయం చెయ్యవలెనని వాదించిరి. కూర్గు ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనను నిలబెట్టి దాని వ్యక్తిత్వాన్ని కాపాడవలెనంటే దాని పరిపాలనా వ్యయాన్ని లగ్గించడం, దానపూర్వకంగా ఇచ్చే మొత్తాన్ని ఎక్కువ చెయ్యడం ఇవిరెండే సాధనములనిరి. పరిపాలనా వ్యయం ఎక్కువగా ఉన్నదనే కారణం చేత, తాను కింతవరకు చేరే ఉన్న పరిపాలనా విధానాన్ని తొలగించి, ఏగాష్ట్రీ ప్రభుత్వం పరిపాలన క్రిందనో ఈ ప్రాంతాన్ని చేర్చుటానికి ప్రయత్నించరాదనీ, దానికున్న పరిపాలనా విధానాన్ని, ఖర్చు లగ్గింపు మూలానా, ఎక్కువ డబ్బు సహాయం చెయ్యడం మూలానా సౌష్ఠవపరచవలెననీ గట్టిగా వాదన చేసిరి.

కూర్గుకు సెమియర్ నివేదిక ప్రకారం 4 ఏళ్లలో 5 లక్షలు ముట్టేటట్లు ఏటాకొంత ఇస్తున్నారనీ, ఇంతకన్న ఇయ్యటానికి వీలుపడదనీ తెలిపి 1937 మార్చి 31 వ తేదికి కూర్గు ప్రాంతం, బాకీఉన్న మొత్తంలో పెద్దభాగం అనేవేదిక ప్రకారం రద్దుచెయ్యడం మూలాన చేసియుండిన సహాయాన్ని కూడా వివరించిరి.

కూర్గు పరిపాలనా వ్యయమును లగ్గించి ఆదాయవ్యయములను సరిపుచ్చే పద్ధతిని విచారించి సలహా యివ్వటానికి ప్రభుత్వం వారు తమ ఆర్థికోద్యోగిని నియోగించ వలెనని జేమ్సుగారు తెలిపిరి కోర్కెకు బహుశః అభ్యంతరమూ ప్రభుత్వంవారి కుండదనిరి. చర్చానంతరం ఈ వ్యయాంశాన్ని సభవారు 68-45 వోట్లతో నిరాకరించిరి.

సర్కారుగారి ప్రకటన

రేపు సభ కూడదనీ, బుధవారం ఆర్థికబిల్లును ప్రవేశపెట్టెదరనీ, ఈలోగా సభవారి బడ్జెటు నిరాకరణంబట్టి ప్రభుత్వంవారు తమ వైఖరిని చర్చావిధానాన్ని నిశ్చయించుకొందురనీ ప్రభుత్వపక్ష సభ్యులైన సర్కారుగారు ప్రకటించిరి.

అధ్యక్షులు రేపు సభ జరుగకుండుటకు అంగీకరించిరి.

కృత్రిమపట్టు - దేశంలోతయారు

దేశంలో కృత్రిమపట్టుతయారుచుగల పీళ్ల పరిశోధించడానికి ప్రభుత్వంవారు 80 వేలరూపాయలు ఖర్చుపెట్టిరనీ, ప్రత్యక్షంగా ఆలీలను పరిశోధించడానికి మరికొంతడబ్బు ఖర్చుపెట్టి చిన్న యంత్రమును ప్రతిష్ఠింతురనీ బాజ్‌పాయిగారు అవసరాలింగం చెట్టిగారిప్రశ్నకు బదులుచెప్పిరి.

కెన్యానుండి విన్నపములు లేవు

"కెన్యాలో ప్రభుత్వోద్యోగులుగా పనిచేయుచున్న నల్లవారిపిల్లలకు ఉచిత విద్యాసౌకర్యంలేకుండాచేస్తూ కెన్యాప్రభుత్వంవారు ప్రకటించిన ఉత్తర్వునుగురించి కెన్యాభారతీయోద్యోగులు ఇండియా ప్రభుత్వానికి విన్నపములు పంపుకోలేదు ఐనాగూడా ఇండియా ప్రభుత్వంవారు తమంతటతాము, కెన్యాలో ఉండే ఏదైనటుద్వారా ఎట్టిసౌకర్యము తాము తీసుకొనవలసియుండునో దేనింగతిని కనుక్కుంటూనే ఉన్నారు." అని బాజ్‌పాయిగారు గోవిందదాస్‌వారి ప్రశ్నకు బదులుచెప్పిరి. (అ. ప్రె.)

12 వ మార్చి తేదీ నుండి
ఆంధ్రదినపత్రికలో—
ప్రచురింపబడును—

నారాయణరావు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారి బహుమతిపొందిన

అద్భుత నవల

మన దైనిక జీవితంలోని విషమసమస్యలు, మన సంసారాలలోని కలచిక్కులు, ప్రేమవాహినిలోని సుడిగుండాలు, ప్రణయసరణిలోని తరితీపులు, మానవ ప్రకృతిలోని తీరుతీయములు, జీవయాత్రలోని ఒడుదొడుకులు —సమస్తమూ సహజముగా, సుందరముగా, లలితముగా, మధురముగా తీర్చి దిద్దబడినవి.

కర్త:—జగమెరిగిన బ్రాహ్మణుడు-కవి, చిత్రకారుడు.

అడవిబాపిరాజుగారు

ప్రతిఘట్టమూ రసపరిపుష్టమైనది.
ప్రతిసంఘటనా మనసును కదిలించివేసేది.
ప్రతివర్ణనా ఉదుకెత్తించివేసేది.

ఆద్భుతమైన నవల

తెలుగుదేశపు కథ!
తెలుగుదేశపు పాత్రలు!

మనలో 'నారాయణరావు'లు
ఎందరున్నారు?
చదివి ఆలోచించండి.

షాహీద్‌గంజి మసీదుతగాదా

25 మంది వాలంటీర్లకు శిక్ష

లాహోరు, మార్చి 7:—

షాహీదుగంజి మసీదుతగాదా సందర్భమున నిన్నటిరాత్రి అరెస్టు చేయబడిన 25 మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి రు 500 సెక్యూరిటీ లేక 6 నెలలు శిక్షవిధించిరి. వాలంటీర్ల సెక్యూరిటీ చెల్లింపు నిరాకరించిరి. కోర్టువారి ఆజ్ఞకు సమాధానమిచ్చుచు షాహీద్‌గంజి శిక్కుల స్వాధీనమునందున్న పంగతి తమకు తెలియుననియు, ఇస్లామిక్‌లా ననుసరించి అది మసీదుకావున అందు ప్రార్థన జలుపుటకయి తాము వెళ్లుచుంటిమనియు వాలంటీర్లు చెప్పిరి. (అ. ప్రె. స్వే.)

బీహారు శాసనము

మద్యపాన నిషేధబిల్లు ప్రతిపాదనము

మద్రాసుబిల్లును బోలియున్నది

పాట్నా, మార్చి 7:

మద్యమును, నిషా నిచ్చు నల్లమందు గంజాయన్నవి వానిని నిషేధి చుట కుద్దేశింపబడిన బిల్లు నేడు బీహారు శాసనసభలో ఎక్సైస్ మంత్రియగు జగలాల్ చౌదరిగారు ప్రతిపాదించిరి. బిల్లు మద్రాసు మద్యపాన నిషేధ శాసనమును సమాకరించుచున్నది. కొన్ని ప్రాంతములలో నిషాపదార్థములను నిషేధించి, తరువాత యితర ప్రాంతములకు గూడ వానిని నిషేధించుటకు బిల్లు అధికార మొసంగుచున్నది. మద్యమును, యితర నిషాద్రవ్యములను పూర్తిగా నిషేధించుటకు బిల్లు ప్రభుత్వమువారికి అధికార మొసంగుచున్నది. కాని, ఈక్రింది మినహాయింపులు గావింపబడుచున్నవి.

1. వైద్య, శాస్త్రీయ, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మద్యాదిమునుపయోగింపవచ్చును. (2) మద్యము, నిషాపదార్థముల నుపయోగింపదగినవారికి లైసెన్సు లిచ్చుటకు ప్రభుత్వమువారికి అధికార ముండును. (3) క్లబ్బులకు ప్రభుత్వమువారు లైసెన్సు లివ్వవచ్చును. (4) మతకార్యములకు మినహాయింపులు చేయవచ్చును. దొంగతనముగా సారా చేయువారిని బట్టుకొని శిక్షింపుటకు బిల్లులో యేర్పాటు కలదు. మద్యపాననిషేధమును కొనసాగించు ఉద్యోగులకు తోడ్పడు అనధికార కమిటీల నేర్పరచుటకుగూడ బిల్లులో యేర్పాటు కలదు.

1938 సంవత్సరపు బెంగాల్ ట్రూప్స్ టాన్సపోర్టు అండ్ ట్రావెలర్సు ఎసిస్టెన్సు లెగ్సులేషను సవరణబిల్లును ఎసెంబ్లీవారు అంగీకరించిరి. దేశములో సివిల్ ఆఫీసర్లు, ప్రయాణికులు ప్రయాణముచేయుచున్నారు. వారినుండి బలవంతముగా పనులుచేయించుటను నిషేధించుట బిల్లుయొక్క ఉద్దేశ్యము బిల్లును ప్రధానమంత్రి శ్రీకృష్ణసిన్హాగారు ప్రతిపాదించుచు ఈ శాసనమున ఈ అధికారము ప్రభుత్వమువారి కవసరము లేదనియు, అదిగాక అంతర్జాతీయ సభవారి తీర్మానమునకు అది వ్యతిరేకమనియు చెప్పెను. (అ. ప్రె.)

కర్నూలుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

ఈనెల 20, 21 తేదీలందు జరుగును

నంద్యాల, మార్చి 7:—

జిల్లా కాంగ్రెసు పంపు కార్యదర్శి శ్రీ బాసు బ్రహ్మణ్యశర్మగారు ఈక్రింది తంతి నొక్క పంపిరి:—

కర్నూలుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు ఈనెల 20, 21 తేదీలందు జరుగును. నామినేషనులకు 15 ఆఖరుతేది స్క్రూటినీ 16వ తేదీజరుగును. నియోజకవర్గముల విషయమై అభ్యర్థుల కార్యనిర్వాహక సంఘ కార్యదర్శులు సంప్రదించి ఈ ల 10 వ తేదీ సమాచారము పంపగలరు

ఆంధ్రపత్రిక
1938-వ సం మార్చి నెల 8-వ తేది
మంగళవారము

గురుశిష్య సాహచర్యము

కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదాన సమయమున పట్టభద్రులకు శ్రీయుత సి. యస్. ఆంద్రూసుగారు చేసిన బోధను ఉపాధ్యాయులును విద్యార్థులును గూడ మననము చేయగోరెదము. ఉపాధ్యాయ విద్యార్థి పదములను నేడు వాడుచున్నాము. గురుశిష్య పదములు సార్థకములు కావలెననియే సి. యస్. ఆంద్రూసుగారి ఉపన్యాససారాంశము చెప్పిన జాలును.

నేటి ఉపాధ్యాయులు గురువులును కారు. నేటి విద్యార్థులు శిష్యులును కారు. ఆంగ్లపాఠశాలలందు దట్టిభావము కాన్పించదు. వేద పాఠశాలలు, సంస్కృత పాఠశాలలున్న తావులందు కొంతవరకున్నది. గురువు నన్వేషించి శిష్యుడును శిష్యు నన్వేషించి గురువును శిక్షణోపదేశములు జరిగెడివో జులు పోయినను ఆ భావములను సంప్రదాయములను శ్రీయుత ఆంద్రూసుగారు జ్ఞాపకము చేసినందులకును వారి యనుభవములను దెల్పినందులకును అభినందించెదము. వారి సాదృశ్యమును అనుసరింపగోరెదము.

పాఠశాలలేగాక కళాశాలలును గురుకులములు కావలెటులు జేయుటకెటుల సాధ్యమగునో ఆపద్ధతుల నాలోచింపవలెనని ఆంద్రూసుగారి యుద్దేశమై యున్నది. విశ్వవిద్యాలయములు వేలకొలది విద్యార్థులకు పరీక్షలను జరిపి పట్టముల నిచ్చుటనే పరమార్థముగ నిలుపక బోధనాస్థలులగ గూడ పరిణామము గావించవలయును. ఈ విషయముల కలకత్తా విశ్వవిద్యాలయము నందు జరిగిన అభివృద్ధిని ఆంద్రూసుగారు కొనియాడిరి. విశ్వవిద్యాలయ పద మునిచ్చుచును దెల్పిన భావములను పాటించి భారతదేశమునగల విశ్వవిద్యాలయము లన్నిటను అంగుళకొంత మాత్రము దగియున్నవో యోచించుకొనవలయును. కలకత్తా విశ్వవిద్యాలయమున సారస్వత, వేదాంత, శాస్త్రవిషయము లందు ఆ రాష్ట్రము రిక్తకాక యితర దేశములనుండి పండితులను పిలిపించి పరిశోధనా కార్యములను జరుపుచున్నారు. ఆంద్రూసుగారు చెప్పినటుల "మానవ విజ్ఞానము అపారమైనది. ఒక దేశమునకు సంబంధించినది కాదు" విశ్వవిద్యాలయ శబ్దమునందే అర్థ మిమిడియున్నదనియు వారు స్పష్టము చేసిరి. కలకత్తా విశ్వవిద్యాలయము సర్ సి. వి. రామన్, సర్ రాధాకృష్ణన్ గారలను సత్కరించిన విధమును ప్రశంసించిరి. ఉజకే. కాని అదయేలనో గాని బెంగాలు రాష్ట్రమున నంతటి విశ్వవిద్యాలయాదర్శ మున్నను ఆ రాష్ట్రము బెంగాలీకే యగును భావము అధికముగ కలదు. విశ్వమానవదృష్టియు రాష్ట్రాభిమానమును రెండును అక్కడనుండియే బయలుదేరినవి. రాష్ట్రాభిమానము ఆచరణయందును ఉద్దేశమునందును గలదు. విశ్వమానవ దృష్టిమాత్రము యెక్కువగ నాదర్శమునందున్నది. రెండును సమన్వయము కావలెనని యాశించెదము.

ఈ ఉపన్యాససందర్భమున మాతృభాషా ప్రాశస్త్యమును గురించి ఆంద్రూసుగారు దెల్పిన యంశములను గమనింపదగును. కళాశాలలు నేడున్న విధమున నెటుల గురుశిష్య భావము సమకూరగలదని ప్రశ్న వేసుకొని ఆయనయిచ్చిన సమాధానములను సూచనలను ఆచరణయందు బెట్టగలను. కళాశాలపట్టణములు మధ్యనుండరాదు. అది అంగీకరింపవలసిన విషయము. మద్రాసు క్రిస్టియను కాలేజి శాంబరంలో పెట్టినందులకు ఆంద్రూసుగారు ప్రశంసించుట మంచిదియు భాగ్యమునున్నది. కాని యిందుకు డబ్బు కావలెను. ఎనేడ్ల నుండియో పచ్చయ్యప్ప కాలేజి పట్టణ కట్టనలెనని యత్నించిరి కాని సాధ్యము కపోయెను. ఇపుడు ప్రభుత్వము వారు విశాఖ మిచ్చినందువలన నది యు సాధ్యము కావచ్చును. ఇంకను కొన్ని విషయములు ఆంద్రూసుగారు చెప్పిరి. "కళాశాలలందు సంఖ్య యెక్కువ, ఉపాధ్యాయులకు ని యెక్కువ, భోజనశాలలందును విధి విరామము లేదు. ఈ పరిస్థితులలో విశ్వవిద్యాలయ పట్టములను యంత్రమునందువలె తయారుచేయుటయేనా జరుగవలసినది" యని వారు ప్రశ్నించుకొని కొన్ని సూచనలు జేయుచున్నారు. వారుచేసిన సూచనలు కళాశాలలందు విద్యార్థులు నిజముగా చదువు నేర్చుకొనవలెననుభావముపై నాధారపడియున్నవి. చిన్న చిన్న వర్గములుగా జేసి చదువు అంటేట్టట్లు చేయవలెననుచున్నారు. గొట్టెలుమందవలె చేర్చి ప్రయోజనము లేదనుచున్నారు. గురుశిష్య సంప్రదాయము నీ విధముగ ప్రయోగించి సాహచర్యము కలుగజేయవలెనని వారు కోరుచున్నారు. ఈ పద్ధతి 'ట్యుటోరియలు' పేర కొన్ని కళాశాలలందు నడుచుచున్నది. అది సర్వత్రా అన్ని కళాశాలలందును పాఠశాలలందును కావలెను. అపుడు నిజమైన గురుభావమును శిష్యభావమును యేర్పడగలవు. అందుకు దగిన పరిస్థితుల గలుగజేయుభారము విశ్వవిద్యాలయాధికారులపై గలదు.

ప్రభుత్వము: పరిశ్రమలు

మద్రాసురాష్ట్రమున నేయేపరిశ్రమను లభివృద్ధి కగుట కవకాశములు కలవో వానిని పరిశోధించి వానిని ప్రభుత్వమే ప్రారంభించుట సర్వోత్తమము పని. ప్రస్తుతము కేరళ సబ్సిడియరీ తన ప్రభుత్వము వారు నడుపుచున్న పరిశ్రమ యేదియును లేదు. ఈ రాష్ట్రమున నేయే ముడిపదార్థములు కలవో పరిశోధనసలిపి వానితో నేయే పరిశ్రమలు సాధింపవచ్చునో యెంతవర కవకాశములుకలవో నిర్ణయించినను పరిశ్రమల ప్రారంభించువారికిని సహకారిగ నుండగలదు.

మద్రాసు పరిశ్రమల సహాయచట్టముకింద ప్రభుత్వము వారు చేయుచున్న సహాయము సరియైనమార్గమున నడువవలెనన్నను ఆవిధముగ పరిశ్రమ లభివృద్ధి కావలెనన్నను ప్రభుత్వమువారును అందు భాగస్వామికనుండుట మంచిది. ఋణములుడిగినపోట్ల దివాలలో నిన్నటయు పరిశ్రమలు జరుగకపోవుటయు పెట్టుబడిపెట్టి సొమ్ము గిట్టకపోవుటయు తటస్థించుచుండెను. ఒకవిధముగ నా చట్టము ఫలకారి కాలేదనియే చెప్పవచ్చును. అట్లే ప్రభుత్వమువారును దలంచిరి. కాని ప్రభుత్వమువారు పారిశ్రామికసంస్థలయందు వాటాలను దీసుకొన్నచో పరిస్థితులు వేరుగ నుండును.

నిన్న ప్రభుత్వమువారు పరిశ్రమలకు సహాయముచేయు చట్టముకి దగ్గుకోట్టు సిరామికు ఇండస్ట్రియలు కంపెనీ లిమిటెడ్ ఏ శాఖ పట్నం కంపెనీలో 20 వేల రూపాయిలవిలువ జేయు వాటాలను, 'మదరాసు బ్రోకరేజ్ సైప్లు లిమిటెడ్' కంపెనీలో 10 వేల రూపాయల విలువ జేయు వాటాలను దీసుకొను కంగీకరించినటుల ప్రకటించిరి. అందులకు వారి నభినందించుచున్నాము. ఈ కంపెనీలు రెండును తలపెట్టిన పరిశ్రమలును యే విధముగ నుపయోగకరముగ నుండగలవో ఈ ప్రకటనయందు చర్చించిరి. విశాఖపట్నం కంపెనీవారు మృణ్మయ పారిశ్రామికాభివృద్ధిని దలపెట్టిరి. అందుకు నలయునట్టి మన్ను విశాఖపట్నం, నెల్లూరు, చెంగల్పట్టు, కడప మున్నగు జిల్లాలో కలదు. రాతితూములకు మద్రాసుకంపెనీ తలపెట్టిన పరిశ్రమలకు దగిన మన్ను గూడ తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, చెంగల్పట్టు మున్నగు జిల్లాలలో కలదు. ఈ కంపెనీలు తలపెట్టిన పరిశ్రమల యవసరమును ప్రభుత్వమువారు సూచించిరి. వీనికి ధనవంతులును దగిన ప్రోత్సాహము నొసగి వాటాలు నెక్కువ దీసుకొని పారిశ్రామికాభివృద్ధికి దోడ్పడెదరని నమ్మెదము ప్రభుత్వమువారును యింకను యేయే పరిశ్రమలకు నవకాశములు కలవో పరిశోధించి యా రాష్ట్రమున కార్మికులకును పారిశ్రామికమానసము కలవారికిని యెక్కువగ అవకాశములు కలుగజేసెదరని తలంచెదము. ఆంధ్రదేశమున మైకా పరిశ్రమ అభివృద్ధి చేయదగియున్నది.

ఫెడరేషను కావలెననువా రెవరు?

ఫెడరేషనుగూర్చి కామన్సుసభలో తరుచు ప్రశ్న లడుగుచుందురు. భారత సహాయమంత్రి చెప్పిజబాబులు అకునుకు అందక పోకను పొందక యుండును. ఏ విధముగనైనను భారతదేశములో చట్టముప్రకార ముద్దేశించిన ఫెడరేషను కావలెననేవా రున్నారనేభావమును దెలుపజూచెదరు. కాంగ్రెసు ఫెడరేషను సుతరాంవద్దనుచున్నదనియు ఖండించుచున్నదనియు నిన్న నొప్పకొనక తప్పినది కాదు. హిందూమహాసభవారు, నేమనలు లిబరలు ఫెడరేషనువారు ఫెడరేషను కావలెనని కోరుచున్నారని చెప్పబడినది. అయితే కాంగ్రెసుభావమున కనుకూలముగ నెందరు, ప్రతికూలముగ నెందరున్నారను ప్రశ్నకు, ఆలోచించి కనుక్కోవలెనని భారత సహాయమంత్రి జబాబుచెప్పెను ఆలోచన లేకుండ అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసుతీర్మానమునే బలపరచుచున్నారని చెప్పగలము.

అనుకూలముగ నెందరు, ప్రతికూలముగ నెందరున్నారను విషయమును దెలుసుకొని ఫెడరేషను వద్దనేవా రెక్కువమంద యైనయెడల దానిని ప్రజలు కోరుచున్న విధముగా మార్పు చేసెదమను నాలోచనయున్నయెడల యీ ప్రశ్నలకు ఫలితముండును. లేకున్న ప్రయోజన మావంతయునుండదు అయితే ప్రాతికూల్యము స్వల్పమైనది కాదని యీ ప్రశ్నము బ్రిటిషు పార్లమెంటు తెలుసుకొనవలెను. ఏమైనను ఫెడరేషను నెత్తిన రుద్దవలెనవే భావము పార్లమెంటు సభ్యులలో వ్యాపించినయెడల దాని నెదుర్కొనుటకు భారతదేశము సంసిద్ధముగ నున్నదయు కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన ప్రతిజ్ఞనుబట్టి తెలియగలదు. సత్రమమార్గముల పోరాడుటలోను అవసరమైన, దౌర్జన్యరహిత సత్యాగ్రహము నవలంబించుటలోను కాంగ్రెసు అధ్యక్షుడు దేశమున గల యితరపక్షముల సహకారమును గోరుచున్నారు. అట్టిది తప్పక సమకూరునని యే నమ్ముచున్నాము.

ఫెడరేషను సమస్యను గూర్చి భారతదేశమున రెండు అభిప్రాయములు లేవని బ్రిటిషు పార్లమెంటు గ్రహించునటుల జేయవలెను. అందుగూర్చి హిందూమహాసభయు, నేమనలు లిబరలు ఫెడరేషనువారును తమ వర్ణయములను సవరించుకొనెదరు గాక! కాంగ్రెసుతో నీయంశమున కక్షమై చట్టముప్రకారము ప్రవేశపెట్టదలచిన ఫెడరేషను స్తంభించునటుల జేసెదరుగాక! సంస్థానములందును యీ భావమే ప్రబలుననియు నమ్ముదుము.

మద్రాసు కౌన్సిలు

బడ్జెటుపై చర్చ

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారి విమర్శ

సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడుగారి అభిప్రాయము

మద్రాసు, మార్చి 8:—

ఆయవ్యయపట్టికపైచర్చసాగింపబడెను. రైటు ఆనరబిలు వి. శ్రీనివాస శాస్త్రిగారు చర్చయందు పాల్గొనవగోరుచు, తాను చాల అస్వస్థతగనుంటిననియు, అందుచేకూర్చొని ప్రసంగించుట కనుమతి నొసగవలెననియుగోరిరి. సభవారనుమతి నొసగినపిమ్మట శాస్త్రిగారు కూర్చొని తమ ప్రసంగమును గావించిరి.

ప్రధానమంత్రిగారు ప్రతిపాదించిన ఆర్థికపత్రము, ఆశాజనముగ గాని, ఆగ్రహముగ గాని లేదనియు చాల మితభాషణంబున్నదనియు శాస్త్రిగారు నుడువుచూ ఆట్టి ఆర్థికపత్రమును ప్రతిపాదించినందులకు ప్రధానమంత్రిగారి నభినందించిరి. తాను వెనుటి ఆర్థికపత్రపు చర్చ సమయమున ప్రసంగించుచు, గ్రామప్రజలకు ఋణం చినీటి సౌకర్యములనేర్పరచి, మద్యపాన దురభ్యాసము నుండి తప్పించినచో మరేమియుసాధించినను సాధింపకపోయిననుగూడ దేశీయుల శాశ్వతకృతజ్ఞతకు పాత్రులగుదురని పల్కియుండెను. ఆరెండు ఆదర్శములను సఫలపరచుటకీ యార్థికమంత్రి యనందేర్పాటులగలవు. ప్రభుత్వమువారు గ్రామములకు మంచినీటిసౌకర్యముల కొరకు 15 లక్షలు ప్రత్యేకింపబడెను ఇక మద్యనిషేధము విషయం నేలము జిల్లాలో మద్యనిషేధ విధానము జయప్రదముగ కొనసాగుచున్నదని తెలియవచ్చెను మనిషేధ సుచల తానునుకొనినదానికంటె గూడ చాల జయప్రదముగ నెరవేరెను. ప్రభుత్వమువారిపు డావిధానమును మరిరెండు జిల్లాలకు వ్యాపింపచేసి, జాగ్రత్తగ ముందుకు పెట్లుచున్నందులకు అభినందనీయులు. ప్రభుత్వమువారు ఋణమొసగుట విధానమును కొందరు ఆక్షేపించిరి. కాని ఆ యాక్షేపణలు పరియైనవిగ గన్పింపదు. తిక్కువ వడ్డీకి ఋణము లభించునపుడు, ప్రభుత్వమువారు ఋణముచేసి, లాభకరములగు పనులగావించుట విచక్షణగాని అవివేకముగాదు ప్రభుత్వమువారిదత్సరము ఋణము చేసి కావింపదలచిన కార్యములపరిశీలించినచో అవన్నియు లాభకరములు కార్యములేయని తెలియగలదు. కనుక, ప్రభుత్వ ఋణవిధానమును నందాక్షేపణీయమునగ దెద్దియు గన్పింపదు.

శాస్త్రిగారు తన ప్రసంగమును సాగించుచు, ప్రభుత్వచర్యల తాను విమర్శించుచో ఆదిపక్షపాతముతో నేగాని రంధ్రాన్వేషణాభిలాషతో గాదనియు నుడివిరి. ప్రధానమంత్రిగారిదత్సరము రైతు ఋణతీర్మానము నకు రు 51 లక్షలు వెచ్చించెదమని ప్రకటించిరి. ఋణభారముతో పోల్చినయెడల నిది చాల తిక్కువ మొత్తమే యైనను, ప్రభుత్వాదాయముతో పోల్చినయెడల అల్పము చెప్పవలసి వీలులేదు. కాని ప్రభుత్వమువారీ మొత్తము నేనిమిత్తగ నెచ్చించవలసి వచ్చినదో ఎరుగ్రైతులకు చేయుచుంది, ఆ మొత్తము పూర్తిగ గ్రామఋణతీర్మానములకు వెచ్చింపబడునటుల జాగ్రత్త కెటిపద్ధతుల నవలంబించుదురో దెలుపలేదు. ప్రభుత్వమువారు ఉద్యోగుల జీతము త్గ్గించుటలో నవలంబించిన పద్ధతి బాగుగ నేయున్నది నెలకు రు 100 లకు తక్కువ జీతము వారికి తగ్గింపులేదు. ప్రభుత్వమువారిదత్సర్యాలన, ప్రభుత్వోద్యోగులకు నంచి చిరకాలమునన్నుంచి మూడు కొంతవరకు తగ్గించిరి గ్రామోద్యోగులు మొదలగు నన్న ఉద్యోగులకు చాల తిక్కువజీతము లొసగబడుచున్నవి. అల్పజీతములతో వారు కుటుంబపోషణ మొనర్చుకొనజాలక ఎన్నియో అవాంఛనీయములు పాట్లు పడవలసి వచ్చుచున్నది వీరిజీతములను హెచ్చింపవలెను. పెద్దఉద్యోగుల జీతములు తగ్గించుటతో బాటు చిన్నఉద్యోగుల జీతములు హెచ్చించి, న్యాయమును ప్రతిఫలమొసగుటగూడ అవసరము. ప్రభుత్వమువారిదీవిషయమును దృష్టియందుంచుకొనవలెను.

శాస్త్రిగారు, భూమిశిస్తు రిమిషనుకు కృతజ్ఞతను దెలిపి వానిని పరిశ్రమించుట చేయవలెనని గోరిరి. గ్రామప్రజలస్థితిని అభివృద్ధిపరచి గ్రామపునర్నిర్మాణమునకు పాటుబడుటకు "మిషనరీ" పట్టుదలతోడను, స్వార్థత్యాగముతోడను కృషి సల్పుటకు పెద్ద గ్రామసేవకబృందము నేర్పరచుటయవసర మనియు, ఇట్టిపని కాంగ్రెసు సంస్థ తమదేశమున మరేసంస్థయు సాధింపజాలదనియు, శాస్త్రిగారు నుడువుచు, కాంగ్రెసువారుల స్వార్థత్యాగమును, ప్రజాసేవాపరాయణతను ప్రశంసించిరి. గ్రామపునర్నిర్మాణమున కవసరమగు కార్యములనిర్వహించుటకు గాను, జిల్లాకు అయిదేసి మంది సేవను గ్రామసేవకుల వినియోగింపవలెననియు, వారికి తగు మాత్రముగ కుటుంబ పోషణమునకు కొంత వేతనము నేర్పరుపవలె ననియు, అవసరమగుచో, గ్రామ పునర్నిర్మాణ విషయములందును శిక్షణనుంది వచ్చుటకు వీరిని వార్ధాకు పంపవలెననియు, ఈ విధముగ కాంగ్రెసు మంత్రివర్గమువారు పూనుకొననిడి, గ్రామప్రజల స్థితి ఏమాత్రమును, అభివృద్ధి చెందదనియు నుడివిరి.

గ్రామములలో పంచాయితీల నేర్పరచి స్వరాజ్యాలతో సహా వానికి స్వపరిపాలనాధికారము మొసంబటకు గౌ. రెవిన్యూమంత్రిగారు గావించుచున్న సూచన తనబోటివారికి చాల సంతోషన గలిగించుచున్నదని శాస్త్రిగారు నుడివిరి. ఆ ప్రజల తిత్వము చాలవరకు మారనగాని, అట్టిమార్పు సాధ్యముగాదు. రెండు సంవత్సరములకైనను ప్రజల నంతకు పన్నుల నొప్పనే తిప్పనట్లు పన్నులవిధించుకొని తమకవసరములకు కావలసిన దానిని తీసుకొని మిగిలిన మొత్తమును ప్రభుత్వమునకొసగు నధికారమును గ్రామసులకొసంబ, క్షేమకరముగాదు.

శాస్త్రిగారింకను ప్రసంగించుచు, విద్యుచ్ఛక్తిని పరిశ్రమల కుపయోగించుకొనుటకు ప్రజలను ప్రోత్సహించవలెననియు, గృహపరిశ్రమల నభివృద్ధికొఱకు నుపయోగింపవలెననియు పల్కిరి ప్రభుత్వ విద్యావిధానమును గురించి శాస్త్రిగారు విమర్శించుచు హిందూస్థానీ భాషను నిర్బంధ పశనీయముగ నొనర్చు సూచనకు లొందరు దెలుపుచున్న ఆక్షేపణ నిరాధారమైన దనియు, అయినను, మంత్రిగారు, క్రమక్రమముగా ముందుకు వెళ్లుచు మంచిదిగాదని ఒక్కమారుగ హిందూస్థానీ నన్నిపాఠశాలలోను నిర్బంధపఠనీయ మొనర్పగూడదనియు పల్కిరి. ప్రస్తుతము 125 పాఠశాలలలోమాత్రమే హిందీని ప్రవేశపెట్టబడవలన, ప్రభుత్వమువారుగూడ మెల్లగ జాగ్రత్తగనే ముందుకు నడచుచున్నటుల భావింపవచ్చును. వార్ధావిద్యాపథకానికి సందర్భమునగూడ ఇట్టి స్థితినే అవలంబించి ముందుగ కొన్నిప్రాంతములలో మాత్రమీ విధానమును అమలు జరిపి, అందలి ఫలితములు పంత్రిపరిశీలనమగనుండుచో, ఇతర ప్రాంతములకు వర్తింపజేయవచ్చును. విద్యావిషయములందు చిరకాలమునగవచ్చుచున్న పద్ధతుల నొక్కమారుగ మార్చుట క్షేమకరము గాదు

శాస్త్రిగారు ముగించుచు, మహమ్మదీయ విద్యకు ఎంతసొమ్మైనను ఇచ్చించెదనని ప్రధానమంత్రిగారు అస్సెంబ్లీ సభలో నుడివినవాక్యము ఉత్సాహజనకములుగ నున్నవనిరి. విశాలమగు విద్యాభ్యాసమువలన మహమ్మదీయులలో పంతుచిత్తాభిప్రాయముల తొలగింపవచ్చునని వారి అభిప్రాయము. అది బాగుగనేయున్నది. కాని అట్టివిశాలమగువిద్యాసౌకర్యముల పొందుటకు ఇతర అల్పసంఖ్యాక సంఘములకేగాక, అధికసంఖ్యాకసంఘమునకు గూడ హక్కుగలదు. వారిని పేక్షించుటయు నిరాదరణమొనర్చుటయు న్యాయము గాదు. ఈ వత్సరపు ఆయవ్యయపట్టికయందు, విశ్వవిద్యాలయములకు కళాశాలకు, ఉన్నతవిద్యాసంస్థలకు గతవత్సరముకంటె ఒక్క రూప్యమునైన అధికముగ నొసగలేదు. ఉన్నతవిద్యాభివృద్ధికి ప్రధానమంత్రిగారు గన్నరచు అభిమానమును ఆచరణలో పెట్టువిధమదియే యైనయెడల చాలవిచారకరము (సశేషము)

సర్ కె. వి. రెడ్డిగారు

తిరువాత సర్ కూర్మావెంకటరెడ్డిగారు మాట్లాడుచు, కెప్టెను రీయిగారు ప్రతికూలపక్షము వారిపని ప్రతిఘటించుట అని చెప్పిరి. కాని ప్రతికూలపక్షమువారు కేవలము ప్రతిఘటించుటయే పనిగాపెట్టుకొనిరనియు, మంత్రులు చెప్పిన దానికి వ్యతిరేకముగ చెప్పవలసినదేమైన ఉన్నపుడే ప్రతిఘటించెదమనియు, ఒకవేళ తమ అభిప్రాయము పొరపాటుకావచ్చుననియు, అయినను ప్రతివిషయముపైను రెండుపక్షము వాదములను పరిశీలించవలయుననియు, అంగీకరించుటవలన ప్రతికూలపక్షమువారు చెప్పదానిని కేవలము విరోధభావముగ నెంచకూడదనియు, జాగ్రత్తగ పరిశీలించవలయుననియు చెప్పుచు విరమించిరి

బడ్జెటు

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు చెప్పినట్లు యీ బడ్జెటు సాధారణమైనది. దీనియందు ప్రశంసించవలసిన గొప్పతనము లేదు.

బీదలకు సహాయము

బీదలకు యీ బడ్జెటువలన కలుగు కొన్ని లాభములను నేను పంతోషించుచున్నాను. అందులకు ప్రధానిని అభినందించుచున్నాను గ్రామములకు నీటిపన్లయి ఎన్నో వాగ్దానాలు జరుగవలసియున్నది. ఇప్పటికు 15 లక్షలు యిందులకు ప్రత్యేకించబడుట బాగుగనే యున్నది.

మంత్రులందరును కలసి తమతమ శాఖలకు ఎక్కువధనమునకు పోట్లాడి, ఎక్కువగా ఉత్సాహమును చూపినట్లు లేదు. అయితే సమర్థుడను రాజగోపాలాచారిగారు మనరాష్ట్రమునకు ప్రధానియగుట మన అదృష్టము. వ్యక్తిగతముగా ఆయనయెడల గౌరవభావము కలదు. అభిప్రాయభేదములు ఉండవచ్చును, ఉండును.

1124 వేల రూపాయలను నిమ్నజాతుల ఉద్ధరణకును, పనుపులు మేతపుల్లరిలో పగమతిగ్గింపు మొదలగునవి చాల ప్రశంసనీయములు. పుల్లరిలో పగమునకు పగము తగ్గింపు, ప్రభుత్వ కార్యనిర్వాహకశాఖవారిపై రాజగోపాలాచారిగారు పొందిన విజయమని చెప్పెదను.

ప్రధానమంత్రి:— రాజ్యాంగవిధానము ప్రకారము, కార్యనిర్వాహకశాఖవారిపై వ్యాఖ్యానములను చేయరాదు.

సర్ కె. వి. రెడ్డి:— నేను అధికారములో నున్నపుడు ఎవరిని అల్లుచేయుటకు వీలు కలుగకుండ చేసితిని.

నేను ఎలెక్ట్రిసిటీశాఖామంత్రిగా నుండగా, ప్రస్తుతపు బడ్జెటునందు ప్రధాని సూచించిన స్కీములన్నిటికిని ప్లానులు యియించితిని. రాజగోపాలాచారిగారు, వాటన్నిటిని కొనసాగించుచున్నందుకు పంతోషించుచున్నాను.

ఈ బడ్జెటునందు కొంతి నిలుకడ లేర్పడినది. నిజమునకు, బడ్జెటునందు నిలుకడ తేలినదా లేదా అను విషయమును నేను ఎక్కువగా పరిశీలించు. ఖర్చుపెట్టు డబ్బును ఉపయోగకరముగా ఖర్చుపెట్టవలయును. ఈ బడ్జెటునందు ఆవిషయమున లోపములేదు. ఈ బడ్జెటుపరియోగ ఆదాయవ్యయ లక్షణములను చూపుచున్నది.

పెన్షనులను తగ్గించి ముందుగా చెల్లించగా వచ్చు ఆదాయములమూలధనములోనుండి చెల్లింపబడుట యుక్తముగాదనియు, రెవిన్యూనుండియే చెల్లింపవలయుననియు నేను ముదివరకే వాదించితిని. గత సంవత్సరపు బడ్జెటులో అట్లుచేయబడినది. ఈ సంవత్సరపు బడ్జెటునందు ఆ తప్పు సవరింపబడినది. మరల రాబోవు బడ్జెటునందు యీ తప్పనే చేయుట గన్పడుచున్నది. ఇదిమాత్రము తప్పే. పింఛనులను రెవిన్యూ క్రిందనే లెక్క చూడవలయును.

క్రొత్త పన్నులు

క్రొత్తపన్నులంటే భయపడే వాళ్లలో నేను ఒకడనుగాను. పన్నులు చెల్లించువారి శక్తిని, వారి యోగ్యతను బట్టి క్రొత్తపన్నులను వేయుట సమంజసమే. క్రొత్తపన్నులను వేయుటలో ప్రభుత్వమువారు ఆరెండు విషయములను జాగ్రత్తగా గమనింపవలసిన అవసరము కలదు. వ్యవసాయదారులు, క్రొత్తరిజస్ట్రేషను పన్నులు భరించలేరు.

కాంగ్రెసంటె తృప్తిలేదు

ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వముపై తృప్తిని పొందలేదు. ఎన్నికలు ఏమయుములో ఎన్నో ఆశలు చూపబడినవి. ఏవేవో పనులను చేసెదమని ఆశ చూపిరి. కాని ఆ వాగ్దానములలో ఒకటియును నెరవేర్పబడలేదు. ప్రస్తుతము కాంగ్రెసువారు, ప్రజలకు చూపిన కొన్ని సౌకర్యములు నాలుగైదేండ్లనుంచి వున్నవి. గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు చెప్పినట్లు, నేను మంత్రిపుమంతి వర్గమువారు చేయదలచినదానికిని, కాంగ్రెసు ప్రభుత్వమువారు చేసిన దానికిని ఎంతో వ్యత్యాసము ఉన్నది. భూమిశిస్తు తగ్గింపు విషయమై మేము

అని ఎర్ కె. వి. రెడ్డిగారు ఏమో చెప్పబోవుచుండగా జరగడానికి ఆలోచింపబడి నిర్ణయమునకు రాని పనులను యిప్పుడు చెప్పలకు వీలులేదని ప్రధానమంత్రిగారు ఆక్షేపణను తెచ్చిరి.

పగ కె. వి.—జూలై 17 వ తేదీన జరిగిన కాబినెటు సమావేశములో—

ప్రధానమంత్రి:— నిశ్చయము జరుగని విషయములు.

సర్ కె. వి. రెడ్డిగారు:— కాబినెటు సమావేశములో నిశ్చయము జరిగినది కాని వాటిని ప్రకటించలేదు.

అధ్యక్షుడు:— ప్రకటించని విషయములను గురించి మాట్లాడకూడదు.

సర్ కె. వి. రెడ్డిగారు:— మీ నిర్ణయమునకు బద్ధుడను.

భూమిశిస్తును గురించి మాట్లాడుచు, భూమిశిస్తు శాశ్వతముగా తగ్గించవలయునుగాని లేదో కొంత తగ్గింపు సంవత్సరము తరువాత పదవత్సరము జరుగుటలో ప్రజలకు ఏవిధమగు సౌఖ్యమును కలుగజాలదు అయితే ప్రజలందరును తమకు ఏదో మేలు జరిగిందనుకొనుచున్నారు.

కె. మాధవమీనన్ గారు:— వారికి మీకన్న ఎక్కువ తెలుసును.

సర్ కె. వి. రెడ్డిగారు:— అవును.

ఋణవిరామము

సర్ కె.వి. రెడ్డిగారు:— ఋణపరిహారమును గురించి యిట్లుప్రస్తావించిరి.

"ఋణపరిహార చట్టమును అంగీకరించుటలో జిల్లాప్రతినిధి శాలలు పనుచేయుచుని వారలు వచ్చుచున్నవి అట్లు జరిగినచో నేను చాల పంతోషించెదను ఆచట్టము కలదని వాడించిన వారు నేనొకడను.

అధ్యక్షులు:— ఇది బడ్జెటునకు సంబంధించినది కాదు.

సర్ కె. వి. రెడ్డిగారు:— సంబంధిస్తుంది బడ్జెటువలన ఏమో ఎక్కువ సంక్షేమకరణలు కలుగబోవులేదని చెప్పవచ్చును, ప్రభుత్వమువారు చేసినదానిలో నష్టములకలుగునవి వున్నచో దానినిగురించి చెప్పవచ్చును.

జీతములతగ్గింపు

మన దేశములోని అధికారులవారి సామర్థ్యమునకును, మంచినడతకును ప్రసిద్ధి పొందియుండిరి. జీతములయందు తగ్గింపుజరిగినచో, వారు యిచ్చినపరకువలెనే పనిచేయుదురా? జీతములక్రింద ప్రభుత్వమువారు పెట్టు కోట్లకొలది రూపాయిలలో, జీతములతగ్గింపువలనవచ్చు 40 వేల రూపాయిల లాభము ఏవాటిది? మనరాష్ట్రమునందలి ఉద్యోగులందరును క్రొత్తనేర్పులు మీద జీతములను తీసుకొనువారి అనుకూలు 30 సంవత్సరములుపట్టును. ముప్పయి సంవత్సరములలో ఎన్నియోమార్పులు జరుగవచ్చును.

మద్యనిషేధము

మద్యపాననిషేధ కార్యక్రమములవలన కలుగు లాభములు, దానివలననేకలు మనస్తులను పూర్వజాలదు నేలంలో మద్యనిషేధం జయప్రదంగా సాగుతోందని జరిగేప్రకటనలకు నేను ఒప్పుకొనను. మద్యపాననిషేధము పరిగా సాగుటలేదని చెప్పడానికి సిదర్శనాలు వున్నాయి.

1936-37 సంవత్సరములో, అనగా త్రాగబోతులకు బహిరంగముగ త్రాగడానికి కావలసినన్ని అంగట్లు వున్నప్పుడు 453 దొంగసారా కేసులు జరిగినవి. ఇవి అంగట్లులేని యీ రోజులలో దొంగసారా కాపు ఎంతో ఎక్కువగా ఉండునో ఆలోచించవచ్చును అలాజరగకుండ ఎవరేనా చెప్పిన, వారన్న యోగ్యుడయినవాడని ఒప్పుకొనునేమో!

నేలంలోజరిగిన మద్యనిషేధ పల్లె రాష్ట్రము ఎక్సయిజు ఆదాయములో 12 లక్షల లోటు కలగవలసినది. కాని, యీసంవత్సరపు ఎక్సయిజు ఆదాయమును చూచిన, 15లక్షల 28 వేల అధికాదాయము వచ్చినదని తెలియుచున్నది. దీని అర్థ

(8 వ పేజీ చూడుడు)

సంపూర్ణ స్వాతంత్ర్యప్రమాణము ప్రభుభక్తిప్రమాణము అసంబద్ధములు కావా ?

(*)

సైనిక వ్యయము గూర్చి ఢిల్లీ అసెంబ్లీ సభ్యులతో సంప్రదింపవలదా ?

భారతదేశంలో సామ్యవాదగ్రంథ నిషేధము

(:)

కామన్సుసభలో కాంగ్రెసుతీర్మానములపై చర్చ

లండను, మార్చి 7:—

ఇండియాలో సైనికవ్యయమును సమంజసము చేయుటకు ఇండియాగవర్నమెంటువారు ప్రవర్తించవలసిన పద్ధతిని మార్చుచేసి ఢిల్లీ అసెంబ్లీ సభ్యుల సమ్మతిని పోట్లు గైకొనబడునట్లుగా ఏర్పాటు చేయకూడదా? అనిలాగరుగారు కామన్సులో ప్రశ్నించిరి. అందుకు స్టాన్లీగారిట్లు ప్రత్యుత్తర మొసంగిరి.

సైనికవ్యయమునకు సంబంధించిన మొత్తములనుగూర్చి చర్చించుటకు ఆసెంబ్లీసభ్యులకు అవకాశములు కలవు. ఇండియాప్రభుత్వముయొక్క సైనికశాఖా వ్యయభూయిష్ఠరిపోర్టునిగూర్చి కూడవారు చర్చింపవచ్చును కనుక యీవిషయమై మొత్తమార్పులను చేయవలసినదిగా ఇండియా గవర్నమెంటుకు ఇండియా కార్యదర్శి తెలియజేయవలసిన అగత్యములేదు.

సంపూర్ణ స్వాతంత్ర్యప్రమాణము: ప్రభుభక్తిప్రమాణము

కామన్సుసభలో స్టాన్‌లీగారిని పర్ ఆర్థి డువాక్సుగారు కడిగిండిరీతిగా ప్రశ్నించిరి.

గతసంవత్సరము కాంగ్రెసు ప్రతినిధులు ఢిల్లీలో సమావేశమై సంపూర్ణస్వాతంత్ర్యమును సంపాదించుటకే తాము బద్ధకంకణులమై యున్నామని ప్రమాణము చేయుండిరి అట్టి ప్రమాణమునే ఒకరు మైసూరులో చేయగా మయిసూరుప్రభుత్వమువారు వారిని శిక్షించిరి. ప్రభుభక్తి ప్రమాణము చేయువారు సంపూర్ణస్వాతంత్ర్య ప్రమాణము నెట్లుచేయగలరు ? కనుక అట్టి సంపూర్ణస్వాతంత్ర్య ప్రమాణముచేసినవారిని రాష్ట్రీయప్రభుత్వములుకూడ శిక్షింపవలదా ? వైస్రాయ్ స్టాన్‌లీగారిట్లు ప్రత్యుత్తర మొసంగిరి:— మైసూరు గవర్నమెంటువారి చర్యలకు వారే పర్యవసాతంత్రులు. ఇండియాగవర్నమెంటుమాత్రము ఏవైన శాసనములను ఉల్లంఘించినవారినే దండించును. మయిసూరులో శిక్షింపబడినవారు సంపూర్ణస్వాతంత్ర్య ప్రమాణము చేసినందుకు శిక్షింపబడలేదు.

ప్రభుత్వపు టుత్తరవును ఉల్లంఘించినందుకై శిక్షింపబడెను.

ఫెడరేషను విధానమును కాంగ్రెసు నిరాకరించెనుగదా ?

భామను విలియమ్సుగారు అడిగినప్రశ్నకు స్టాన్లీగారు యీ క్రిందిరీతిగా ప్రత్యుత్తర మొసంగిరి:—

ఫెడరేషను విధానమును కాంగ్రెసు మహాసభ పూర్తిగా ఖండించినది. కాని హిందూమహాసభయును, ముస్లిమ్‌లీగు మహాసభయును ఫెడరేషను విధానమును వెంటనే అమలుపరచవలసినదిగా కోరుచు తీర్మానములు చేసినవి. ఆ తీర్మానముల నకళ్లు ఇండియా కార్యదర్శియగు జెట్లాండుగారికి పంపబడెను.

విలియమ్సుగారు:— కాంగ్రెసు తీర్మానమునకు అనుకూలురసంఖ్య యెంతయో తెలియజేయగలరా ?

స్టాన్లీగారు:— ఆ ప్రశ్నకు జవాబుచెప్పుటకు వ్యవధికావలెను.

సామ్యవాద గ్రంథనిషేధము

విలియమ్సుగారి ప్రశ్న:— జాన్ స్పారో గారు రచించిన "సామ్యవాదసిద్ధాంతము, అనుష్ఠానము" అను గ్రంథమును బర్మాలో నిషేధించుట మానివేసిరి కాని ఇండియా గవర్నమెంటు ఇంకను నిషేధించుచున్నది కారణమేమి?

స్టాన్లీగారి జవాబు:— 9-10-32 తేదీ నాటి ఇండియా గవర్నమెంటుయొక్క ఉత్తరువును బట్టి సామ్యవాద గ్రంథములు నిషేధింపబడెను. ఇండియాగవర్నమెంటు వారి తీర్మానము బట్టి బర్మాగవర్నమెంటు వ్యవహరింప నక్కరలేదు. కాబట్టి యీవిషయములో ఇండియా గవర్నమెంటుకు జెట్లాండు ప్రభువు (ఇండియా కార్యదర్శి) ఉత్తరువులను జారీచేయజాలరు.

ప్రశ్న:— బర్మా గవర్నమెంటు వారొక నిర్ణయమును, ఇండియా గవర్నమెంటువారు మరొక నిర్ణయమును చేయుట ఎట్లు పొసగును?

జవాబు:— ఇండియా గవర్నమెంటువారు తమకు తామే స్వతంత్రులు. బర్మా గవర్నమెంటు మాత్రం తమ యిష్టానుసారము తాము కార్య మొనరించుటకు స్వతంత్రులు. (యూ. పి.)

జపాను సేనలు పూచౌక్రమించెను

హోకు జపాను వశమయ్యెను

టోకియో, మార్చి 7:—

షాన్సీపరగణాలకు వైరృతిదిశను టాటంగు పూచౌ రైల్వేలైను కబళస్టేషను అగు పూచౌను జపానుసేన యొకటి ఆక్రమించెను. షాన్సీ పరగణాకు వాయవ్య దిశనున్న యెల్లోనదిమీద పూచౌకు 75 మయిళ్లు ఎడమనున్న హోకుమనుగూడా జపానుసేనలు ఆక్రమించెను. (రూటరు)

రుమేనియారాణి

విడాకులచర్య రద్దుచేయుటకై ప్రయత్నము

బుకారెస్టు, మార్చి 7:—

రుమేనియారాజు కెరాలుగారు తనభార్య హెలెనా రాకుమారికు విడాకులనిచ్చిరి. ఈ విడాకులచర్యను రద్దుచేసి మరల వీరిరి రుమేని

కెరాలు రాజుగారు

యాకు తీసుకొనివచ్చి రాజిస్థానమునం దుంచి రాజును రాణిని మరలచేర్చవలయునని కొంతమంది ప్రముఖులు ప్రయత్నించుచున్నారు. యువరాజు మైకేలుగారు తనతల్లిదండ్రులను చేర్చుటకయి గట్టిప్రయత్నములు జరుపుచున్నారని తెలియుచున్నది. (రూటరు)

బ్రిటనులో నిరుద్యోగుల సంఖ్య తగ్గుట

లండను, మార్చి 7:—

ఫిబ్రవరి 14 వ తేదితో అంతమొందిన వారమున గ్రేటుబ్రిటనులో నిరుద్యోగుల సంఖ్య 1810421 కనుండెనని అధికారులు ప్రకటించుచున్నారు. కడచిన వారమున నిరుద్యోగులసంఖ్య 17186 తగ్గినది. కాని కడచినసంవత్సరపు లెక్కలుచూచిన నిరుద్యోగులసంఖ్య అధికమైనది

హాలిపుడులో నరదలవల్ల నష్టము

హాలిపుడ్, మార్చి 7:—

హాలిపుడు ప్రక్కగనున్న లాస్ ఓంజెలోనది పొంగుటవల్ల కొన్నిగంటల కాలములో ఎన్నియో భవనములు ధ్వంసమైనవి. ఈవరదవల్ల దక్షిణకాలిఫోర్నియా జిల్లాలో 1 కోటిపౌనులు నష్టమేర్పడినదని అంచనావేయబడినది వీటిమధ్య చిక్కుకొనియున్నవారికి విమానములనుండి ఆహారము లనాహారపదార్థములు పడవేయుచున్నారు (రూటరు)

బర్లిను, మార్చి 7:—

జేసుసంఘము పోటీచేసిన పెన్నిసు అలుగారు అను జాన్ క్రాంగారు ప్రపంచవ్యాప్తముగా నిర్చి ఇటీవలనే బర్లిను చేరిరి అల్లేలప్రదర్శనమునకై పోలీసువారి రక్షణని నిర్బంధమునం దుంచిన ఒక వార్త వచ్చినది. (రూటరు)

స్టేటు కౌన్సిలు

ఇంగ్లండుతో వర్తకపు టొడంబడిక

"శాసనసభ సమ్మతించినదే స్థిరపరచవలెను"

మోతీలాల్‌గారి తీర్మాన మామోదము

ఢిల్లీ, మార్చి 7:—

"ఇంగ్లండుతో క్రొత్త ఒడంబడిక కుదరే పర్యంతం ఒటావాఒడంబడిక అమలులో నుండునని ప్రభుత్వమువారు శాసించినారు. క్రొత్త ఒడంబడికవిషయంలో ఇండియా రక్షణ అనధికారసలహాదారులు తెలుపు మతములను ఇంగ్లండు అంగీకరించకపోతే ఆటవా ఒడంబడికను రద్దు చేయవలెను". అనే అభిప్రాయం గల తీర్మానాన్ని హౌన్సేర్ ఇమాంగారు ప్రతిపాదించిరి.

ఆటవా ఒడంబడికను రద్దుచేసినట్లు ఈ క్షణంలోనే ప్రభుత్వం వారు తెలియచేస్తూ నోటీసు ఇవ్వవలెననీ, భారతశాసనసభ అమోదిస్తేగాని క్రొత్త ఒడంబడికను స్థిరపరుచుకొనరాదనీ, తెలుపు తీర్మానాన్ని, ఇమాంగారి తీర్మానానికి బదులు మోతీలాల్‌గారు ప్రతిపాదించిరి. మోతీలాల్‌గారి తీర్మానము ఓడిపోయెను ఇమాంగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొనిరి.

ఆటవా ఒడంబడికి రద్దు ఫాల అవసరం-

తీర్మానాలపై జరిగిన చర్చలో ఇమాంగారు మోతీలాల్‌గారు, హృదయనాథకుంజ్రూగారు భారతశాసనసభ పట్టని ఏకగ్రీవంగాచెప్పి వంటనే అంతమొందించవలసినదనికోరిన ఆటవా ఒడంబడికను ఇంగ్లండుతో క్రొత్త ఒడంబడిక కుదరేటంతవరకు ఆమలులో నుండునట్లు చేసిన ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించిరి.

క్రొత్త ఒడంబడికకోసం ఎన్నాళ్లు సంప్రతింపులు జరిపి ఎంత ఆలస్యంచేసినా తమకు లాభకరమైన ఆటవా ఒడంబడిక అమలులో ఉంటుందిగదా అనే ధైర్యంతో ఇండియా తెలిపే మతములను ఒకపాశాన ఇంగ్లండు అంగీకరించక తంటాలు పెట్టుచున్నది. ఆటవా ఒడంబడికను విడదీయ అంతించెసి తరువాత క్రొత్తఒడంబడికకో సంప్రతింపులు ప్రారంభించియుంటే, ఆటవా ఒడంబడిక ప్రకారం ఉండిన తక్కు సుంకముల సౌకర్యములు పోయినవే అనే అనుద్రాతోనూ పల్లీవాటిని క్రొత్త ఒడంబడికరూపాన సంపాదించవలెనే వేగిర పాటుతోనూ సమయంలో క్రొత్త ఒడంబడికను ఇంగ్లండు కుదుర్చుకొనుయుండెడిది". అని ఇమాంగారు వెల్లడించిరి.

పాత్రోగారు రెండు తీర్మానాలనూ ఎదిరిస్తూమాట్లాడిరి.

ప్రభుత్వ సమాధానము

"భారతశాసనసభ అనుమతి నేగాని ఒడంబడికను స్థిరపరుచుకోము అని ఖరారుగా ప్రభుత్వం వారు వాగ్దానం చెయ్యడానికి ఇది సమయం కాదు. శాసనసభాభిప్రాయాన్ని సంప్రతింపుల సమయంలో వీలైనంతవరకు పాటిస్తాము అని మాత్రం చెప్పగలరు. ఇండియాతరఫున సంప్రతింపులు జరుపుచున్న అనధికార సలహాదారులలో సభవారికి నమ్మకమున్నదన్న సంగతి ఇమాంగారి తీర్మానం మూలమున విశద మవుతున్నది ఇక ఇండియా తరఫున సంప్రతింపులు జరుపుచున్న ప్రభుత్వ ప్రతినిధి జనరల్లుగా రెండు భారతదేశ పక్షపాతియూ ఎంతగా భారతదేశపు మేలు వాంఛించువారో అన్నది అందరకూ తెలిసిన విషయమే. కష్టమూసుకుని వారు పంతికము పెట్టరు. అట్లాంటి అప్పుడు మీ కింత ఆందోళన ఎందుకు?" అనే ధోరణలో తాత్కాలిక వర్తకపక్షములైన సర్ యాకూబ్‌గారు ప్రభుత్వముతరఫున బదులు చెప్పిరి. ఇంగ్లండుతో వర్తకపు టొడంబడిక జరుపుకొనుట కిప్పుడు సంప్రతింపులు జరుపు చున్న దేశాలలో కెల్ల ఒక్క ఇండియాకే ప్రభుత్వప్రతినిధి గాకుండా వేరే అనధికారప్రతినిధులుకూడా ఉన్నారని గొప్ప చెప్పుకొనిరి.

ఇతరవిషయములపై చర్చ

కట్టిపెట్టుట లను తెలివారికి ఆ సిసంక్రమణ విషయములో ముస్లిము చట్టాన్నే వర్తింప చెయ్యవలెనన్న బిల్లును, సంస్థానాలకు గాని ఇండియాలోని విదేశీయుల ప్రాంతాలకు గాని బ్రిటిషు ఇండియా వాసులు పోయి బాల్యవివాహాలను చెయ్యడానికి వీలులేకుండ చేసే శారదాచట్ట సవరణ బిల్లును, భారతశాసనసభ ఆమోదించినరీతి నే డు స్టేటు కౌన్సిలు ఆమోదించెను. ఈ రెండవ బిల్లుకు అనుకూలంగానూ ప్రతికూలంగానూ వోటుచెయ్యకుండ ముస్లింసభ్యులు తటస్థులుగా నుండిరి. "అనుకూలంగా వోటుచెయ్యకుండా ఉండటానికి కారణం ముస్లిములకు ముస్లించట్టాన్ని వర్తింప చెయ్యకుండ, ఇతరులతోపాటు తమకు ఏకనట్టాన్ని ఈ బిల్లు వర్తింపచేస్తున్నది గనుక. ప్రతికూలంగా వోటుచెయ్యకపోవడానికి కారణం బాల్యవివాహాలు చెయ్యకూడదని తమముస్లిం చట్టంలోగూడా ఉన్నదిగనుక బిల్లుసిద్ధాంతానికి తమకు ప్రాతికూల్యం లేనుగనుక" అని ముస్లిం సభ్యులైన పయ్యుప్ పాషా రు వివరించిరి.

భారతశాసనసభలో నెగ్గిన మరియొక అధికార బిల్లును ఇమాంగారు ప్రతిపాదించిరి. ఇది ముస్లింవివాహముల రద్దుకు సంబంధించిన బిలు. ఇతరమతాలలో చేరుంటల్లు ముస్లిం స్త్రీ, ముస్లిముతో చేసుకొన్న వివాహాన్ని రద్దుచేసుకోడానికి పోలీసువారి రక్షణని నిర్బంధమునం దుంచిన ఒక వార్త వచ్చినది. (రూటరు)

విమాన ప్రమాదము

ముగ్గురు ప్రయాణీకుల దుర్మరణము

దాటియాసంస్థానమున తటస్థించినది

క్రొత్తఢిల్లీ, మార్చి 7:—

ఘోరమైన విమానప్రమాదము తటస్థించినదని దాటియా సంస్థానము నుండి సమాచారం తెలిసినది. దాటియా దివాన్ తెలిపిన అంశములను బట్టి పాశ్చాత్య దేశములకు వెళ్లుచున్న "యైరు ఫ్రాన్సు" విమానము పలువురు ప్రయాణీకులతో పాటు నాశనమైందని తెలియుచున్నది. నేటి మధ్యాహ్నము 3 గంటలకు ఈ ప్రమాదము దాటియా అతిథిగృహము సమీపమున సంభవించినది. దివాన్ వెంటనే ఆ ప్రాంతమునకు వెళ్లిరి. కాని ప్రయాణీకులను రక్షించుటకు వీలు కాలేదు. యంత్రము పూర్తిగా చెడినది. ప్రయాణీకుల పంఖ్యగాని, సుర్తుగాని తెలుసుకొనుటకు వీలులేకుండెను

విచారింపగా "యైర్ ఫ్రాన్సు" విమానము నేటి ఉదయము 7-15 గంటలకు మస్కటు ఫ్రాన్సు దేశీయులతో బయలుదేరి దనియు, ప్రయాణీకులలో ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ గలరనియు తెలిసినది.

నిష్పాటుకొనెను

గ్వాలియరు, మార్చి 7:—

దాటియా సంస్థానము సమీపమున విపరీతమైన విమాన ప్రమాదము తటస్థించిన దని సమాచారము చేరినది. విమానములోని ప్రయాణీకుల శరీరములు గుర్తించుటకు వీలులేనంతగా కాలిపోయెను. విమానముపై ఉండగానే నిష్పాటుకొనెను మందుకు పెట్రోలుతో లాగున క్రిందపడెను. కాలిపోయిన విమానములో కన్పించిన కాగితమును బట్టి విమానము ఫ్రాన్సు దేశమునకు చెందిన దని తెలియుచున్నది.

మధ్యాహ్నము 3 గంటలకు విమానము గ్వాలియరు వైపునుండి వచ్చినదని దాటియానుండి సమాచారము వచ్చెను. విచారింపగా నేటి ఉదయము గ్వాలియరునుండి రెండు విమానములు బయలుదేరినవని తెలిసినది ఒకటి తాతాకంపెనీకి చెందినది. ఈ విమానము బొంబాయికి వెళ్లెను. ఇందు వైమానికు డొక్కడు మాత్రమేగలడు. రెండవ విమానము పైలటుకు చెందినది. ఈవిమానము కాన్పూరు వెళ్లుచున్నది. ఇందు ఇద్దరుండిరి "యైర్ ఫ్రాన్సు"కు చెందిన విమానము గ్వాలియరునుండి బయలుదేరలేదు.

వివరములు

కలకత్తా, మార్చి 7:—

దాటియా సంస్థానములో తటస్థించిన విమాన ప్రమాదమునుగూర్చి విచారింపగా "యైర్ ఫ్రాన్సు" విమానము నేటి ఉదయము డమడం విమానాశ్రమమునుండి బయలుదేరినదనియు, ఇందు మస్కటు ఫ్రాన్సుదేశీయులు గలరనియు, వీరిలో ఒక స్త్రీ గలదనియు, పంపరు పారిస్ వెళ్లుచుండిరనియు తెలిసినది ఈ విమానము మధ్యాహ్నము 11-15 గంటలకు అలహాబాదు చేరవలసినది. కరాచీనుండి సాయంకాలము 4.30 గంటలకు జోడ్పూరు చేరవలెను. విమానమున వైమానికుడు రాబిన్సుగారు ఒకరు ఇద్దరుగలరు. జోడ్పూరు, అలహాబాదుల మధ్య తుపానుగాలి ఎక్కువగానున్నందున ప్రమాదము తటస్థించెనని తలంచుచున్నారు.

ఇంజనీర్ల విచారణ

కరాచీ, మార్చి 8:—

స్థానిక యైర్ ఫ్రాను ఆఫీసులో అడుగగా ప్రమాదము తటస్థించినప్రాంతమునకు ఇద్దరు ఇంజనీర్లను పంపవలసినదని ప్రధాన కార్యాలయమునుండి హెచ్చరిక చేయబడినదని తెలిసినది. ఆదివారము లోపుగా విచారణ పూర్తియగును.

జోడ్పూరులో ఉన్న ఇంజనీరు అప్పటికప్పుడే ప్రమాదము తటస్థించిన ప్రాంతమునకు బయలుదేరి వెళ్లెను. బొంబాయినుండి వేరొక ఇంజనీరు రేపు బయలుదేరును. విమానముల డైరెక్టరు గూడ ఇన్‌స్పెక్టరును పంపియుండిరి

అధికార రీత్యా వివరములు

క్రొత్తఢిల్లీ, మార్చి 8:—

దాటియా సంస్థానమున నిన్న ప్రమాదమునకు లోనైన విమానములోని వారందరు చనిపోయిరనియే అధికారరీత్యా తెలియుచున్నది.

సివిలు విమానముల శాఖ ఇన్‌స్పెక్టరు డి. యం. లాంగుఫోర్డుగారు విచారణ పలుపుటకు గాను నేటి ఉదయము దాటియా సంస్థానము చేరిరి.

ప్రమాదమునకు కొంచెము ముందుగానే "ప్లారుబోర్డు" వలన ప్రయాణమునకు అటంకము ఏర్పడుచున్నదని ప్రయాణికుడు "పైలెటు" సమాచారము తెలిపియుండెనని తెలియుచున్నది క్రిందికి దిగవలెనని ప్రయత్నించుచుండగా ప్రమాదము తటస్థించినది.

(ఆ. ప్రె. స్పెషలు)

వీలు తిరుండచెయ్యకు ఈబ్లుయు క్రొత్తదేశాలలో ఒకటి

ఈట్టు పెంగాలు ఏయి వ్యోలైనులో ఉన్న అగాచాఅనే చోటిపై ఫక్కా మెకానిసంతో మన్నమున్న ఒక్కటినుకు రైలు వేయవలెనే తీర్మానాన్ని కుమారశంకరరాయిగారు ప్రతిపాదించిరి.

ఆర్థికరాయలుచల్లు ఆప్రయత్నం మానికోరా మని ప్రభుత్వంవారు తెలిపినమీదట తీర్మానాన్ని ఉపసంహరించుకొనిరి. (ఆ. ప్రె)

ప్రైమరీ సెకండరీ పాఠశాలలలో విద్య

హోమోపతి వైద్యము

మద్రాసు కౌన్సిలులో ప్రశ్నోత్తరములు

మదరాసు, మార్చి 8:—

చెన్నరాష్ట్ర చట్టనిర్మాణసభ (కౌన్సిలు) నేడు మధ్యాహ్నము 11 గంటలకు తిరిగి సమావేశమైనపుడు, రై. ఆ. వి. శ్రీనివాసశాస్త్రి, సర్ కె. వి. రెడ్డినాయుడుగార్లు మొదలగువారు 1938-39 ఆయవ్యయపట్టికను విమర్శించుచు ప్రసంగముల గావించిరి.

ప్రైమరీ సెకండరీ పాఠశాలలలో విద్య

గౌ విద్యాంగమంత్రిగారు జె. ఎ. సాల్డానాగారి ప్రశ్నలకు సమాధాన మొసగుచు, ప్రాథమిక పాఠశాలన్నిటి యందును లోపరు అప్పరు సెకండరీ పాఠశాలలందును గూడ విద్యార్థులకు నారి స్వభావమయంగే, విద్య కొనసాగవలెనని నిబంధనలయందు విధింపబడెనని పల్నాడు, దక్షిణకన్నడ జిల్లాలో కొంకణి, మలయాళ కన్నడ భాషలు గలవు. తమ పాఠశాలలలో ఏ భాషలో విద్య నొసగవలసినదనియు నిర్ణయించుకొను అధికారము పాఠశాలాధికారులకొ గబడెను. దక్షిణ కన్నడజిల్లా ప్రజలనుండి, పాఠశాలలలో దేశభాషా పఠనసౌకర్యముల గురించి కొన్ని విజ్ఞప్తులు వచ్చెను ప్రభుత్వమువారు వాని నాలోచించుచున్నారు

హోమోపతి వైద్యము

గౌ. రాజన్‌గారు (వైద్యశాఖ మంత్రి) సాల్డానాగారి ప్రశ్నకు సమాధాన మొసగుచు, ప్రభుత్వ వైద్యపాఠశాలలలో హోమోపతి వైద్యమును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వమువారుద్దేశింపలేదనిరి. కాని హోమోపతి వైద్యశాలల నేర్పవలసికొనుటకు స్థానికసంస్థ లధికార మొసగబడెనని తెలిపిరి.

కృష్ణ డెల్టా కాల్వలు

కె. పి. మల్లికార్జునుడుగారు, యిట్లు ప్రశ్నించిరి:—

కృష్ణ డెల్టాలో తూర్పుపిలజువంటు ప్రస్తుతమున్న కాల్వలపద్ధతి రిమోడలింగునురించి రయితులవద్దనుండి ఫిర్యాదు లేమి యువచ్చినవా? వాయిబ్బందులు తొలగించుటకు ఏమిచర్య దీసికొనదలచిరి?

(2) ఏలూరు కెనాలు బెజవాడ ఆనికట్టునకు కొద్దిమైళ్లు ఎగువనుండి ప్రారంభించునట్లు చేయుమనుచు లేమయినగలవా? దానిగూర్చి ఏమయిన పని జరుపుచున్నారా?

జవాబు:— (1) ఫిర్యాదులువచ్చినవి. ఎగ్జిక్యుటివు ఇంజనీరు స్వయంగాపోయి ఫిర్యాదులగూర్చి విచారించి చర్యదీసికొని, ఏమిచర్యదీసికొనో ప్రభుత్వమునకు తెలుపవలసినదిగా కోరబడెను.

(2) దీనిగూర్చి ప్రభుత్వమువారి కేమియు తెలియదు ఇరిగేషను చీఫ్ ఇంజనీరునికోరి

రేడియో ఆదాయవ్యయం

సరిహద్దుజాతులకిచ్చిన అలవెన్సులు

స్టేటుకౌన్సిలులో ప్రశ్నోత్తరములు

ఢిల్లీ, మార్చి 7:—

"వ్యక్తులు రేడియోసెటు పెట్టుకోడానికి ఇచ్చిన లైసెన్సులమీద లైసెన్సు ఫీజుగా 407700 రూపాయలు 1936-37 లో వచ్చెనని, 1937-38 లో పెట్టబడివ్యయంక్రింద 1046500 రూపాయలు, రేడియోలో పాడినవారికి డబ్బు యివ్వడంక్రింద 429045 రూపాయలు ఖర్చయ్యెననీ రహీంతులా చినాయ్‌గారికి ప్రభుత్వం తరఫున యు. పి. రాయిగారు సమాధానం చెప్పిరి. 31-12-37 తేదికి లైసెన్సు పొందిన వ్యక్తుల సంఖ్య 50160 అని చెప్పిరి.

సరిహద్దుజాతులకు అలవెన్సులు

సరిహద్దు జాతులకు అలవెన్సులక్రింద 638197 రూపాయలు 1936-37 లోను, 610964 రూపాయలు 1935-36 లోను, 738152 రూపాయలు, 1934-35 లోను ప్రభుత్వంవారిచ్చినట్లు జగదీశప్రసాద్‌గారు మోతీలాల్‌గారికి బదులుచెప్పిరి.

నిక్కెల్ అర్థణా

నిక్కెల్ అర్థణాబిళ్లలు మళ్లీ వస్తున్నవి అంటున్నారు. నిజమేనా అని అడుగగా ప్రభుత్వంవారి కాలోద్దేశం ఉన్నదని నిర్వహణగారు తెలిపుచూ నాణెపాలెలకన్న వీటి తయారీకు తక్కువ ఖర్చుట్టుటవ గనుక వాణ్యాయుల తయారు ఖర్చు ఇందువల్ల తగ్గగలదని వివరించిరి.

వార్తకపు ఏజెంట్లు

మొంబాసాలో ఒక భారతీయ వర్తకకమిషనరును ఇండియా తిరిగిన ఇరువురి నియమించినట్లును, అలెగ్జాండ్రియాలో గూడ అట్టి వర్తకప్రతినిధి యమిని ఎడం కూర్చి కొనిస్తున్నట్లు ఏ మహమ్మద్ నాకూబ్‌గారు ఒక ప్రశ్నకు జవాబు చెప్పిరి. (ఆ. ప్రె. స్పె.)

మదరాసు రైతు ఋణశాసనం

భారతశాసన నిబంధనల చర్చ

(ఒక విశేషము)

న్యూఢిల్లీ, మార్చి 8:—

1935 భారత ప్రభుత్వశాసనమున కొన్ని విషయముల శాసించుటలో రాష్ట్రీయ శాసనసభలకును కేంద్ర శాసనసభలకును వ్యత్యాసకల్పింపబడినది. ఆ విషయముల రాష్ట్రీయులందు శాసనము చేయవలెనా అందు కేంద్రప్రభుత్వ చట్టనిబంధనలకు ప్రతిరోధము ను నిబంధనలేమైన యున్నయెడల, కేంద్రప్రభుత్వచట్టమే స్థిరమగునని యు, అందుకు సంబంధించి సంతోషకరమగు రాష్ట్రీయశాసనము పరిరక్షకమనియు భారత ప్రభుత్వచట్టము 107 సెక్షనులో గలదు.

అటుల కాకరాష్ట్రీయ శాసనసభలు చేసిన చట్టము గవర్నరు జెనరలు యే నిబంధనలైన ప్రతిరోధకములగ నుండునాయని యాలోచించుటలో ఆ శాసనమువలన రాష్ట్రమునందును భారతదేశమంతటను యెట్టి ఫలితము లుండునో యోచించవలసియుండును. అటుల చేయుటలో భారతదేశమున నాచరణలోగల చట్టములు అంతను ఒకే విధముగ నాచరణలో నుండుట కెట్టి భంగమును కలుగకుండ చూడవలెను.

మద్రాసు ఋణవిముక్తి శాసనము మద్రాసులో రెండు శాసనసభలలో సంగీకరింపబడినది. అయినను అందలి నిబంధనలు పౌనఃపున్యత్వములకు కొన్నింటికి భంగము కలుగజేయుచున్నవి. రాష్ట్రీ, కేంద్రశాసనసభలకు శాసనాధికారము గల విషయములందు కొన్ని కలవు.

గవర్నరుగారు గవర్నరు జెనరలు విచారణకు రిజర్వు చేసియుండిన తప్ప ఆ రాష్ట్రీయము నందిపుచున్న శాసనము నిబంధనల స్థానే యీ శాసనము భారతప్రభుత్వ చట్టము 107 సెక్షనుక్రింద ఆచరణలోనికి రాలేదు.

గవర్నరు జెనరలుగారి అంగీకారము పొందిన పిమ్మటనే యీ మద్రాసుశాసనము ఆచరణలోనికి రాగలదు.

కాబట్టి యిప్పుడు తేలు విషయమేమనగా, ఋణవిముక్తి శాసనమందున్న కొన్ని నిబంధనల విషయమున యే న్యాయసూత్రములు వర్తించునవియే. చట్టప్రకారము వైదల్పికటుల రిజర్వుచేసుకొనియుండవలయును. దానిమీదనే మద్రాసు శాసనము ఆధారపడియుండును.

బరంపురం డిటెన్యూ క్యాంపు

మూసివేసిరి

కలకత్తా, మార్చి 7:—

బరంపురం డిటెన్యూ క్యాంపును మూసివేసిరని తెలియుచున్నది. ఇందు 40 మంది గలరు. వీరిలో కొందరిని విడుదలచేసిరి. మరికొందరిని విడుదలచేసి మందుగా అధికారుల అనుమతి లేని గ్రామమునుండి లేక గృహమునుండి జిల్లాపలకు రాబడ్డని హెచ్చరిక గావించిరి. (ఆ. ప్రె. స్పె.)

సం॥ రా॥ లో ప్రభుత్వవ్యయమును తగ్గించుట

మనసబుకోర్టులో గంటకు బదులు సీనాదేకు డబ్బా

గంటను కొనుటకు జడ్జి అనుమతించక పోవుట

అలహాబాదు, మార్చి 4:—

సంయుక్తరాష్ట్రములలో నొకజిల్లాలో ఒక డిస్ట్రిక్టుమునసబు తన కొరకుగంట (రాలిబెలు) కావలెనని జడ్జి వ్రాసెను. దొరతనమువారు ప్రభుత్వవ్యయములు సన్నిటిని తగ్గించుచున్నారను కారణమున జడ్జి అనుమతినివ్వలేదు. ఎంగువలన మునసబుకోర్టులో మనసబు ప్రయత్నించుటయు ఎంగట వొకపెద్దసీనాదేకుడబ్బాను కట్టించెను. దానిపైని పాలంసు పులుసు మిత్యయము అని పెద్దఅక్షరములతో వ్రాయించెను. ఆ డబ్బా మీద తుపాకిబట్టి పిలవకగానే తమవద్దకు రావలసని బంట్రోతులకు తెలియజేసెను. వీరిలాగు ఉపదేశకర్తతో కొట్టుకొనిరాబోలు.

(ఆ. ప్రె)

ఆంగ్ల సైనికబల విజృంభణము

ప్రధానమంత్రి ఉపన్యాసం

పార్లమెంటు సభలో చర్చ

వైమానికబలమునకు నౌకాబలమునకు పోలిక లేదు

లండను, మార్చి 7:—

బ్రిటిష్ సైనికబల విజృంభణవిధానమును వివరించు శ్వేతపత్రమునుగూర్చి పార్లమెంటుసభలో బ్రిటిష్ ప్రధానమంత్రి యిట్లు చెప్పెను:—

ఈ సైనికబల విజృంభణ ప్రణాళికను యీ సభవారు ఆమోదింపవలెనని కోరుచున్నాను.

అన్నిచోటులవారును ఆయుధ పునర్నిర్మాణము సాగించుచున్నప్పుడు మనము మిన్నకయుండుటకు వీలులేదు. సర్ థామస్ ఇన్‌స్కిప్ గారిని బ్రిటిష్ మంత్రివర్గములో నొకమంత్రిగా నియమింపవలెనని సంకల్పించితిమి. ఆపని నెరవేరినది. సైనిక వ్యూహములకు చేయవలసిన ఏర్పాట్లన్నియును ఇప్పుడు చాలాదివ్యముగా నిర్ణయింపబడినవి.

యూరోపుఖండములోని యితర రాజ్యాలవారి వైమానికదళములలో ముమ్మరముగా యుద్ధరంగములో నిలువగల అగ్రగణ్యవిమానశ్రేణికి సమానమైన సామర్థ్యముగల విమానశ్రేణి బ్రిటిషువారికి కలదా యని కొందరు ప్రశ్నించుచున్నారు కాని, అట్టి అగ్రగణ్యవిమానశ్రేణి యున్నంతిమాత్రమున ప్రయోజనము లేదు. శత్రువులవిమానములదాడి నుండి తప్పించుకొనుటకు వీలయిన ప్రతిక్రియలు కట్టుదిట్టము చేయబడియుండవలెను. కావలసిన ముడిసరకులు నిల్వచేయబడవలెను. విమానములను నడిపించేవారు స్థైర్యస్థయిర్యములు కలవారై యుండవలెను. యుద్ధనావలు సముద్రములో పోరాడినట్లుగా విమానములు ఆకాశములో ఒకతావున నిలుకడగా నిలువబడి పోరాడవు. కాబట్టి అగ్రగణ్యవిమానశ్రేణియొక్క ప్రాశస్త్యమునుబట్టి మన వైమానికబలమును నిర్ణయించుకొనుటకు వీలులేదు. కాబట్టి మన బలమునకు ఆధారభూతములైన యితరసాధనసంపత్తినికూడ మనము లెక్కచూచుకోవలెను.

అయితే, బ్రిటిష్ సైనికబలవిజృంభణము విషయములో బ్రిటిష్ ప్రభుత్వముయొక్క సంకల్పోద్దేశములెట్టివని మీరడుగుదురు. మన సైనికబలవిజృంభణము త్రివిధోద్దేశమును రక్షించుకొనుటకై యున్నవి. తొలివ యుద్దేశమేమనగా, మనకు ఇతరదేశములనుండి ముడిసరకులు అనేకములరావలసియున్నది గనుక మన సముద్రమార్గములను, రాకపోకలకు సంబంధించిన రవాణాలకు రహదారిమార్గములను రక్షించుకొనవలెను.

ఇదిగాక, బ్రిటిష్‌వారికి యితరప్రాంతములలో నున్న రాజ్యములన్నింటిని, యుద్ధనావలదాడి నుండియును, విమానములదాడినుండియు రక్షించుకొనవలెను. ప్రపంచములోని పశ్చిమప్రాంతములందు మనము యుద్ధనౌకాశ్రయములను ఏర్పాటు చేయుచున్నాము పెక్కుప్రాంతములందు బ్రిటిష్‌పటాలములను నిల్వయుంచుచున్నాము యుద్ధము సంభవించినప్పుడు ఆయుధపట్టులైన ప్రదేశములకు వెంటనే పటాలములు యుద్ధనావలు రాగల్గియుండవలెను. అటటికి మరికొన్ని పటాలములు చేర గల్గుటకు వీలుగానుండవలెను. మనము స్వదేశమందు అదేయులై యున్నయెడ, ఖండాంతరములందు మనకు కొన్ని నష్టములు కలిగినను ఆనష్టములకు అటుపిమ్మట పరిహారములను కలుగజేయవచ్చును.

ఇదియుంగాక బ్రిటిష్‌వారికి మిత్రులైన యితర దేశాలవారికిని మనము తగినంత సమర్థులై తోడ్పడవలసి యున్నది. అందుకొరకు గూడ మన సైనికబలము విజృంభింపవలసి యున్నది. పై చెప్పిన యీ ఉద్దేశ సంకల్పములతో వైమానిక రాకపోకలకు ఏర్పాట్లు చేయుచున్నాము.

ఇదివరలో అనుకొనిన 150 కోట్ల పౌనుల ఖర్చు చాలదు. ఎంతమొత్తము సరిగా కావలసి యుండునో త్వరలోనే నిర్ణయింపబడును.

మనము శాంతిసంస్థాపన కావలెననియే కోరుచున్నాము. కాని అట్టి శాంతికొరకై దాసోహమ్మనిదాసో లొగ్గరాదు. ఎంతటి నష్టమునకైనను ఒప్పుకొని అడిగినదెల్ల యివ్వజాలము. అదియునుగాక, మనము పాలించెడి ప్రజలను రక్షింపవలసిన బాధ్యతమనయందున్నది. గనుక మనకోటికంతకును మనము బాధ్యులమై యున్నాము. ధర్మసంస్థాపనము చేయవలసియున్నాము. ప్రపంచశాంతి సంస్థాపనవిషయములో మనకు సంబంధములేదని మనము జోక్యములేకుండ ఉండజాలము.

నానాజాతిసమితియెడల నాకు అందరికంటెను ఎక్కువ అభిమానము కలదు. జాతిసమితి నేడు కుంటువడి యున్నది.

ఇప్పుడు ఇంగ్లాండు నిర్మించుచున్న అపారమైన ఆయుధసామగ్రి పరికరములవల్ల త్రివిధదేశముయొక్క బలము భయంకరముగా నుండగలదు.

ఇట్టి భీకరమైన బ్రిటిష్ సైనికబలమువల్ల ప్రపంచమంతయును బుద్ధిగలిగి విశేషముగా ప్రవర్తించగలదు.

జాతిసమితిద్వారా శాంతిసంరక్షణ జరుగవలెను

కార్మికపక్షమునకు ప్రధాన లీడరైన స్మిత్ గారు ఆయుధనిర్మాణమునకై బ్రిటిష్‌వారింటికి ద్రవ్యమును పెచ్చించి పనిచేయుచు బ్రిటిషు గౌరవప్రతిష్ఠలు నిలుపుకొనిన విదేశాంగ వ్యవహారధోరణికి ప్రతికూలముగానున్నదనియు, ఎన్నికలకాలమందుచేసిన ప్రతిజ్ఞలకు ఆయుధనిర్మాణ సంకల్పము వ్యతిరేకముగానున్నదనియు, ప్రపంచశాంతికొరకు వివిధదేశాలవారు కలసిమెలసి నానాజాతిసమితిద్వారా కృషిచేయవలెననియు తీర్మానమును ప్రతిపాదించిరి అట్టిపద్ధతిని బ్రిటిషువారు అనుసరించియెడల కార్మికపక్షము ప్రభుత్వమునకు తోడ్పడగలదని చెప్పెను.

ఆర్చిబాల్డు సింక్లెరుగారు:—ఇట్టి ఆయుధ నిర్మాణములో మన బ్రిటిషువర్తకులే సామర్థ్యములోను సంఖ్యాప్రమాణములోను ఇతరదేశాలన్నింటికంటె తప్పక మిన్నగా నుండగలరని మీరు ద్వారా మొదటనుండియున్నది.

విన్‌స్టను చర్చిలుగారు

ఇంగ్లాండును ఫ్రాన్సును తమ సైనికబలములనుకలిపి పనిచేసినయెడల ప్రపంచములో ఎవరును ఎదిరించి యుద్ధమునకు రాజాలరు. ప్రపంచములో యుద్ధము సంభవించుననే భయము ఉండెనే ఉండెను. అని విన్‌స్టను చర్చిలు రు చెప్పిరి.

లండను, మార్చి 7:—

కార్మికపక్షము ప్రతిపాదించిన ఏవరుతీర్మానము ఓడిపోయెను. అనుకూలురు 134 ప్రతికూలురు 351. ప్రధానమంత్రి చెంబర్లేనుగారు బ్రిటిషు సైనికవిధానమును ఆమోదించుచు ప్రతిపాదించిన ప్రధానతీర్మానము ఆమోదింపబడెను. అనుకూలురు 847. ప్రతికూలురు 133.

ఆర్లీగారి యుపన్యాసము

ఈసభలో చాలమంది జాతిసమితినే ఆశ్రయించవలెననియు మరొకయుద్ధమునకు దారితీసి ఆయుధనిర్మాణము కూడదనియు వాదించుచున్నారు. అట్టివారికి ప్రధానమంత్రి యుపన్యాసము కించిత్తుగా నుండగలదు. మనమిప్పుడు వివిధరాజ్యాలతో మైత్రి సంపాదింప యత్నించుచున్నాము.

సర్ థామసు ఇన్‌స్కిప్పు

చర్చనుముగించుచు సర్ థామస్ ఇన్‌స్కిప్పు గారిట్లు చెప్పిరి:— ఈ సైనిక విజృంభణవిధానము ప్రతివారి ముందు విమర్శింపబడుచునే యున్నది. మనపటాలములన్నియును పూర్తిగ సరాయుధులై పేటిముగా ఆయుత్తము చేయబడినవి. 1938 వ॥ మార్చి మాసాంతమునకు 1750 మందటి తిరగతి విమానములు మనవి ఉండగలవు అది అతి వేగముగ పోగలవు. ఉత్తమతరగతిలోనివి. వెలూనులతో పదివిమానవాహకములు లండనునగరములో కటుదిట్టము చేయబడినవి. (రూటరు)

పంజాబు ఆదాయవ్యయపట్టిక

ఎసెంబ్లీలో సమ్మెబొట్లు

రాజకీయ ఖైదీల విడుదల చేయునందుకు అసమ్మతి

లాహోరు, మార్చి 7:—

భూమిపన్నును తగ్గించుట యత్యవసరమై యుండనట్లు చేయుటను తప్పించుకొను నుద్దేశ్యముతో ప్రభుత్వము వారు వ్యయసాయదార్ల స్థితి చాల బాగుగా నున్నదని వర్ణించుచుండిరని బడ్జెటు చర్చ సమయమున ప్రభుత్వ ప్రతిపక్ష నాయకుడగు డా॥ గోపీచందు భార్గవగారు చెప్పిరి. విశ్వవిద్యాలయోపాధ్యక్ష పదవిని విరోధియనికిచ్చినందులకు ఆయన తప్పుపట్టెను. విశ్వవిద్యాలయోపాధ్యక్షుని ప్రభుత్వము వారు నియమించియుండ లేదనియు, అట్లు నియమించు నధికారము ప్రభుత్వమునకు లేదని విద్యామంత్రి చెప్పెను రాజకీయఖైదీల విడుదల విషయమున ప్రభుత్వము వారవలంబించుచున్న పద్ధతిని డా॥ గోపీచందు గారు తీవ్రముగా విమర్శించిరి. రాష్ట్రీయ స్వపరిపాలనము ప్రారంభమై నప్పటినుండియు పంజాబు ప్రభుత్వ పరిపాలనావిధానమునందు మార్పేమియు జరిగియుండ లేదని ఆయన చెప్పెను.

చౌదరీ కర్తారుసింగుగారు

రాష్ట్రీయ స్వపరిపాలనము స్థాపింపబడి నప్పటికి రాజకీయ ఖైదీల విషయమై ప్రభుత్వ పద్ధతి మారలేదనియు, ఖైదీలను చూచుటకొని సందర్శనములలో పూర్వము కంటె అధ్వాన్నముగా నుండెననియు చౌదరీ కర్తారు సింగుగారు చెప్పిరి.

సర్దారు హరిసింగుగారు

11 కోట్ల ఆదాయములో 2 కోట్లు ప్రభుత్వమువారు ఆమోదింప వీలులేని వ్యయమని కాంగ్రెసు పక్షనేత సర్దారు హరిసింగుగారు చెప్పిరి. ఇండియా ఆక్టు నందలి 298 క్లాజుకు పంజాబు ప్రభుత్వమువారు అసమ్మతి తెలిపినా లేదా, ఆక్టును సవరింపవలెనని ప్రభుత్వమువారు కోరినా యని ఆయన యడిగెను. మంత్రులు, ఉద్యోగులు పుచ్చుకొనుచున్న విపరీత జీతములను ఆయన ఖండించి పోలీసుల పాలిసీని విమర్శించెను.

మాస్టరు కాబూల్‌సింగు

ఆదాయములో 100 కి 80 వంతులు రయితులనుండి వసూలగుచుండెనని యీ, అట్టిచో రయితులకు రెండువ్రాలలైనను కడుపునిండ అన్నము లభింపకపోయి ననియు మాస్టర్ కాబూల్‌సింగుగారు చెప్పిరి. మంత్రుల భవనములకు రెండు లక్షలు వ్యయపరుపదలచుటను ఆయన ఖండించెను.

సర్దార్ ప్రతాపసింగు

వీదలస్థితిని బాగుపరుచుట కేమియు చేయబడియుండ లేదని సర్దారు ప్రతాపసింగుగారు చెప్పిరి. సభ రేపటివరకు ఆపుచేయబడెను. (అ. ప్రె.)

ఫెడరేషను ప్రతిఘటన

"సత్యాగ్రహమునైన అవలంబించెదము"

సుభాషచంద్రునిప్రకటన

నాగపూరులో పత్రికలవారితో సంభాషణలు

అసెంబ్లీభవనమునకు వెళ్లుట

నాగపూరు, మార్చి 7:—

బోసుగారు నేడు మధ్యాహ్నము లెజిస్లేటివు అసెంబ్లీభవనమునకు వెళ్లిరి. పుడు అసెంబ్లీ సభ జరుగుచుండెను. బోసుగారు విఖ్యాతి ప్రేక్షకుల గాలరీలో ఒకగంటసేపు కూర్చుండిరి. బోసుగారు రాగానే అసెంబ్లీ సభ్యులను కాంగ్రెసువారు బల్లలమీద కొట్టుచు అమ సంతోషమును వెల్లడించిరి.

ఫెడరేషనును ప్రతిఘటించుట

తరువాత అసెంబ్లీగదిలో పత్రికలవారందరును చేరిరి. వారి ప్రశ్నలకు బోసుగారు ప్రత్యుత్తరములనిచ్చిరి. "ఫెడరేషనును ప్రతిఘటించుటకు మొదట శాసనబద్ధముగానే కాంగ్రెసువారు ఆందోళనచేసెదరు. అందువలన ప్రయోజనము కలుగనిచో అహింసాత్మకముగా సత్యాగ్రహమును గూడ జరిపెదరు. దీనిని ప్రతిఘటించుటలో యితరపార్టీలవారు గూడ తమతో చేరవలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు" అని బోసుగారు నుడివిరి.

బెంగాలులో మిశ్రమమంత్రివర్గము

బెంగాలులోను, ఆసాములోను కాంగ్రెసువారును యితరులును కలసి మంత్రివర్గము నేర్పరుచుటకు ముందు యితర పార్టీలవారు కాంగ్రెసుపద్ధతికిని, కార్యక్రమమునకును అంగీకరించవలెను. కాంగ్రెసువారు ప్రజాభిప్రాయమును గుర్తించి పనిచేయుచుండవలెను. కేవలము కాంగ్రెసు మంత్రివర్గమున కుండునట్టి బలము మిశ్రమమంత్రివర్గముల కుండదు. బెంగాలులో కాంగ్రెసుపని బాగుగా జరుగుటకు తగిన పరిస్థితులను కలిగింపవలెను. మొక్క జరిగిన శాసనసభల ఎన్నికలలో కాంగ్రెసు సంఘమువారు నియమించిన అభ్యర్థులకు పోటీగా కాంగ్రెసువారిలోనే కొందరు నిలచిరి. అందులకు వారిపైని చర్య జరుపబడెను. అట్టివారినందరిని యిపుడు కాంగ్రెసులో చేర్చుకొనవలెను."

బోసుగారు మరల మెగాను వెళ్లుట

రేపు నేను కలకత్తాకు బయలుదేరునట్లివరకు నిశ్చయింపబడెను గాని ఆ యేర్పాటు రద్దుచేయబడెను. నేను మరల మెగాను వెళ్లి రేపు మధ్యాహ్నము మహాత్మునితో సంభాషించెదను. ఎల్లుండి నాగ్పూరునుండి కలకత్తాకు బయలుదేరెదను" అని బోసుగారు పత్రికలవారితో తెలిపిరి.

బోసుగారు బహిరంగసభలో నుపన్యసించుట

నేను సాయంకాల మిచట చిటనీసు పార్కులో బహిరంగసభ జరిగినది. సభకు 15000 మంది వచ్చిరి. సభలో మైక్రోఫోను అమర్చబడెను. అందువలన బోసుగారి ఉపన్యాసము అందరికిని బాగుగా వినపడినది. వేదికపై మంత్రులును యితర ప్రముఖులును కూర్చుండిరి. మ్యూనిసిపాలిటీవారును, హరిజన సంఘమువారును పన్నాపత్రములను సమర్పించిరి. నాగపూరునగర కాంగ్రెసుసంఘము అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ మున్నగు నానేకసంఘములవారు పుష్పమాలలను వేసిరి.

"గత 8 నెలలలోను ఇండియాలో చాల అభివృద్ధి కలిగినది. ఫెడరేషనును ప్రతిఘటించుటకు తప్పని పరిస్థితియెచో సత్యాగ్రహము గూడ జరుపబడును. స్వరాజ్యమేర్పడినదే గాని జేళ్లకు పంపి పీడింపకలుగదు. దీనిని బ్రిటిషువారు గుర్తింపకతప్పదు. కాంగ్రెసు ప్రజాపరిపాలనమువద్దతి పైనే పనిచేయుచున్నది. న్యాయమును సమానహక్కులను కలిగించుటకు కాంగ్రెసు దీక్షబూనియున్నది. ప్రభుత్వములో తమకు రావలసిన స్థానమును బడయుటకొరకైనను అల్పసంఖ్యాకసంఘములవారు కాంగ్రెసులో చేరవలెను కాంగ్రెసువారు కట్టుబాటులోను త్యాగముతోను పనిచేయవలెను. త్యాగముచేయుటకు ప్రజలందరును సంసిద్ధులుగా నున్నచో మనల సేవయను ప్రతిఘటింపశాలరు స్వరాజ్యముకొరకు భారతీయులెట్టి త్యాగమునైన జేసెదరని బ్రిటిషువారు బాగుగా గ్రహింపగలిగినచో వెంటనే స్వరాజ్య మేర్పడును. మరల సత్యాగ్రహమును జరుప నక్కర లేకుండనే స్వరాజ్యము రాగలదు.

ఏడు రాష్ట్రములలో కాంగ్రెసు మంత్రులు బాగుగా పనిచేయుచున్నారు గాని అందువలన కాంగ్రెసు బలము తగ్గనని వారు తలచునెడల వెంటనే రాజీనామాలు నిచ్చెదరు.

ఈ సారి మరల సత్యాగ్రహమును జరుపవలసి వచ్చునెడల బ్రిటిషిండియాలోను సంస్థానములలోను గూడ సత్యాగ్రహము జరుగును అల్పసంఖ్యాక సంఘములవారికి కాంగ్రెసువారు నమ్మకమును కలిగించి వారు కాంగ్రెసులో చేరునట్లు ప్రోత్సాహపరుపవలెను. స్వరాజ్యము వచ్చినదే గాని నిరుద్యోగసమస్యయును దారిద్ర్యమును తొలగవు. ఇంగ్లాండు ఈజిప్టు దేశములవారు స్వాతంత్ర్యమును బడయగలిగిరి. మనము గూడ దానిని బడయవలెను" అని బోసుగారనిరి.

ప్రధానమంత్రి వందనములను తెలుపుటతో సభ ముగిసినది. (అ. ప్రె.)

అమెరికా కోరిన రెండు ద్వీపములు

బ్రిటిషువారు అమెరికారు యిచ్చెదరా?

వాషింగటను, మార్చి 6:—

కాలిఫోర్నియానుండి న్యూజిలాండుకు పోవు విమానమార్గమునమీద పసిఫిక్కు మహాసముద్రములోనున్న ఫీనిక్సుద్వీప సమూహాయములో చేరిన కాంటన్, ఎండెర్బరీ అను రెండు ద్వీపములు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు తమకు చెందవలెనని కోరుచున్నారు. అచట విమానాశ్రయము నేర్పరచుకొనెదరట. ఫీనిక్సు ద్వీపసమూహము బ్రిటిషువారికి చెందినదైయున్నది. కాని ఆద్వీపసమూహములో చేరిన కాంటన్, ఎండెర్బరీ అను ద్వీపములు రెండును మాత్రము మొట్టమొదట అమెరికావారిచే కనుగొనబడిన వగుటచేత అవి అమెరికా ప్రభుత్వమునకే చెందినవని అమెరికాప్రభుత్వ అధ్యక్షులగు రూజువెల్టుగారు వాదించుచున్నారు. ఆ రెండు ద్వీపములను తమకు వశపరచవలెను. బ్రిటిషుప్రభుత్వముతో రాయబారములను సాగించుచున్నారు. పసిఫిక్కుమహాసముద్రములో మరికొన్ని యితరరాజ్యాలవారికిని బ్రిటిషువారికిని ప్రస్తుతము అధీనమయియున్న మరికొన్ని యితర దీవులనుగూర్చి కూడ రూజువెల్టుగారు రాయబారములను జరుపగలరు.

అంటార్కిటికు సముద్రప్రాంతభూభాగములను కూడ మొట్టమొదట అమెరికనులే కనుగొనిరి గనుక అవికూడ అమెరికావారికే చెందినవని రూజువెల్టుగారు వాదించుచున్నారు.

18-3-37 తేదిని బ్రిటిషువారు జారీచేసి యుండిన ఉత్తరువుప్రకారము పరిపాలనా సౌకర్యార్థము ఫీనిక్సు ద్వీపములు ఎలిబర్టు ఎల్లిసు ద్వీపమను వలసరాజ్యముతో అనుబంధింపబడెను. అమెరికా వారు కోరిన రెండు ద్వీపములను వారికిచ్చివేయుటకు ఆటంకము ఉండదు. అమెరికా ప్రభుత్వము ఇంగ్లాండు ప్రభుత్వముతో సంప్రదించుచున్నారు. ఈ సంప్రదింపులలో ఆస్ట్రేలియా ప్రభుత్వమున్ను న్యూజిలాండు ప్రభుత్వమున్ను పాల్గొనుచున్నది.

వి. మానములరహదారిని మిత్తమై ఈ ద్వీపములు తమకు కావలెనని అమెరికావారు కోరుచున్నారు. కనుక ఆ ద్వీపములందు అమెరికావారికిని బ్రిటిష్‌వారికిని సమానముగా విమానాశ్రయ సౌకర్యము లుండునట్లుగా రెండు ప్రభుత్వములును ఒడంబడిక చేసికొనగలవు

రూజువెల్టుగారు యీ రెండు ద్వీపములను యుద్ధ ప్రయోజనములకు కోరుట లేదనియు విమానముల రాకపోకల కొరకై కోరుచున్నారనియు ఇతర రాజ్యాలతో కూడ సంప్రదించిన పిమ్మటనే అమెరికావారికి ఆ ద్వీపములు ప్రత్యేకింపబడుట జరుగుననియు రూజువెల్టుగారు తెలియజేసిరి. (రూటరు.)

విద్రోహ యుద్ధనావ విధ్వంసము

ముంచబడిన నావ ఏది?

బండను, మార్చి 7:—

ముంచబడిన విద్రోహపక్షపు యుద్ధనావ "బెలీసిస్" అనునదియేయని స్పష్టముగా ప్రకటింపబడెను. నిన్న జరిగిన సమద్ర యుద్ధమునందు ఆనావ మునిగినప్పుడు బ్లాంచీ, బ్రిలియంట్ అను రెండు బ్రిటిష్ యుద్ధనావలు అచటకువెళ్లి మునిగిపోవుచున్న నావలోనివారిని కొందరిని రక్షించెను. నిన్న మధ్యాహ్నము 5 విమానములు పైనుండి బాంబులను వేసెను. ఆవిమానము లెవరివో తెలియలేదు. బాంబులవల్ల పైజెప్పిన బ్రిటిష్ యుద్ధనావలకు హానియేమియు కలుగలేదు.

జిబ్రాల్టరు, మార్చి 2:—

బ్లాంచీ, బ్రిలియంట్ అను రెండు యుద్ధనావలును జిబ్రాల్టరు రేవుకు చేరెను. పైనుండి బాంబులను ప్రయోగించిన విమానములపై ఆ యుద్ధనావలు తిరిగి ఫిరంగులను పేల్చలేదు. కారణమేమనగా పైనుండి ప్రయోగింపబడిన బాంబులు యుద్ధనావలకు చేరువగా పడలేదు.

బర్గో, మార్చి 7:—

విద్రోహపక్ష ప్రభుత్వమువారు "బెలీసిస్" అనబడు తమ యుద్ధనావ టార్పెడో ప్రయోగముచే ముంచివేయబడెనని ఒప్పుకొనిరి. ఆ యుద్ధనావలో మతణించినవారి గౌరవార్థముగా సంస్మరణ చేసిరి. ఆ యుద్ధనావ మునిగిపోవుచుండగా అందులో నున్నవారిని బ్రిటిష్ యుద్ధనావలు రక్షించినందుకై విద్రోహపక్ష ప్రభుత్వమువారు తమ కృతజ్ఞతా వందనములను బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలియజేసిరి.

కార్టజీనాపై బాంబులు

బార్సిలోనా, మార్చి 7:—

విద్రోహపక్షమువారి విమానములు కార్టజీనా మీద 4 పర్యాయములు బాంబులను నిన్న నౌకాయుద్ధము జరిగినప్పుడు ప్రయోగించెను. ఇందువల్ల ప్రభుత్వపక్షపు యుద్ధనావలకు నష్టమేమియు కలుగలేదు. (రూటరు)

బీహారులో కార్మికుల స్థితిగతులు

విచారణసంఘ మేర్పడుట

బాబు రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షత

పాట్నా, మార్చి 8:—

బీహారులో యంత్రశాలలు పొలములు మున్నగువాటిలో పనిచేయుచున్న కార్మికులు చేయవలసినపని, జీతము, ప్రాంతము మున్నగువాటిని గూర్చి విచారణచేసి నివేదికను పంపుటకు దొరతనమువారు బాబు రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతక్రింద నొక సంఘము నేర్పరచిరి. ఎం. పి. గంధి, ప్రొఫెసరు అబ్దులబారీ, జగతునారాయణలాలు, డాక్టరు ముఖర్జి, హెచ్. బి. చంద్ర, ప్రొఫెసరు ఎస్. కె. శరణుగార్లు సభ్యులు. శరణుగారు కార్యదర్శి. వీరిరితరులను చేర్చుకొనవచ్చును. (అ. ప్రె)

సుభాషచంద్రునికి సన్మానపత్రము

బొంబాయికార్పొరేషను ఇవ్వ నిశ్చయించుట

బొంబాయి, మార్చి 7:—

సుభాషచంద్రబోసుగారు యీసారి మరల బొంబాయివచ్చినపుడు బొంబాయిమ్యూనిసిపలు కార్పొరేషనువారు బోసుగారికి సన్మానపత్రము నియ్యవలెనను తీర్మానము నేడు జరిగిన కార్పొరేషను సభలో వోట్లుపుచ్చుకొనగా 27 మంది అనుకూలముగాను 7 గురు ప్రతికూలముగాను వోటుచేసిరి. తీర్మానము నెగ్గినది. (అ. ప్రె.)

ఇంగ్లండు ఇటలీ సంభాషణలు

రేపు సాయంకాలము ఆరంభమగును

రోము, మార్చి 7:—

ఆంగ్లో యిటాలియను సంభాషణలు రేపు సాయంకాలము రోమనగరమందలి విదేశాంగ కార్యాలయములో ప్రారంభమగును. బ్రిటిష్ రాయబారియగు పర్సీప్రభువున్ను, ఇటలీ విదేశాంగమంత్రియగు కియానోగారును మున్నుగుగా తమ సంభాషణలకు కార్యప్రణాళికను నిర్ణయించెదరు.

కియానోగారు ప్రస్తుతము పోలండునుండి వచ్చిన కర్నలు బెక్కుగారితో మాట్లాడుచున్నారు. ఇటలీ పార్లమెంటు సభకూడ త్వరలో నే జరుగనున్నది అందువల్ల కియానోగారు వెంటనే సంభాషణలను సాగింపజాలరు.

ఇటలీ పత్రికలు బ్రిటిష్‌వారిని ఖండించుచు వ్రాయుట మానినవి.

కర్నలు బెక్కుగారు నేడు మసుగోనిగారితోను కియానోగారితోను మాట్లాడిరి. 5 రాజ్యాలఒడంబడికలలో పోలండునుకూడ చేర్చవలెనను విషయమై మాట్లాడుచున్నట్లు తెలియున్నది. (రూటరు)

అమెరికా యుద్ధనావలు

మూడు క్రొత్తగా నిర్మింపబడును

వాషింగటను, మార్చి 6:—

అమెరికా ప్రభుత్వము మూడు పెద్దయుద్ధనావలను నిర్మింపవలెనని సంకల్పించినది. అమెరికా ప్రభుత్వాధ్యక్షుడు తెలియజేసిన యీసంకల్పమును క్రోడీకరించుచు నౌకాదళ విస్తారణబిల్లు ప్రతిపాదింపబడెను. ఆ బిల్లును విమర్శించుటకు కమిటీ నియమింపబడెను. ఆ కమిటీయొక్క నివేదిక ప్రకటింపబడినది. రూజువెల్టుగారి సంకల్పమును యీ కమిటీ ఆమోదించెను.

అమెరికా పశ్చిమసముద్రతీరము రక్షింపబడవలసియున్నది

పసిఫిక్కుసముద్రములో పోరాటము సంభవిస్తే అమెరికాతీరము అపాయస్థితిలో నుండగలదు. కనుక శత్రువు నెదిరించుటకై మన యుద్ధనౌకాబలము వృద్ధికావలెను శత్రువులు అమెరికాతీరమును సమీపించుచున్నయెడల ముందుగా వార్త తెలియజేయుగల విమానములు కూడ అవశ్యకము. ప్రస్తుతము నిర్మింపబడు యుద్ధనావలకు అత్యంతాధునిక యంత్రసాధనములన్నియును అమర్చబడును. ఎట్టి మారణప్రయోగములకైనను ఎదురు జవాబుచెప్పగలవై యుండగలవు.

దేశసంరక్షణకు విమానబలముకంటె నౌకాబలమే గొప్పదనుట నిస్సంశయము అని నివేదికలో వ్రాయబడెను. (రూటరు)

మదరాసు కౌన్సిలో బడ్జెటు చర్చ

(6 వ పేజీ తరువాయి)

మేమి? నేలంపక్కనో, ఆపక్కనో వున్న జిల్లాలలో త్రాగుడు ఎక్కువైనదన్నమాట

పైగా నల్లమందు వ్యాపారంకూడా అభివృద్ధి చెందింది. నల్లమందు త్రాగుడువలెనే అపాయకరమైనదనని ప్రధాని చెప్పగలరా" అనియు ఎర్రూర్మాగారు చెప్పి

సర్ మూర్మాగారు యింకను మాట్లాడుచున్నారు.

జిల్లాబోర్డుల అధికారములు

చాలవరకు తగ్గించబడును

మదరాసు, మార్చి 7:—

జిల్లా విద్యాసంఘము ఎత్తివేయదలచినియు, ఆ విషయము 13 వ తేదీన జరుగు కాంగ్రెసు శాసనసభ్యులపార్టీ సభలో చర్చింపబడుననియు తెలియయున్నది.

జిల్లాబోర్డుపాలనక్రిందనున్న ఎలిమెంటరీ పాఠశాలలను ప్రభుత్వమువారు తీసుకొనదలచి, వాటిని గూర్చి తగిన సమాచారము తెలుప జిల్లాబోర్డులను కోరియుండిరి.

పల్లెకు హెల్త్యూనియను ప్రకారము ప్రజారోగ్యము కాపాడు బాధ్యతను స్థానిక సంస్థలనుండి జిల్లా హెల్త్ఆఫీసరుకి మార్చి లోకలు ఫండు గ్రామ ఆస్పత్రులన్నింటిని ప్రభుత్వమునకు మార్చదలచినట్లు తెలియయున్నది.

రోడులుబోర్డునుగూడ ఒకటి ప్రభుత్వమువారు తలంచి రోడులను సరిగ నుంచు బాధ్యతి జిల్లాబోర్డుల దండి, మార్చెదరనియు తెలియయున్నది.

పార్లమెంటరీ కార్యదర్శులు

స్థానిక సంస్థ సభ్యులుగ నుండవచ్చును

మదరాసు, మార్చి 8:—

పార్లమెంటరీ కార్యదర్శులను, అసెంబ్లీ, కౌన్సిలు ఉపాధ్యక్షులను స్థానిక సంస్థలలో సభ్యులుగ నుండుటకు అనర్హులు కారని ప్రభుత్వము వారు నిశ్చయించినట్లు తెలియయున్నది. వారు సివిలుపర్వీసు సభ్యులుగారు, సివిలు ఉద్యోగములను చేయుటలేదు. కావున ఆక్షేపణలేదని ప్రభుత్వమువారి ఉద్దేశము.

మద్రాసుజిల్లా కాంగ్రెసుసంఘసభ

మద్రాసు, మార్చి 7.—

మద్రాసుజిల్లా కాంగ్రెసుసంఘసభ ఉపాధ్యక్షుడగు యస్. ఏ. పాషా మహ్మద్‌గారి అధ్యక్షతను నిన్న సాయంకాలము కాంగ్రెసు భవనము నజరిగెను. కీ. శే. నవాబ్ సి అబ్దుల్ హకీముగారి మరణమునకై విచారము సానుభూతి తెలుపుచూ తీర్మానము గావింపబడెను.

అసెంబ్లీయందు వందేమాతరంపాట ప్రార్థన గాపాడుట ఆపివేయుటను గూర్చి సంఘమువారు సంతృప్తిని తెలిపిరి.

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రములో వలె మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గమువారుకూడా రాజద్రోహ నెక్షనులు ప్రయోగించకుండునటుల తీర్మానించవలెనని కోరబడెను

మునిసిపలు ఎన్నికలసందర్భమున కాంగ్రెసుచే నామినేటు చేయబడిన అభ్యర్థులకు వ్యతిరేకముగా కొందరు కాంగ్రెసువాదులు ప్రచారము సాగించుచుండుటచే వానివిషయమున తమిళనాడు కమిటీవారు తగు చర్య గయికొనుట ఆవశ్యకమని యీసంఘమువారు కోరుటకు తీర్మానించిరి. రాబోవు కార్పొరేషను ఎన్నికల సందర్భమున ఏ విధముగ ప్రచారము సాగింపవలెనను విషయముకూడా నిర్ణయింపబడెను.

400 బొలురను పనిలో నుండి తొలగించుట

మదరాసు, మార్చి 7:—

బకింగుహామ్, కర్నాటికమిల్సులో 400 బొలురు స్పిన్నింగుడిపార్టుమెంటులో పని చేయుచున్నవారిని కంపెనీవారు పనిలోనుండి తొలగించిరి. ఆవిషయమును, పనివాండ్లకుగల యిబ్బందుల గూర్చియు కార్మికనాయకులు రామానుజంపిళ్లై, యస్. సురుస్వామి, జి. కృష్ణమూర్తి గార్లు నేడు గౌ॥ వి. వి. గిరి, కార్మికశాఖమంత్రిగారిని మాచి విన్నవించిరి. తీసివేసినబొలురస్తానే తురకబొలురను నియమించిరనియు, కంపెనీ యజమానులు అత్యాచారములు చేయుచున్నారనియు కార్మికుల తరపున తెలుపబడెను.

కడపటివార్తలు

చీరాల కాల్పుల విచారణ

జడ్జి స్థలము చూడబోవును

కంపెని ఉద్యోగుల సాక్ష్యము

(ప్రత్యేకవిలేఖరి)

బాపట్ల, మార్చి 8:—

పొగాకు కంపెనీ ఉద్యోగులు ముగ్గురు నేను దయము సాక్ష్యము చెల్పుచు, తమ కంపెనీలో అక్టోబరు మాసములో ప్రారంభమయి ఫిబ్రవరి 14 వరకు పెరిగిన తగవునుగూర్చి కంపెనీలో కార్మికులపరిస్థితులను గూర్చి సాక్ష్యము చెప్పిరి. బారిస్టరు చేవాగారు క్రాసుపరీక్ష చేయలేదు.

నిన్నను జడ్జీగారికి యీ నియమతరపువారికి లేఖ పోగారు పంపిన విన్నపములను గూర్చి చెల్పుచు జడ్జిగారు సాక్షులకు అనుమానము గాని భయముగాని కలుగుటకు అవకాశము లేని పద్ధతిని లంచ్ విచారించెదమని చెప్పిరి. ప్రభుత్వమువారు యీ విచారణ ఆలస్యమును పరిహరించు గాపున వాయిదా యివ్వలేమనిరి.

నేనుగారి కోర్కెపై జడ్జీగారు పోయి కాల్పులు జరిగిన స్థలము చూడ సంగీకరించిరి. బహుశః రేపు ఉదయము అచటకు వాయిదా. నేను సమ్యాన్నము పోలీసు సాక్షులు విచారింపబడుదురు.

దక్షిణాఫ్రికాలో విపరీత జాతి ద్వేషము

ఓటులేనందు వలన సభారతీయులు కలుగుచున్న యిబ్బందులు

సర్ రాజాలీగారి వర్ణనము

బొంబాయి, మార్చి 5:—

దక్షిణఆఫ్రికాలో గవర్నరు జనరలు ఏజంటు గానుండి భారతదేశమునకు నేడు తిరిగివచ్చిన సయ్యదు సర్ రాజాలీగారికి లేఖ వ్రాయుచు జనరల్ స్మట్సుగారి పట్లు చెప్పుచున్నారు:— ఈ దేశములో వివిధసంఘముల వారికిని అనుకూలభావ ముండునట్లు చేయుటకు మనము చేసిన ప్రయత్నములు మొత్తమునూడ నిరర్థకము కాకపోవని నా జీవిత పర్యంతము దక్షిణ ఆఫ్రికాయందలి అభివృద్ధిని తిలకించిన నాకు స్పష్టమగుచున్నది. నీనికిగల యిబ్బందులు ఆచరణలోనికి తొలగినవి. ఇకముందు ఈ యనుకూల భావము హెచ్చునని నేనాశించుచున్నాను. దక్షిణ ఆఫ్రికాలో జరుగుచున్న దేమయ బ్రిటిష్ సామాజాతిసమితిలో భాగస్వాములైన రెండు దేశములకనుగల అనుకూల భావమునకు విఘాతము కలిగింపకుండు గాక యని యాశించుచున్నాను.

బ్రిటిష్ సామ్రాజ్యమునందలి యితర భాగములయెడల దక్షిణ ఆఫ్రికానుగల సంబంధములను మేము స్పష్టము చేయగలిగితిమి సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యము, అంతర్జాతీయ ప్రతిపత్తి సమకూరుటకు ప్రయత్నించుచున్నాము. ఓర్పు బలమన ఫలితములు బాగుగా కలిగినవి. మావలె భారతదేశముగూడ ముఖ్యముగా భారతదేశమునందలి యుపకులు జాతీయ స్వాతంత్ర్య సంపాధ యత్నమున నిమగ్నులై యున్నారు. ఇదివరకే భారతదేశమునందు చాల అభివృద్ధి కలిగినది. చాల గొప్ప జనాభా గల దేశమునకు ఫెడరల్ స్కీము యేర్పరచు ప్రయత్నము పూర్తియగుచున్నది. ఈ గొప్పప్రయత్నమునందు అమూల్య మగు అనుభవము యిప్పుడు భారతీయులకు కలుగుచున్నది. ఒకరికొకరకు సాయపడుట యందును. నియమనిగ్రహములు నేర్చుకొనుట యందును భారతీయులకు అనుభవము కలుగుచున్నది. రాబోవు కష్టకాలములో నిది భారతీయుల కెంతయు సహకారిగా నుండగలదు.

మీరు గాంధిగారిని కలసికొనునపుడు ఆయన ఆయురారోగ్యములు కోరుచున్నట్లై వారికి తెలుపవలెను. భారతదేశముయొక్క పునర్నిర్మాణమునకును, ముఖ్యముగా సాంఘికాభివృద్ధికై ఆయనచేసిన ప్రయత్నములు చాల గొప్పవియు, ఫలప్రదమైనవిగా నున్నవి. మన కరములలో నెవ్వరు చేయనంతపనిని గాంధిగారు చేసియున్నారు. (అ. ప్రె.)

కూలి ప్రమాణ నిర్ణయము

ఆహమ్మదు మిల్లు యజమానులకు పనివారికి రాజీ

అహమ్మదాబాదు, మార్చి 6:—

రెండు సంవత్సరములు దీర్ఘచర్చలు జరిగిన తరువాత బట్టల మిల్లు పనివారి కూలి ప్రమాణముల విషయమై మిల్లు యజమానుల సంఘమువారికిని, పనివారికిని రాజీ కుదిరినది.

ఇందువిషయమై రాజీ జరుగవలసిన అవశ్యకతను సర్దారు వల్లభాయ్‌పటేలుగారు మొన్న యిచ్చటికి వచ్చినప్పుడు తెలిపియుండెను. ఈ స్కీము 15 రోజులలో అమలు జరుపబడును. ఈ సంగతి మహాత్ముడికి, సర్దారుకు తెలియజేయబడెను. (యు. ప్రె.)

మధ్యరాష్ట్రములగవర్నరు ఇంగ్లండుకు బయలుదేరిరి

విద్యాశాఖమంత్రి వార్ధావచ్చిరి

వార్ధాగంజి, మార్చి 6:—

మధ్యరాష్ట్రముల గవర్నరు సర్ హోయిసు గోవుగారును ఆయనభార్యయును బొంబాయి నుండి నిన్న రాజపుటానా స్టీమరులో ఇంగ్లాండుకు బయలుదేరిరి.

మధ్యరాష్ట్రముల విద్యాశాఖమంత్రి పండిత రవిశంకరశుక్లగారు నేడుయిటికివచ్చి కారులో షెగానుపల్లిరి. విద్యావిధానములను గూర్చి మహాత్మునితో సంభాషించెదరు. (యు. ప్రె.)

కాశీలో ఇరుకును, ఉక్కుసంకరగించి పనిముట్లు చేయు కర్మాగారమునకు చెందిన పనివాండ్రు పికెటింగు చేయుచుండగా పనిలోనికి వెళ్లుచున్న వారిని అడ్డగించిన నేరమునకు ఈనెల 3వ తేదీనిన56 మందినిఅరెస్టుచేసిరి. అరెస్టయినవారిలో కాంగ్రెసు సోషలిస్టులు, హిందూ విశ్వవిద్యాలయము, కాశీ విద్యాపీఠము విద్యార్థులు, భోండ్రి సమ్మె పనివాండ్రు గలరు. పనివాండ్ర కోరికలు సమంజసముగా లేనందున కాంగ్రెసు కార్మిక సంఘమువారు సమ్మెపట్ల సానుభూతిని ప్రకటించుట మానివేసిరి.

విధులను ఉల్లంఘించువారిని మందలించవలెనే గాని, దండింపరాదు అని పోలీసు అధికారులకు ఉత్తరువు లొసంగబడెను.

నియూన్నా, మార్చి 5:—

ఫాసిస్టాంతఃపాతి అను పార్టీకిచెందిన యువజనసంఘము సభ చేయుచుండగా 20 మంది పశులోనికి వచ్చి చేతులు పైకెత్తండి అని కేకవేసిరి. ఇద్దరు ఆ ప్రకారం చేయలేదు. [illegible] (యు. ప్రె.)

సేవయేజీవితపరమావధిగా నుండవలెను

విద్యార్థులకు బెంగాల్ గవర్నరు హితవు

కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ

కలకత్తా, మార్చి 5:—

కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ నేడు ఉదయము సైన్సుకళాశాలయొక్క విశాలమగు ఆవరణలో జరిగెను. విద్యాభివృద్ధియందు శ్రద్ధగల పలువురు పెద్దలును, కలకత్తాదివాన్, బెంగాలు ప్రభుత్వము నందలి మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, బెంగాలీ కౌన్సిలు అధ్యక్షుడు మున్నగువారు పెక్కురు చభనలంకరించియుండిరి. 2 వేలమంది పట్టములను పొందిరి. వీరిలో నూర్గురు బాలికలుకలరు. పట్టములను, పతకములను విశ్వవిద్యాలయోపాధ్యక్షుడగు శ్యామప్రసాద ముఖర్జీగారు పంచిపెట్టిరి. ఆల్ ఇండియా రేడియోవారు బెంగాలీభాషలో కార్యక్రమసంగ్రహమును దూరశ్రవణయంత్రములద్వారా ప్రజలకు వినిపించిరి. ఉపాధ్యక్షునియొక్కయు, రవరెండు సి. ఎస్. ఆంధ్రూసు గారియొక్కయు ఉపన్యాసములైన తరువాత విశ్వవిద్యాలయాధ్యక్షుడగు బ్రాబోరన్ ప్రభువు చిన్న ఉపన్యాసము చేసి సభను సమాప్తపరిచిరి. సేవను తమ జీవిత పరమావధిగా చేసుకొనవలెనని గవర్నరు విద్యార్థులను కోరెను. తమకుండిన అవకాశములు చాలమంది లేకపోయెనని జ్ఞాపకముంచుకొని అట్టి యశేష జనసముదాయమునకు సేవ చేయవలసినదని ఆయన హెచ్చరించెను. తన ఉద్యోగకాలములో విశ్వవిద్యాలయము చాల అభివృద్ధి పొందుగాక-యని ఆయన కోరెను. (అ. ప్రె.)

హరిజనాభివృద్ధికై ఇందూరుమహారాజు గ్రాంటు

సంవత్సరమునకు 5 వేలరూపాయలు విరాళము

ఇందూరు, మార్చి 5—

హరిజనులవిషయమై ఇందూరు మహారాజాగారు గావించియుండిన ప్రకటనమునకు దోహదమొసంగుటకై ప్రతిసంవత్సరము 5 వేలరూపాయల గ్రాంటుతో హరిజననిధి యొకటి స్థాపింపబడునని నేడు మహారాజాగారు గావించిన ప్రకటన యొకటి తెలుపుచున్నది. హరిజనుల స్థితి అభివృద్ధిపరచుటకు పవర్ణులయొక్కయు, అవర్ణులయొక్కయు, సంయుక్త కమిటీల నేర్పరచుటకు ఈ ద్రవ్యము వినియోగింపబడును. రెవెన్యూ మంత్రి, హోం మంత్రి విద్యాశాఖాధికారులతో గూడిన యొకసంఘము ఈ ద్రవ్యమును ఖర్చుపెట్టును. (అ. ప్రె)

బట్టలమిల్లు పనివారి కూలీలు

హెచ్చించుటకు మిల్లుయజమాను లంగీకరించిరి

బొంబాయి, మార్చి 6:—

బట్టలమిల్లు పనివారి కూలీలను హెచ్చింపబడిన విచారణ సంఘమువారి సలహా నంగీకరించుటకు బొంబాయి మిల్లు యజమానుల సంఘమువా రంగీకరించిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

విశాఖపట్టణముజిల్లా కాంగ్రెసు సివిక్ బోర్డు

విజయనగరములో ఈనెల 13 వ తేదీని జరుగును

విజయనగరం, మార్చి 7:—

ఈనెల 13 వ తేదీ ఆదివారమునాడు సాయంకాలము 4 గంటలకు విజయనగరము కాంగ్రెసు హౌసులో విశాఖపట్టణముజిల్లా కాంగ్రెసు సివిక్ బోర్డుసభ జరుగును అని కార్యదర్శి నేడు తంతి నంపెను.

పాటియాలా మహారాజుగారికి బబ్బుకొంచెము నిమ్మళించుట

పాటియాలా, మార్చి 5.—

పాటియాలా మహారాజుగారి స్థితి విషయమై అధికారరీత్యా ప్రకటన గావింపబడలేదు గాని రాత్రి మహారాజుగారికి నిద్ర బాగుగా పట్టనియు, ఆయనకు కొంచెము హాయిగా నున్నదనియు ఆసోసియేటెడ్ ప్రెస్‌వారికి తెలియుచున్నది. (అ. ప్రె.)

మార్చి 5 తారీఖున బంగారు ఎగుమతి సూన్యము

బొంబాయి, మార్చి 5:—

బొంబాయినుండి నేడు బంగారు మేమియు ఎగుమతి చేయబడలేదు. ఇది అపూర్వమగు విషయము. 1931 సంవత్సరము నుండియు బంగారు ఎగుమతి లేనిరోజు ఒక్కటియు లేదు. ఇట్లు జరుగుట ప్రథమము. (అ. ప్రె.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము

ఆయకట్టు సజరానా తగ్గింపు

మచిలీపట్నము, మార్చి 6:—

"ఆయకట్టు సజరానా మినహాయింపు చేయుటకు ప్రత్యేకసందర్భము లేనైన యున్నయెడల యిబ్బంది నొందుచున్న వ్యక్తుల విషయమున ఆయకట్టు సజరానాను వసూలుచేయుట కొంతగా గాని పూర్తిగా గాని ఆపివేయవలెనని రెవిన్యూ బోర్డువారు చేసే శిఫారసును ప్రభుత్వంవారు అంగీకరించగలరు. అట్టి సందర్భము లన్నియు ప్రభుత్వమువారి ఉత్తరువులపై తెలుపుకోబడవలెను." 3-7-36 తేదీ గల ప్రభుత్వమువారి 1419 జి. ఓ. లో మూడవ పేరాలో పైవిధముగా తెలుపబడినది. ఈనజరానా చెల్లించుకోలేనివారందరును వెంటనే కలెక్టర్లద్వారా అర్జీలు పెట్టుకొనవలసినదిగా హెచ్చరించుచున్నాను.

గో॥ బ్రహ్మయ్య,
ప్రధాన కార్యదర్శి.

లక్నోలో మతస్పర్ధలు

ఒక్కరాత్రి దేవాలయము, మసీదు ఒకదానిప్రక్క నొకటి నిర్మింపబడుట

లక్నో, మార్చి 5:—

మహమ్మదాబాదు పరగణాలోని కాకోరీ బాగులో ఉద్రేకపూరితులగు హిందువులును, మహమ్మదీయులును చేరి ప్రక్కప్రక్కను దేవాలయమును, మసీదును కట్టుటను చూచుచుండిరి. ఒకచోట మురుగుకాలవ నిర్మింపబడుచుండెను. అక్కడ ఆ కాలవత్రవ్వుచుండగా నొకకూలివాడు స్మారకముతప్పి పడిపోయెననియు, మరియొకడు రక్తముకక్కుకొనెననియు, తరువాత మరియొక హిందువుడు లోపల దేవాలయమున్నట్లును, అందువలన త్రవ్వుట మాని పైన దేవాలయమును నిర్మింపవలసినట్లు భగవంతుడుచెప్పినట్లు కలగనెననియు ఒకకథ వ్యాపించియున్నది. యీకారణము వలన హిందువులు కొద్దిగంటలలో నొకదేవాలయము నిర్మించిరి. ఆదేవాలయము పూర్తికాకముందే మహమ్మదీయులు మసీదునుకట్ట నారంభించిరి. ఇంతలో నీవిషయము పోలీసులకు తెలుపబడెను. మునిసిపాలిటీ కార్యనిర్వాహకు డగు జె. యం. ఛార్లెసుగారు కోరగా సిటీమేజిస్ట్రేటు అక్కడకు వెళ్లి 144 సెక్షను ప్రకటించెను. మొహరము వచ్చుచున్నది. గనుక శాంతికి భంగము కలుగకుండ కట్టుదిట్టములు చేయబడుచున్నది. (అ. ప్రె.)

గృహనిర్మాణ చట్టనియమములు

సవరణచేయమని బెజవాడ మునిసిపలుసభ్యులు కోరిరి

ప్రభుత్వమువారి ఉదాసీనత

పురపాలక సంఘసభ్యులు రాజీనామా నిచ్చుట

(స్వకీయవిలేఖిని)

బెజవాడ, మార్చి 6:—

బెజవాడ మున్సిపాల్టీలోగల గృహనిర్మాణ చట్టము చాలాకఠినముగా యున్నదనియు దానిని మార్చవలసినదని ఇదివరకు రెండు మూడు తీర్మానములు చేయుచూ కొన్నిసూచనలు చేసిరి. దానికి గవర్నమెంటువారు యేమీ జవాబుచెప్పనందున ఫిబ్రవరి నెలాఖరు వారమందు గవర్నమెంటువారు పదిహేనురోజులలో ఈ బిల్డింగుసూల్సు పరిరంచనియెడల కౌన్సిలర్లు రాజీనామాల నిచ్చెదమని తీర్మానముచేసి గవర్నమెంటువారికి పంపిరి. కాని దానిమీద ఏమీజవాబు రాలేదని తెలిసి, పోతినగణపతిరావు పాత్రుడుగారు నిన్నటిరోజునయును కాట్రగడ్డ పిచ్చయ్యచౌదరిగారు ఈ సాయంత్రమును వారి కౌన్సిలరుపదవికి రాజీనామాలనిచ్చిరి. ఆరోజు రాజీనామాల నిచ్చెదమని తీర్మానించిన సభయందు పందొమ్మిదిమంది సభ్యులు గలరు. అందరుసభ్యులు రెండు మూడు రోజులలో రాజీనామాల నిచ్చెదరని తెలియుచున్నది.

గుడివాడతాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము

గుడివాడ, మార్చి 7:—

11.3.36 వ తేదిని గుడివాడలో కార్యాలయమందు 2 గంటలకు తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము జరుగును. సభ్యులందరు రాగోరెదను.

నెట్టిపల్లి వెంకటరత్నం,
ప్రధాన కార్యదర్శి.

ఆంధ్రవాఙ్మయ సేవాసమితి

విజ్ఞప్తి

ఈ సమితి ఆశయములను, సభ్యుల అభిరుచులను, జరిగించిన కృషిని, సమితి భావ్యభివృద్ధికై గ్రంథస్థము చేయదలంచియు, ఆంధ్రవాఙ్మయసేవను ఆంధ్రసంస్కృతిని ప్రోత్సహించి, ఆదరించి, పెంపొందించి ఆంధ్రవిజ్ఞానైక్యతను ప్రబోధింపదలచియు, ఆంధ్రదేశమునందును, నిజాంరాష్ట్రమునందును, గల సుప్రసిద్ధకవులయొక్కయు పండితులయొక్కయు సహకారముతో ఒకసారస్వతసచ్ఛాయను ఈగాదికానుక "గసమర్పించవలెంచి ప్రకటింప ప్రయత్నించుచున్నారము. ఇందు ఆంధ్ర సారస్వత విశేషములను ఆంధ్రచారిత్రకాది పరిశోధనాంశములను, సంగీతము, చిత్రకళ, శిల్పసౌందర్యము, కవితా విమర్శనము, మున్నగు విషయములను, కథలును, ఆంధ్రాభిమానమును జదజల్లి కవితాప్రతిభను నుద్దీపించునట్టి పద్యములును ప్రకటింపబడును. కావున వివిధప్రాంతీయులందలి సారస్వతోపాసకులు సోదర సోదరీమణులు త్వత్సహకారము తమకు కరిచయమయినవిషయములనుగురించి వ్యాసములు మున్నగునవి వ్రాసి ఫ్రాంకింగు బిళ్లలతోడుగ యీ ద్రిగువ చిరునామాన కందజేసి, అఖిలాంధ్ర సారస్వత సమ్మేళనాభివృద్ధికి యథాశక్తిని తోడ్పడ ప్రార్థితులు.

ఇట్లు విన్నవించు భాషాసేవకుడు,
కొ. వెం. రా. ల. నా. శర్మ,
కార్యదర్శి.
ఆంధ్రవాఙ్మయసేవాసమితి, బూర్గంపాడు.
వయా పోర్టుకల్, యస్. యస్. రయిల్వే.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము

బెజవాడ, మార్చి 6:—

బెంగాలులో జరుగబోవు అఖిలభారత రైతు మహాసభకు ప్రతినిధులను ఎన్నికలను, జిల్లా తాలూకా గ్రామ రైతు సంఘాల ఎన్నికలను జరిపించుటకు ఆయా జిల్లా రైతు సంఘాధ్యక్షులనే నియమించడమైనది. అవసరమైనచో అధ్యక్షులు తన అధికారములను ప్రధాన కార్యదర్శికి డెలిగేటు చేయవచ్చును.

(సం) కొమ్మారెడ్డి
సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు,
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము.

ఆస్ట్రియాలో నాజీపక్షము

నాజీలకు గల హక్కు-స్వాతంత్ర్యము

లిజ్జ, మార్చి 6:—

ఆస్ట్రియా మంత్రివర్గములో నాజీపక్షపు మంత్రియైన సీసింశ్వార్జ్‌గా రుపన్యసించుయిట్లుచెప్పిరి:—

రాష్ట్రీయ ప్రభుత్వ శాసనసభలయందు, మ్యునిసిపాలిటీ యందును నాజీలకు ప్రాతినిధ్యము ఉద్యోగావకాశములు ఒసంగబడును. జర్మను ప్రభుత్వము కేవలము విజ్ఞానవికాసములోనే రాజకీయ ప్రాబల్యమునందును ప్రాధాన్యము వహించియున్నది. ఆస్ట్రియాయొక్క స్వాతంత్ర్యము జర్మనిప్రజల స్వాతంత్ర్యము నాశయించుకొనియున్నది. ఆస్ట్రియాలో నాజీపక్షసంఘము లుండవచ్చును. వానికిగల నిషేధములు ప్రతిబంధకములు తొలగింపబడును. కాని నాజీపక్షము లోనే తొన్నిలెగలుగానున్న బ్లాసు గార్డ్సు మున్నగునవి యుండరాదు.

సీనిన్క్వారుగారుపోలీసుఅధికారులకు యీ క్రింద నీతిగా ఉత్తరువును జారీచేసిరి.

నాజీపార్టీ లాంఛన ముద్రికను ధరింపరాదు. హార్సుచిహ్నాలు అనుపాటను పాడరాదు. అధికారులకు స్వాగతమిచ్చునప్పుడు హిట్లరుకు జై అనకలుపకూడదు.

కాని ఆస్ట్రియాలోని నాజీలు వ్యక్తిగతమైన మనుగడింపవచ్చును. మామూలు సందర్భములలో హిట్లరుపద్ధతిగా నవగా హారు చేయవచ్చును. ఆస్ట్రియను జాతీయగీతము పాడిన తిల్యాత జర్మను జాతీయగీతమును పాడవలెను. హిట్లరుగారి బొమ్మలను అమ్మవచ్చును ఇండ్లలో యాత్రలు హిట్లరుకు జై అని అనవచ్చును. [illegible]



ఆర్థిక, వ్యాపారవిషయములు

లండను స్టాక్ మార్కెట్టు

(రూ. స్వ. టెలిలో)

లండను, మార్చి 7:—

నేటిదినము లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటులందు వర్తకము మందముగ నుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరపడెను. ఇతర స్టాకుల విషయమున ప్రత్యేకముగ చెప్పదగిన అంశము లేమియు లేకుండెను. ప్రాంతుమారకపు రేటు కొద్దిగ తగ్గినది. అమెరికా రేటు స్థిరముగ నుండెను.

వాల్ స్ట్రీటు వ్యాపారము మందముగానుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 7:—

వెండి 100 తులములకు	తయారు	51-3-0
మొదటి వాయిదా (డ్యూటీలో)		51 4-0
రెండవ వాయిదా	,,	51-5-0
బంగారము బంగారు తయారు రు 1-కి		34-8 9
మొదటి వాయిదా (డ్యూటీతో)		34-8-9
రెండవ వాయిదా		34-8.3
దక్షిణము బర్మాకి		22.8-6

(తూటగు) లండను, మార్చి 7:—

	కడపటి ధర	నేటిధర
వెండితూట్లు	20-5/16	20-1/4
బంగారు	20/-	20/-

కొన్సులార్ బంగారు పా. 6-19-9 [illegible]

పేరుపెనగలు

చెన్నపురి, మార్చి 8:—

కోకమాండల్ మెడికో తన్ ప్రథమ	25-0-0	25.8-0
పేరుపెనగమూట (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్		
ప్రొద్దుటూరు	రేటి	49-0-0
ఎక్సుప్లోర్ రేటి 30 దినముల వాయిదా		
నవంబరు రు. 60, డిసెంబరు 59, జనవరి రు.		
బెంజిలీ అయిల్ (తరంగల్) టిన్		5-14-0
వెంకాయమూట కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది పెం		
కొకాండో		61-0 0
పప్పులమూట (తెల్ల పౌనులు తూకము గల డబ్బా) తరంగల్ రకము స్టాకులేదు		
అమందము (సెల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
థర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		69-0-0

(తూటగు) లండను, మార్చి 7:—

కోకమాండల్ తీరము	కడపటి	నేటిధర
పేరుపెనగ టన్ను 1-కి		
,, 10-12-6	ఏప్రిల్	10-10-0
	విక్రేతలు	విక్రేతలు
,, 10-13 9	మే	10-10-0
	విక్రేతలు	చెల్లించినవి

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 8:—

చక్కెర (2 నంబరు బైటు బస్తా 1 కి)		
స్వదేశి కృష్ణలో నంచకార	22.4-0	22-12.0
జావా రేటి		26-0-9
ట్యూరిస్ కలయిక షుగర్ బస్తా		22 8-9
కంపారాం ఇండియన్ షుగర్		22.8-9

విదేశ ధరలు

(తూటర్ ప్రత్యేక సర్వీసు)

లండను స్టాకుమారకము

లండను, మార్చి 7:—

కూపాయుక్త 1 యూలు 3½% పా		72½	72½
కాన్సోల్సు 2½% పా	75-13/16	76-1/16	
కన్వర్షన్ లోను 3½%	1961	101¾	101⅞
యుద్ధపత్రములు 3½	1952 పా	102¾	102⅞
ఇండియనులోన్ 4%	1960/90	114⅜	114½
విక్టరీ బాండ్లు 4%	పా	110⅝	110⅞
వార్టర్లు బ్యాంకి ది. ఎ. ఆండ్ సి.		12⅛	12/-
అంటర్ బ్యాంకు	పా	6-9/32	6-5/16
హాంగ్ కాంగ్ షాంఘేబ్యాంకు	పా	95/-	95/-
కేపుటౌన్ బ్యాంకు ఆఫ్ ఇండియా	పా	40⅞	40⅞

‡ Ex dividend

లండను మారకము

లండను, మార్చి 7:—

	కడపటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	5.01.35	5.00 85
లండను-బ్యూనోసుఏరిసు	153 95	154 96
,, బెర్లిను	12.40	12.40½
,, మాడ్రిడ్	80.00	80.00
,, మాంట్రియల్	5.01-7/16	5.00-15/16
,, ఆమ్స్టర్డాము	8.96-11/16	8.96-3/4
,, బ్రసెల్సు	29.57½	29.60½
,, మిలాను	95.30	95.15
,, లిస్బన్	21.60½	21.59-13/16
,, హాంకాంగు	1/6-1/8	1/6-1/8
,, షాంగాయి (బా)	1/2-1/8	1/2-1/8
,, షాంగాయి (అ)	½-9/32	½-9/32

నివర్ పూల్ దూది

లివర్ పూల్, మార్చి 7:—

	అమెరికన్	ఈజిప్టు
మార్చి	4.99	4.26
ఏప్రిలు ,,	5.00	4.97
మే ,,	5.05	5.01
జూన్ ,,	5.08	5.08
జూలై ,,	5 12	5.08
ఆగస్టు ,,	5.14	5.09
సెప్టెంబరు ,,	5.16	5.12
అక్టోబరు ,,	5.19	5.15
నవంబరు ,,	5.20	5.16
డిసెంబరు ,,	5.21	5.17
జనవరి ,,	5 23	5.19
ఫిబ్రవరి ,,	5 24	5.20
మార్చి ,,	5.26	5.22
మే ,,	5.28	5.24
జూలై 1939	5,29	5.25
అక్టోబరు	5.31	5 27
మధ్యరకము బోజము	5.18	5.11

మూసివేయునప్పుడు ధర నిలకడగా నుండెను.

లివర్ పూల్ దూది

లివర్ పూల్, మార్చి 7:—

	కడపటిధర	నేటిధర
సాకెల్లారిడిస్ నిన్నటిధర		
ఎఫ్. జి. ఎఫ్. బోజము	8 67	8.60
(అప్పర్)		
మార్చి ,,	6.15	6.03
మే ,,	6.14	6.04
జూలై ,,	6.15	6.06
సెప్టెంబరు ,,	6.15	6.06
అక్టోబరు ,,	6.18	6.10
నవంబరు	6.18	6.10
జనవరి ,,	6.20	6.12
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	6.28	6 20
(లోవర్)		
మార్చి ,,	7.23	7.14
మే ,,	7.18	7.09
జూలై ,,	7.20	7.13
సెప్టెంబరు ,,	7.20	7.12
అక్టోబరు ,,	7.19	7.12
నవంబరు ,,	7.19	7.12
జనవరి ,,	7.20	7.13
ఎఫ్. జి. ఎఫ్.	7.72	7.65

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 7:—

	కడపటిధర	నేటిధర
మే	9.14	9.10
జూలై	9.20	9.17
అక్టోబరు	9.28	9 26
మధ్యరకము బోజము	9.20	9.16

అవిసెనూనె

లండను, మార్చి 7:—

	కడపటిధర	నేటిధర
తూర్పుతీరపు లండను-హాంబ్రిడ్ పైటు		
,, 27/1½	ఫిబ్రవరి	26/9
	విక్రేతలు	విక్రేతలు
,, 27/-	మే-ఆగస్టు	27/9
	విక్రేతలు	విక్రేతలు

మార్కెటు నిలకడగా నున్నది.

లండను ధాన్యాదులు

(తూటగు) లండను, మార్చి 7:—

రసీదు, లోరియా	కడపటి	నేటిధర
టన్ను పా	12-5.0	మార్చి-ఏప్రిల్ 12.2 6
	విక్రేతలు	చెల్లించినవి
ఆమందపుగింజలు బొంబాయి టన్ను	12-7-6	మార్చి-ఏప్రిల్ 12.2-6
	విక్రేతలు	విక్రేతలు
బొంబాయి ప్రత్తిగింజలు కేరంలేదు		
తటిష్ట నల్లని	5-17-6	మార్చి 5 12.6
	విక్రేతలు	చెల్లించినవి
,, పాకెల్లారిస్		

శ్రీ కృష్ణా రాజేంద్రమిలు నూలుధరలు

మదరాసు, మార్చి 7:—

నం 12½ రు 10 రకములు కె 1 కి కు.		4.0-0
20 10 రకములు	,,	4-10.0
30 10 రకములు	,,	[illegible]
40 10 రకములు	,,	6-10-0

చెన్నపురి ధరలు

మదరాసు, మార్చి 8:—

మారకము

టి. సి. రేటు తంతి	కి 16 1/16 కి
టి. సి. రేటు దర్శనము	16 1/16 కి
బ్యాంకు తంతిమారకము	16 3/32 కి
అమ్మకము (లండనుకు)	16 3/32 కి
బ్యాంకు దర్శనము, కొనుగోలు	16 3/16 కి
బ్యాంకు (కొనుగోలు) కి నెలల వాయిదా	కి 16-1/8 కి
6 నెలల వాయిదా	కి. 16-9/32 కి

ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము 1090 ఫ్రాంకులు రు కి 100

జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 91 మార్కులు రు 100 కు

అమెరికా సంయుక్త రాష్ట్రాల బ్యాంకులు (అమ్మకము దర్శనం రు 260 లంగు 100 డాలరులకు

అమెరికా సంయుక్త రాష్ట్రాల బ్యాంకు (కొనుగోలు) దర్శనము రు 259 లంగు 100 డాలరులకు

సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-0-0 లం 100 డాలరులకు

సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 152 లం 100 డాలరులకు

హాంకాంగ్ (అమ్మకము) 84½

షాంఘాయి ,, 53

జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 యెన్ 77½

జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి 65 రు 100 జావా

జావా బ్యాంకు (కొనుగోలు) తంతి జావాకు

స్టాండర్డ్ ఇండిక్ క్రాస్ 1.53.96 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు

లండన్-న్యూయార్కు లండన్ 5.01.35 పౌను స్టర్లింగులకు

వడ్డీరేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు 3%

బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు 1½% ( ) అండి

బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు 4% (8.3.1938) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1942/52 పత్రములు 100-5-0 నుండి

3% మదరాసు బుణము 1941 103-6-0

3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు రు 102.7-0 నుండి

3½% ఇండియా గవర్నమెంటు [illegible] పత్రము రు 98 5 0 నుండి

3½% ఇండియా గవర్నమెంటు 1947-50 బుణములు రు 106-4-0 నుండి

4% బుణము 1948 108-6-0 నుండి

4% ఇండియా గవర్నమెంటు 1960-70 బుణము రు 114-8-0 నుండి

4½% ఇండియా గవర్నమెంటు 1955-60 బుణపత్రములు రు 119-12-0 నుండి

4% ఇండియా గవర్నమెంటు 1939-44 బుణములు రు 104 6-0 నుండి

5% ఇండియా గవర్నమెంటు 1940-43 బుణములు రు 107-8-0 నుండి

5% ఇండియా గవర్నమెంటు 1945-55 బుణములు రు 119-2-0 నుండి

5½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు రు 102-7-0 నుండి

3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61 101 0-0 నుండి

3½% మైసూరు స్టేటు బుణములు 1951-58 రు 103 4-0 నుండి

4% మైసూరు స్టేటు 1958-68 బుణము రు 112-12-0 నుండి

5% మైసూరు సంస్థానపు 1955 బుణపత్రములు రు 124-12-0 నుండి

5½% మైసూరు ప్రభుత్వ 1938 బుణము రు 102-5-0 నుండి

6½% మైసూరు ప్రభుత్వ 1940 బుణము రు 109-10-0 నుండి

6½% మైసూరు ప్రభుత్వ 1941-51 బుణము 114-8-0 నుండి

5% కొచ్చిను గవర్నమెంటు 1943-53 బుణము 109-10-0 నుండి

3½% తిరువాంకూరు బుణము 1955-61 నుండి 102-2 0

3½% కొచ్చిను గవర్నమెంటు 1938 103-9-0 నుండి

[illegible] బుణము 99 7 0

మద్రాసు ఇనుము, ఉక్కు మార్కెటు

మద్రాసు, మార్చి 8:—

(పుట్టి 1 కి 500 పౌనులు)

పట్టాలు

⅝ × 3/16	50-0-0
1 × 3/16	48-0-0
1¼ × 3/16	స్టాకులేదు
1½ × 3/16	,,
¾ × ½; ¾ × 3/8	రు. 46-0-0
1 × ½ నుండి 2½ × 5/8	40-0-0 41-0-0

గుండ్రనికడ్డీలు

(పుట్టి 1 కి 500 పౌనులు)

7/16	44-6-0
½ నుండి 1½	40-0-0 41-0-0

చదరపుకడ్డీలు

(పుట్టి 1 కి 500 పౌనులు)

7/16	44-8-0
½ నుండి 2	40-0-0 41-0-0

ఇరుసుకడ్డీలు

(పుట్టి 1 కి 500 పౌనులు)

1/4 నుండి 2	40-0-0 41-0-0

మేకుకడ్డీలు

(పుట్టి 1 కి 500 పౌనులు)

3/16 చదరం 6 అడుగులు	60-4-0
¼ ,, 6 ,,	60-0-0
5/16 ,, 6 ,,	49-0-0
3/8 ,, 6 ,,	49-12-0

సగము గుండ్రనికడ్డీలు

(పుట్టి 500 పౌనులు)

5/16 47 గేజి	46-0-0 నుండి ½ 51 3/16 52-4-0
¾ × 3/8 నుండి 1½ × 1/2	55-0-0

స్వదేశీపట్టాలు

(పుట్టి 1 కి 500 పౌనులు)

1 × 1/4 నుండి 4 × 1/2	77-2-0

స్వదేశీమేకుకడ్డీలు

500 పౌనులు పుట్టి	82-4-0

స్వదేశీ ఇరుసుకడ్డీలు

(500 పౌనులు పుట్టి)

1¼ నుండి 2	78-2-0

ఉక్కు రేకులు

2 రేకులు	49-0-0
3 రేకులు	52-0-0
4, రేకులు	52-0-0
5/52 6/53 7/54 8-9/56 10 11 12 13 రేకులు	59-12-0
4 × 2½ రేకులు	10-0-0
కట్ట 1 కి 24 ఉక్కు రేకులు	9-12-0

స్ప్రింగు ఉక్కుకడ్డీలు 500 పౌనులు పుట్టి

1 × 1/4 నుండి 2½ × ¾	54-0-0 57-0-0

పీపాకట్టు ఇనుము 500 పౌనులు పుట్టి

3/4 × నుండి 1 × 16	13-8-0 12-8-0
3/4 × 1/8 నుండి 4 × 1/8	45-0-0 49-0-0

యెనిమిదిపలకలు ఉక్కుకడ్డీలు

పుట్టి 1 కి 500 పౌనులు

తక్కువరకము ¾ నుండి 1½	46-0-0
తాతా ¾ నుండి 1½	10-2-0

ఫాగట్ ఉక్కు హండ్రడు వెయిటు

యల్. యస్	20-0-0
యల్. ఏ. యస్	21-0-0
డయిమండు	21-0-0
పూమార్కు	20-0-0

లాడములు హండ్రడ్ వెయిటు

0. 1	51-0-0	00. 2	49-0-0

గుర్రపులాడములు హండ్రడ్ వెయిటు

8.4	52-0-0

తీగెమేకులు హండ్రడ్ వెయిటు

తాతా 1 నుండి 2½	13-12-0
తాతా 8 నుండి 6	13-6-0

చీనారేకులు

24 గేజి హండ్రడ్ వెయిటు	14-8-8
రేకులు 26 గేజి	24-4-8
సాదారేకులు	
26 గేజి	16-0-8
24 గేజి	15-8-3

జింకు రేకులు

హండ్రడ్ వెయిటు	25-0-0
ప్రాతవి ఉక్కు-ఆకురాళ్లు పుట్టి	60-0-0 100-0-0

పారలు

కొబ్బరిచెట్టుమార్కు డజను	8-4-0
గుర్రముమార్కు	10-0-0
త్రాడుమార్కు	6-8-0
యం. యస్.	6 4-0
నం. 7 పాయు గొంతు	10-8-0
మొసలిమార్కు	9-4-0
కట్టగోడి	7-8-0
టాటా 8 పళ్ళుగల స్టీలుకమ్మలు అండర్ 1 కి 7" × 1½" డా	10-8-0

బొంబాయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 7:—

నేటి దినము బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి మార్కెటులందు ఉక్కు వాటాలకు గిరాకి అధికమయ్యెను. తాతా కంపెని షిపర్డు వాటాల ధర రూ 1085 కును, ఆర్డినరి వాటాల ధర రూ 257 కును పెరిగినది. తాతా కంపెని డివిడెండులు అధికమునం దుండునను వదంతిపల్లను, విదేశముల మార్కెటులలో ఉక్కు ధరలు స్థిరముగ నుండుట చేతను తాతా కంపెని వాటాల ధరలు పెరిగినవని చెప్పవచ్చును. నేటి దినము అన్ని స్టాకుల ధరలు స్థిరముగ నుండెను.

ముగింపు ధరలు ఈ క్రింది విధమున నుండెను.

మారకము

తంతిద్వారా (తయారు)	కి 1-6-3/32
	కి 1-6-3/32
డిమాండు బ్యాంకి బిల్లు	కి 1-6-7/32
న్యూయార్కు టి. టి.	26½

ఎక్సుటికస్టుకు పోజరు వడ్డీ 1%

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% బుణము	1941	108-6-0
3% ,,	1951/54	102-10-0
3½ వడ్డీ ప్రభుత్వపత్రములు		98-8-0
3½% బుణము	1947/50	106-4-0
4% ,,	1948	108-6-0
4% ,, బుణపత్రము	1960/70	114-2-0
4½% ,,	1955/60	119-12-0
5% ,,	1939/44	104-7-0
5% ,,	1940/43	107-8-0
5½% ,,	1938/40	102-6-0
5% ,, ,,	1945/55	119-3-0
2½% ,,	1948/53	100-6-0

బ్యాంకు

సెంట్రల్ బాంకి	32-10-0
ఇంపీరియల్	1580-0-0
,, (కాంట్రిబ్యూటలి)	388-12-0
రిజర్వు బ్యాంకు	120-4 0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	368-12-0
బాంబాయి కలంకారి	936-4-0
సెంట్రల్ ఇండియా	246 4-0
సెంచరీ	237-8-0
కొలబా	172-8-0
గోకాక్	175-0-0
ఇండియన్ స్లీపింగ్	141-4-0
కోహినూర్	383-12-0
ఫోనిక్స్	248-12-0
షోలాపూరు	1990-0-0
సింప్లక్సు	88 2-0
స్వదేశీ	330-0-0
విష్ణు	1285-0-0

మిశ్రమములు

అల్కాక్	347-8-0
బెలాపూర్ షుగర్	163-12-0
బొంబాయి, బర్మా	632-8-0
బొంబాయి గ్రూత్తి	210-0-0
బొంబాయి స్టీం	248-12-0
బొంబాయి టెలిఫోన్	95-4 0
బొంబాయి ట్రామ్	116-0-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	3-9-6
సింధియా స్టీంనావిగేషన్ కంపెని	20-8-0
వీవ్‌రాజ్	54 8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	40-10-0
ఆంధ్రవర్తి	1477-8-0
తాతా స్టీల్ (డిఫర్డు)	1070-0-0
తాతా ,, (ఆర్డినరీ)	252-8-0
తాతా కాస్ట్రిక్సు	74-4-0
తాతా హైడ్రో	153-2-0
తాతా పవర్	1377-8-0
ఇండియన్ బరక్ అండ్ స్టీల్	30-0-0
బర్మా కార్పొరేషన్	7-0-0
ఇండియన్ కాపర్	2-7-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	138-4-0
తాతా స్టీల్ 6% 1 వ బుణము	205-10-0
7½% 2 వ బుణము	170-4-0
అడ్మిరు ఎలెక్ట్రిక్ సిటి	12-12-0
బొంబాయి సుబర్బను	155-0-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 7:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ ఏప్రియల్-మే ప్రత్తిధర నేడు రు 173-12-0 లతో ప్రారంభమైన ది. ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:—

	రు. అ. పై
బ్రోచ్ ఏప్రిల్-మే	171-4-0
,, (జూలై-ఆగస్టు)	174-14-0
ఉమ్రా (మార్చి)	152 2-0
,, మే	154-2-0
,, జూలై	155-0-0
బెంగాలు (మార్చి)	128-0-0
,, మే	129-8-0
,, జూలై	130-8-0
బ్రోచ్ (ఏప్రియల్-మే)	
,, ,, అర్జెంటు ధర	174-8-
,, ,, ఆర్డినరీ ధర	171-8-0

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్)

కలకత్తా, మార్చి 7:—

నేటి దినము కలకత్తా స్టాకు ఎక్సుఛేంజి మార్కెటులందు జనసంచార వాటాల వర్తకము చురుకుగ జరిగినది. బొగ్గువాటాల ధరలు తగ్గుదలతో స్థిరముగ నుండెను. తేయాకు వాటాలకు గిరాకి లేకుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరముగ నుండెను.

ముగింపు ధరలు ఈ క్రింది విధమున నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% గవర్నమెంటు పత్రములు	98-11-0
3% 1951/54 బుణము	102-11-0
3½% 1939/44 పంచి బుణము	106-5-0
4% 1960/70 పంచి బుణము	114-8-0
5½% 1938-40 పంచి బుణము	102-4-0

బ్యాంకి వాటాలు

ఇంపీరియల్ (పూర్తి చెల్లించినది)	1560-0-0
ఇంపీరియల్ (కొంతవరకు చెల్లించినవి)	384-0-0
రిజర్వు బ్యాంకు	117-8-0

రైల్వేవాటాలు

అసామ్ పూరు కాచ్చే	88-0-0

కాళ్ళమరకల వాటాలు

తెంగ్లో ఇండియా		291-0-0
బాలీ	(ప్రిఫర్డు)	133-0-0
బడ్జిబడ్జి		250-0-0
హూరా		46-6-0
కమర్‌హాట్		455-0-0
కెల్విన్		417-0-0
సైహాతి		297-8-0
సేమనల్		20-8-0
వాస్తుబ్రూక్		125-4-0
ప్రెసిడెన్సీ		6-8-0
రామేశ్వర		158-0-0
[illegible]ండు		158-0-0
బార్నగూరు		125-
కారీపూరు		468-0-0
లాన్సుడౌన్		152-0-0
వడ్డియా		38-8-0

దూది వాటాలు

అమాల్గమేటెడ్	23-12-0
బెంగాల్	32-8-0
బులన్ బారకీ	8 8-0
ఈస్టు ఇండియా	23-0-0
కటాస్ జూరియా	19-4-0
టాల్బర్	1-6-0

బొగ్గుగనుల వాటాలు

బెంగాల్ గిరిడి	1-4-0
బుర్రాకూరు	14-2-0
వాస్తుడముదా	6-5-0
పెట్టు జమూరియా	29-12-0

మిశ్రమములు

బర్మా కార్పొరేషను	6-15-0
ఇండియను కాపర్	2-8-0
డాల్మియా సిమెంటు	8-12-0
గాంజెస్ ఎలెక్ట్రిసిటి	8-4-0
అప్పరు జమునా ఎలెక్ట్రికాసిటీ	7-12-0
ఇండియా వరక్	29-12-0
స్టీల్ కార్పొరేషను (ఆర్డినరి)	5-13-0
,, (ప్రిఫర్డు)	79-0-0
హుగ్లి పోరు	10-4-0
బి. ఐ. కార్పొరేషను (అ)	8-13-0
,, (ప్రిఫర్డు)	153-0-0
డన్లప్ రబ్బర్ (అ)	13-0-0
,, మొదటి (ప్రిఫర్డు)	122-0-0
,, రెండవ (ప్రిఫర్డు)	95-0-0
ఇండియన్ సేమనల్ వరుకస్	7-4-0
,, ,, (ప్రిఫర్డు)	8-12-0
రోహటాస్ ఇండస్ట్రీస్	20-8-0
హనుమాన్ ప్రాపర్టీ	1-2-0
మిన్నపూర్ జమీందారీ	90-0-0
ఇండియా జనరల్ నావిగేషన్	106-0-0

పంచదార వాటాలు

బలరాంపూరు		8-12 0
బులాండ్	(ప్రిఫర్డు)	9-6-0
కారు కంపెనీ		12-12-0

తేయాకు వాటాలు

లూహనూరు		6-8-0
మోహిమి	(ప్రిఫర్డు)	10-12-0
పట్టకోల		899-0-0
తేడ పూరు		8-0-0

డిబెంచరులు

7% కలకత్తా జూట్ మానుఫాక్చరింగ్	102-8-0

మదరాసు బంగారు వెండి ధర

చెన్నపురి, మార్చి 8:—

పదరను 1-కి (టోకుధర)	22-9 5
పదరను 1-కి (చిల్లరధర)	22 10-0
మింటుబార్ గోల్డు తులము 1 కి (రేటి)	34-6 9
,, (బొంబాయి డిలివరి)	34-8 3
గోల్డుమూసా తులము 1-కి	34-0 9
సీసపుబండి తులము 100-కి రేటి	52 0 0
కండి (మొదటి వాయిదా) బొంబాయి	61 4 0
వెండి తులము 1-కి	0-8 6

బెంగుళూరు మార్కెటు

బెంగుళూరు, మార్చి 8:—

ఇండియా గవర్నమెంటు సెక్యూరిటీలు

పన్ను చెల్లింపవలసిన

వడ్డీ	కాలం	రేటు
2½%	1548-52	100 5 0
3%	1941	103 6-0
3%	1951/54	102 6-0
3½%	మదరాసు ఋణము 1952	99-6-0
3½%		98-4-0
3½%	1947-50	106-2-0
4%	1948	108 5 0
4%	1960/70	114 8 0
4½%	1955/60	119 11-0
5%	1940/43	107-7-0
5%	1939/44	104-5 0
5½%	1938/40	102 6 0
5% (మినహాయింపు)	1945/55	119 2 0

మైసూరు గవర్నమెంటు సెక్యూరిటీలు

పన్నునుంచి మినహాయింపవలసినవి

వడ్డీ	కాలం		రేటు
		పరిపక్వతకు	
6½%	1941/51	2-11-0	114 2-0
6¼%	1940	2-6-0	109-8-0
5½%	1938		102-4 0
5%	1955	8-1-0	124-13 0
4%	195 /63	8-0-0	112-11 0
3½%	1951/59	2 14-6	103 6 0
3%	1956/61	2-13-10	101-0 0
5% సిమాగా రైల్వే ( )	1945		105-0-0
5% కొచ్చిన్	48/58		109-7-0
3½% ,,	56/61		102-0-0
5% మైసూరు ఎల్. ఎమ్.	1960		116-8-0
4½%	1959		111-9-0
3%	1965		106-0-0
3½ ,,			101-0-0
3½% మైసూరు డిస్ట్రిక్టు బోర్డు	46-51		99-15-0
4½% బెంగుళూరు మునిసిపలుబుణము			

వాటాలప్రకటనము

(చెల్లించినది పెట్టుబడి)

బ్యాంకులు		రేటు	ధరలు
ఇంపీరియల్ యూనా. పి. రు		500	1578-0 0
ఇంపీరియల్ కాంటి		125	357 0
రిజర్వు బ్యాంకు		100	116-4-0
ఇండియా		50	146-0-0
ఇండియాకి		50	121 8-0
,,		10	24-8-0
మైసూరు		100	285 0 0
బెంగ్లూ		10	4-8-0
ఇండస్ట్రియల్		25	6 0 0
కెనాంగ		10	7-4-0
సెంట్రల్		25	82-0-0
బ్యాంక్ ఆఫ్ ఇండుస్థాన్			
వాలై సెంట్రల్		15	
స్టేట్ ఎయిడెడ్		25	5 4
ట్రావెంకూర్ సిమెంటల్		25	25 0 0
మలంకర		15	
వాలై బ్యాంకు		15	

ఇన్సూరెన్సు

యు. పి. యూనిటల్	5	రు	5-4-0
పీరియాంటల్	200		4,841 0 0
న్యూ ఇండియా	15		40 0 0
వాల్టా	10		7-8-0

మిల్లులు

న్యూ ఆరాన్	10		
బెంగ్లూరు ఆర్డినరి	100		168-0 0
,, ప్రిఫర్డు	100		119 0-0
జకింగుహాం ఆర్డినరి	100		205 8 0
,, ప్రిఫర్డు	100		170 0-0
గాంధీ	100		182 0-0
కైజర్ హింద్	2½		0.8 0
మినర్వా	100		68 0-0
మహా రాజ	50		98.0-
కృష్ణరాజేంద్ర	25		4 0-0
సీతారామ	100		44.6-0
సౌంబోడియా	10		7-14.0
వసంత	100		107.8-0
,,	10		13-0-0
రాజలక్ష్మి	50		53-10-0
,,	50		55-8-0
కోయంబత్తూరు స్పిన్నింగు మిలింగు	50		
కోయంబత్తూరు మాడ	100		98.0-0
శాలీశ్వరరుమిల్సు	100		262 0-0
లంగమిలాస్	75		
రాధాకృష్ణ	100		
క్వయిలన్	25		

డిబెంచర్లు

5½ హాస్పిటల్	1930-45	100	105 0-0
6% మైసూరు షూగర్		80	83.8-0
71/11/6 తిరుచిత్రిరంగం	(1938)	100	106 8-0
7½ మినర్వా మిల్సు	35-40	500	

ఇతరములు

బెంగ్ల్ పీరియాంటల్ రాజ		10	2.2.3
బ్రిటిషు ఆర్డినరి		75	58 0-0
,, ప్రిఫర్డు		100	101 12-0
ఇండియన్ బ్రిక్		10	
కాకినాడ మైదా ఆర్డినరి		100	148 0.0
,, ప్రిఫర్డు		100	150 8-0
కాకినాడ రాజమండ్రి ఆర్డినరి		75	224 8 0
,, ప్రిఫర్డు		80	924-0
,, మొదటి ప్రిఫర్డు		150	205-8 0
,, రెండవది		100	170 0-0
బి. పి. రైల్వే		25	18 12-0
బెంగుళూరు ప్రెస్		100	88 8 0
బార్టన్ పన్స్ ఆర్డినరి		10	5 0 0
డిటో ప్రిఫర్డు		10	6-0 0
స్పెన్సర్స్ ఆర్డినరి		10	4 12 0
డిటో ఏ ప్రిఫర్డు		10	9-2 0
డిటో బి ప్రిఫర్డు		10	8 8

మైసూరు ఇండస్ట్రీ

సోపు	8	10 6-0
పునసిల్క్	10	9-4 0
లాంపుషేడులు	10	10-8-0
గాజుసామాను మట్టిపాత్రలు	5	4-8-0
టూబాకో	4	
కెమికల్ అండు పెర్టిలైజర్సు	4	

ఎలెక్ట్రిక్

ఆర్మేచరు	10	12.14-0
కేబుల్	10	12 8 0
,, 6%	5	5 4-
,, 3½%	4	5 5 0
తిరుచునాపల్లి	100	194 0 0
తిరుచినాపల్లి శ్రీరంగం	10	18-12-0
పాల్ ఆర్కాడ్	100	
,, ప్రిఫర్డు	100	
విశాఖపట్నం	50	67-8-0
,, ప్రిఫర్డు	50	70 0 0
కుంభకోణము	10	11-12-0
గుంటూరు	100	
,, 6½ ప్రెఫ	100	
కొచ్చిన్	10	11-8-0
రంగూన్ టెలిఫోన్	10	12 10 0
వెస్టుకోస్ట్	10	
ఈస్ట్ టాంజోర్ మున్సిపల్	100	
గుడివాడ ఎలెక్ట్రిక్	50	
నారాయణ	50	

కనులు

చాంపియన్	పి	10	1 18-6
మైసూర్	,,	10	1 8-5
నందిద్రుగ్	,,	10	2-10 2
ఉర్గాస్ ఆర్డినరి	,,	10	0-10 2
,, ప్రిఫర్డు	,,	10	0-15-10

షుగర్

జయపూర్		10	6-0-0
	ప్రిఫర్డు	100	85-0-0
మైసూర్ షుగర్		10	28-8-0
న్యూ ఇండియా	ఆర్డినరి	10	8 6 0
	ప్రిఫర్డు	100	81-0-0
డర్కాన్,	ఆర్డి	100	201 8 0
		25	50-0 0
,,	7%	100	142.8-0
కాశీపూరు		10	17-0-0



శ్రీరాకపోరలు

మద్రాసు సెంట్రలుస్టేషను

ఇండ్లపేరు	జయలక్ష్మి దేయవళ		కన్యా శేష	
కలకత్తా మెయిలు	రా.	8 30	ఉ.	8 10
గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్	ఉ.	7 45	సా.	5 20
పూరీ పాసెంజరు	రా.	8 40	ఉ.	10 50
కాపలి పాసెంజరు	మ.	12 45	మ.	2 35
తిరువాయిమెయిలు	రా.	9 0	ఉ.	5 55
తిరువాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 40	సా.	5 0
తిరువారూరు పాసెంజరు	ఉ.	9 30	సా.	3 40
రేణిగుంట పాసెంజరు	*	—	ఉ.	9 40
రేణిగుంట పాసెంజరు		—	రా.	9 15
కంగ్లూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 10
కంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ.	2 10
కంగ్లూరు పాసెంజరు	ఉ.	6 30	రా.	7 40
కంగ్లూరు పాసెంజరు	రా.	9 40	ఉ.	5 30
కోలార్పేట పాసెంజరు	మ.	1 5	మ.	1 50
ఆర్కోణం పాసెంజరు	సా.	5 30		—
ఆర్కోణం పాసెంజరు	రా.	6 30		—
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా.	7 25	ఉ.	8 20
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 20	ఉ.	7 20
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	9 15	ఉ.	6 25

* కొట్పాడినుండి నేరుగా కొన్ని వచ్చిపోవు పెట్టెలు, ఆర్కోణమునుండి యీ ఇండితో కలవబడును.

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్	రా.	9 0	ఉ.	6 30
కెనోట పాసెంజరు	ఉ.	7 25	రా.	7 5
కడలూరు పాసెంజరు	సా.	3 35	ఉ.	11 5
తిరువేంద్రం ఫాస్ట్ పాసెంజ	రా.	9 30	ఉ.	6 5
తిరుచునాపల్లి పాసెంజరు	రా.	10 20	ఉ.	5 15
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా.	48 5	ఉ.	7 15
కనుమూరు ఫాస్ట్ పాసెంజ	ఉ.	11 35	మ.	2 45

కాపులేను.

శ్రీ తేకుమళ్ల రాజగోపాలరావుగారు

ఉద్యోగవిరామమును పొందుచున్నారు

విద్యార్థుల సన్మానము

మదరాసు, మార్చి 8:—

మదరాసు క్రిస్టియను కాలేజిలో ఆంధ్రాధ్యాపకులుగానున్న తేకుమళ్ల రాజగోపాలరావు బి. ఏ. ఎల్. టి. ఎం. ఆర్. ఏ. ఎస్ గారు, వయోపరిమితి మగిసినందుచే వుద్యోగమునుండి విరమించు చున్నారు. ఈసందర్భమున, నిన్న సాయంత్రము కాలేజిలో ఆంధ్రభాషాభిరంజనీ సంఘసభ్యులు వారికి పీడోక్తులు విందొనర్చి, సన్మానపత్రమునిచ్చి, నెండిపాత్రలచే బహూకరించిరి.

నిన్న జరిగిన సభకు, కాలేజి ప్రిన్సిపాలు, హాగు వారు అధ్యక్షత వహించిరి. దోమా వెంకటస్వామినాయుడు, పచ్చయప్పకళాశాలలో ఆంధ్రపండితులు రామానుజులునాయుడు గార్లు వచ్చిరి.

విందు అయినతరువాత హాగుదొరగారు పుణ్యసంచయము, శ్రీ రాజగోపాలరావుగారు విద్యానిధులనియు, శబ్దతత్వశాస్త్రమున పరిశోధనచేసి మిక్కిలి ప్రసిద్ధిగాంచిరనియు, వినయాదిసౌశీల్యములు గలవారనియు, యీకాలేజియందు వారు చేసిన సేవ మిక్కిలి ప్రశంసార్హమైనదనియు, వయోపరిమితి మగియుటచే వీరు విరామముచెందవలసి వచ్చినందుకు తాము మిక్కిలి విచారించుచున్నామనియు తెలిపిరి.

తరువాత రావుబహదూర్ భగవంతంపంతులు, దోమా వెంకటస్వామినాయుడు, క్రిస్టియను కాలేజి ఆంధ్రపండితులు నరసింహారావు, విద్యార్థి నరసింహప్పు, తిమిళపండితులు గోపాలయ్యర్, విద్యార్థి వి. వెంకటరాయడు గార్లు శ్రీ రాజగోపాలరావుగారి సుగుణములను వర్ణించిరి.

తరువాత శ్రీ రాజగోపాలరావుగారు ఉపన్యసించుచు, విద్యార్థులు తమయెడలచూపిన అప్రతిమానప్రేమకు కృతజ్ఞతలెలిపి, వారిని విడిచిపోవలసివచ్చినందులకు తాము విచారించుచున్నామనుచు, యీ కాలేజీలో వుద్యోగముచేయవలసినదని అధికారులు రెండునూరులు కోరగా నిరాకరించిన తరువాత, అయిదు సంవత్సరములు మాత్రమే వుండవలసివచ్చి, పదునైదు సంవత్సరము లుండినట్లనిచెప్పి, విరామముపొందిన తరువాత శబ్దతత్వశాస్త్రము మొదలగువాని పరిశోధనగావించెదమనిరి.

విద్యార్థులకు హితవుచెప్పుచు, ప్రతిమానవుని యందును మహత్తరమగు శక్తిగలదనియు, ఆక్కలబముతో, నిపుణతతో ఆశక్తిని వినియోగించి ప్రతివారును పనిచేయవలయు ననియు, నిర్థకమగు మనుగడకన్న భూమిపై పుట్టకుండుటయే మేలనియు చెప్పుచు, భారతీయవిద్యార్థులు తమ శక్తిని పరియనుపద్ధతిలో వినియోగించిన భరతమాత ధన్యయగుననియు తెలిపిరి.

తరువాత పి. శ్రీరామచంద్ర మూర్తిగారు కృతజ్ఞతావందనములను తెలిపిరి.

నా అనుభవము

శ్రీ తేకుమళ్ల రాజగోపాల రావుగారితో నాకుగల పరిచయము రెండుసంవత్సరముల ప్రాయముదే యయినను నింతలో నింతభక్తి, శ్రద్ధానురాగము లేర్పడుటకు కారణములు వారిలోని మహత్తరశక్తి, యిర్వురిభావంబు లేకమగుట. పూజింపుమని భయపెట్టినను, సేవింపుమని బెదరించినను, భక్తిశ్రద్ధానురాగము లొకవ్యక్తియందింకొకవ్యక్తి కేర్పడుటరుదు. కారణము లేకయే హృదయము లేకమైనప్పుడు అనిర్వచనీయప్రేమ మెటుల మనంబుల మొలకలెత్తునో యటులాత్మీయులేని ఇద్దరువ్యక్తుల భావంబులేక ఘటికగా పారిపుడే వారికొండుకుల నెడ అనురాగము జనించును.

పూర్వకాలాన పారిజాతోర్విజాన
తోడుడోదుతవారికి తోడుపడితో!

అటులభానిచో హృదయములందు మాకు ఏకభావంబుప్రవహించు టెటులపాసు?

మా భావము లొక్కటియేయగుట నాతోలి జన్మ సంస్కారము.

"ఇది బంగాళాఖాతమా? పద్మతప్పు. దీనిని ఆపేరున పిలవుట అజ్ఞానము. ఇది బంగాళాఖాతముకాదు ఆంధ్రమహాసముద్రము. చెన్నపురినుండి కటకముదాక 778 మైళ్లు. అదినుపనుధనుష్కోటిదాక 387 మైళ్లు. ప్రాచీనాంధ్రమునకు కటకము ఉత్తరపుపరిమాద్దు. 387 మైళ్లకొరకు దీనిని అరబసముద్రమందురా? లేక నిన్నగాక మొన్న తెల్లవారు బంగదేశమునకు పోవుటకు ఇంకొక పంథులో మారిరి. గనుక దీనిని బంగాళీ సముద్రమందురా? బంగాళాఖాతమా? ఆపేరును తుడిచివేయుడు. అది తప్పుడుపేరు. ఇది నిజమైన ఆంధ్రమహాసముద్రము. ఇందుండియే నాగార్జునుడు జావాబోర్నియోలకు భారతవిజ్ఞానమును సంపించినాడు. ఇందుండియే ఆంధ్రసామ్రాజ్యకాలములో ఆంధ్రులమూలమున భారతీయ విజ్ఞానము ఆసియాఖండమున కంతకును వ్యాప్తియగుట కొనసగినది. ఇందలి కోరమండలములోని 'కోరంగి' యందే ప్రపంచమున కంతకును నాడు ఓడలు నిర్మింపబడి లోకోద్ధారకములైనవి" అని చెప్పునప్పుడు, "తెలుగుజాతి యొక దేవతాజాతి" యని నుడివినపుడు, "కోపరాజేంద్రశ్రీరామచంద్రమూర్తి మనఆంధ్రుడే"యనునపుడు,

బోధించునపుడు సందర్భానుసారముగ వచ్చిన విషయములనురించి వారు నుడివినవి. అన్యులకు దుస్సాధ్యములు అన్యత్ర అలభ్యములు. అని వారి పరిశోధన సారాంశములు. అందు ముఖ్యముగా పేజీ 2 ఏ, మొదలను ఆంధ్రదేశ జాతివిషయంబు లంధ్రకేపూరితులై చెప్పునప్పుడు,

"ఏ మహాభావమో వచ్చి హృదయ మూలరించి వాసంఘములను కదలించినైచు"

వారి నుడువులు మరపునకు రమ్మన్నరావు. ఎన్నేని భాషాశాస్త్ర రహస్యములు, ఎన్నేని ఛందశాస్త్ర సూక్ష్మములు, ఎన్నేని తర్కశాస్త్రాంతర్గత విశేషంబులు అనియిని యనేల ఏ విషయమునేని విషయమునకు తగిన భావోద్రేకముతో, భావోద్రేకమునకు తగినశైలితో, శైలికితగిన ఉచ్చారణతో ఉపదేశించువారు వాక్రుచ్చు ప్రతి విషయమును సత్యగర్భితమై వెలయు. ఒండొందు సమయంబున మనభావ ప్రస్తుత దార్ఢ్యముం గూర్చి చెప్పు విషయంబులు

"వచ్చి ఝంఝామారుతులవలె మదీయ
హృదయగోళములో కదలించినైచు."

వారికి వస్తురుచి విశేషణపరిజ్ఞానమపరిమితము. వారు కావించిన పరిశోధన లద్వితీయములు వారి భావము లుజ్జ్వలములై, ఆశయములు మహత్తరములై చేతి లకళంకములై వాక్కులు దేశభాషాభిమాన వంతములై పాలు పొందుచుండు. ప్రతిభావమందును, ప్రతిఆశయమందును, ప్రతిచేతయందును, ప్రతిమాట యందును ఆంధ్రత్వము వెల్లి విరియుచుండు. మన దేశ, జాతి, భాషాదులు.

" .....

స్రక్కృత మంజెటులున్నవోచూచి,
పూర్వపుం భోగము లూహచేసి
కను పొంగిల జారెడి బాష్ప నీరమల్
చేగిలిగించి, కృశించు.

వారి ఆయాయిభావముల విశదీకరించుసప్పుడావేదనతో,

" .....

హృదయ మంతయు సంచలనమ్ముపొంది,
కర్ణికలను బాష్పముల్ తరుము కొంచు
ప్రవాహమ్ముకట్టి వచ్చు."

వారి నటనిట విశ్రాంతి సమయంబు లందు కలసి మూచ్చేటింపు మనము మనలను వీడి తన్మయ త్వము నొందుదుము. వారితో నొక ఘడియ ముచ్చటించుటన అపరిమిత విజ్ఞానసంపాదనము. అంతరంగంబును హృదయంబు విప్పి జెప్పు. అంత మన యంతరంగ మెంతేని విశాలంబు నొందు.

రెండేండ్ల గురువు, నూరేండ్ల మిత్రులు, వెయ్యేండ్ల బంధువులు. కవి అంతకన్న పండితులు, అంతకన్న విమర్శకులు, అంతకన్న పరిశోధకులు.

"అణగి జీవరాసులందు లోకోత్తర
మొక్క దివ్యతేజ మొప్పుచుండు
దాని వెల్వరింపదగు కీ లెరింగిన
వాడెపకల భువనభరణ చణుడు."

ఆ "కీలె" రిగినవారు నిరుప మోత్తమశీలురు. అజాతశత్రులు వారొక ఆదర్శ పురుషులు.

చిరునవ్వు ఆననంబున నాట్యమాడుచుండ, మదీయ సమస్కృతుల కరపంజరమే నందికొను వారి మూర్తిని నా హృదయంబునుండి తీసివేయజాలను.

వారితో నాకు గల యనుభవములో నిది కొంతయే!

అన్యభాషల నెన్నిటో అరసి తరచి
'ఆంధ్రభాషకు హారూప్యమదియె గాదె!'
అనిన భావంబు దేశానికంతచాటి
తల్లిసేవకు వీరలు తరలినారు
వివిధభాషా విశేషముల్ విశదపరచి
తెలుగునందలి మాధురి తేటపడగ
ఆర్ష పత్రిక నొకదానినందజేసి
తెలుగు తల్లికి యశమును తెచ్చినారు.

వారియందలి ప్రేమచే, శ్రద్ధచే, భక్తిచే, అనురాగముచే, గౌరవముచే, వారిపలె మహాశయముల నేర్పరుచుకొని జీవితము గడప గడంగుదుము గాక!

పుణాణా శ్రీరామచంద్రమూర్తి,
కార్యదర్శి, ఆంధ్రభాషాభిరంజనీసంఘము,
సైన్సుకళాశాల, పూంబ్రము.

వ్యాయామక్రీడలు

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసుపందెములు

ప్రారంభపోటీలఫలితములు

మద్రాసు, మార్చి 8:—

యస్. ఐ. ఏ. ఏ యాజమాన్యమున దక్షిణ ఇండియా చాంపియన్‌షిప్ టెన్నిసు పందెములు మొన్న ఆదివారము ప్రారంభమయ్యెను. ఈమారు సింగిల్సుకు 28 మంది పోటీచేసియున్నారు. వారిలో ముఖ్యులు టి. కే. రామనాథన్, జానకిరామయ్య, యస్. కృష్ణస్వామి, బి. రాచప్ప, బాబ్జి, యస్. నారాయణరావు, యస్. శివస్వామిగార్లు. పురుషుల డబుల్సులో 19 జట్లు పోటీ చేయుచున్నవి. స్త్రీల సింగిల్సులో 7 గురు పోటీచేయుచున్నారు. వారిలో ముఖ్యులు మిస్. ఉడ్‌బ్రిడ్జి, మిసెస్ శాస్త్రి మిస్. బి, జి. రంగనాథార్లు స్త్రీలడబుల్సుకు 6 జట్లు పోటీ చేయుచున్నవి. మిక్స్‌డు డబుల్సునందు 10 జట్లు పోటీ చేయుచున్నవి.

ఆదివారము యీక్రింది పోటీల ఫలితములు చేకూరెను.

జే. టి. వాన్‌రాన్‌గారు ఆర్. బి. వి. భాస్కర్లు రావుగారిని ఓడించిరి. 8-5. 6 2. టి. ఏ రామరావు, రవివర్మను ఓడించెను. 1-6 6-2, 6-2. యం. వి. బాబ్జి పూర్ణచంద్రరావును వోడించెను. 6-2. 6-4. మోహన్ సారథిని వోడి చెను. 6-2. 6-2.

నిన్నటిరోజున యీక్రింది ఆటలుజరిగెను. జీవన రావు, పిఠాపురం మహారాజకుమార్‌ను ఓడించెను 6-1. 6-1.

పురుషులడబుల్సు-బాబ్జి బాలగోపాలంగార్లు పల్లాకిమిడి యువరాజుజట్టును ఓడించిరి.6-3,6-2.

టి. కే. రామనాథన్ చెన్నకేశవులు లు గార్లు యస్. పి. సారథి కే. సుందరరాజన్ గార్లను ఓడించిరి. 7-5. 6-2.

జట్రోలు గిన్నె ఫుట్‌బాల్

బెజవాడ రెయిన్బో జట్టు సెమిఫైనల్సుకు నిలుచుట

మద్రాసు, మార్చి 8:—

జట్రోలు గిన్నె ఫుట్‌బాల్ పందెముల క్వార్టరు ఫైనలులో నిన్న సాయంకాలము బెజవాడ రెయిన్బో జట్టు ప్రిమరోజ్ క్లబ్బును రెండు గోల్సుల 2-0 గోలులతో విజయముగాంచెను. బెజవాడవారు నిపుణతతో ఆడినను, వారిలో ఎక్కువ ఏకీభావము కన్పించుటలేదు. అదియునుగాక ఆటకాండ్రు అనవసరముగ ఎక్కువసేపు ఆలస్యముచేయుచూ ఆడినందున ప్రత్యర్థులు వారిని ప్రతిఘటించు అవకాశముండెను. బెజవాడవారు బంతిని పలుమారు గోలువద్దకు గొంపోయియూ, గోలువేయక అనేక అవకాశములను జారవిడిచిరి. ప్రిమరోజ్ క్లబ్బు ఆటకాండ్రు ఎక్కువ సమర్థులు కాకపోయినను మిక్కిలిపట్టుదలతో ఆడుచూ బెజవాడ జట్టుకు బాగుగా పోరునొసగిరి. మొదటి అరగంట వరకు ఎవరు గోలు చేయలేదు.

రెండవ అరగంటలో బెజవాడవారు కొంత పట్టుదలతో ఆడుచూ రెండుగోలులువేసి పోనిగెలిచిరి.

ఆదివారము నాడు తిలకు సార్థకజట్టు సెమిఫైనల్సులో మోతీజా వెస్టైల జట్టును 4-1 గోలులలో ఓడించి కడపటి పోటీకి నిలిచెను.

రేపటి ఆట

రేపు 9 వ తేది బెజవాడ రెయిన్బోజట్టుకును పచ్చయప్ప ఫుట్‌బాల్ జట్టుకును సాయంకాలము 5-10 గంటలకు సెమిఫైనల్సు పోటీ జరుగును.

* * * *

టెనిసన్ ప్రభువు క్రికెటుజట్టు ఇంగ్లాండు చేరుట

లండన్, మార్చి 7:—

టెనిసన్ ప్రభువు క్రికెటుజట్టు ఆటకాండ్రు ఇంగ్లాండుచేరిరి. వారందరు మంచి ఆరోగ్యము కలిగియున్నారు. (రూటరు)

నిర్భయముగా పోవుటకు RALEIGH



రాలేసైకిల్ పై దృఢనమ్మకముండనిమ్ము

రాలేసైకిల్ మీద సుఖముగాను నిరపాయముగాను ప్రయాణము చేయుము. నిపుణులైన వారిచే శ్రేష్టమైన పరికరములతో చేయబడి, ఎంత కఠినముగావాడినను రాలేసైకిల్సు బాగుగా పనిచేయ గలవు. రాలేసైకిలును కొని నిజమైన సైకిలింగు సౌఖ్యమనుభవింపుము.

చక్కని విలువ శ్రేష్ఠమైన రకము

డీలర్లందరిపద్ద దొరకును.

RALEIGH

పూర్తిగా ఉక్కుమయమైన సైకిలు.

No. 2

ఇది వేరుగా కనుబడును...
ఇది ప్రత్యేకమైనది

ఇది అద్దమునలె సుందరమవలెను, కెంపువలె ఎల్లనిరంగు గలిగియుండుటవలనను, బియర్స్ ఇరవ సబ్బులనుండి మార్చబడుచున్నది. ఇది ప్రత్యేకమైనదే-దీనిని తయారింపు విధము విశ్వాసమైనది. ఈ విధాయక సుందర ఏలాటి మడకలును తొలిగించగలిగినది. బియర్స్ సబ్బులలో లేలికైనదియు పరిశుద్ధమైనదియునగును. నేటినుండి బియర్స్‌నే మీ సబ్బుగా వాడుము.

Pears

I.T.G.2514-8

లావణ్యమునకు దీనికి సమానమైనదంటిదిలేదు

A. & F. PEARS LTD · ISLEWORTH · ENGLAND

TELUGU

ఆయుర్వేద ప్రచారసభ వారి ఆరోగ్య సూత్ర

6 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలకు ప్రారంభ మైనది

మద్రాసు, మార్చి 8:—

1938 సం॥రం మార్చి 6-వ తేది మరాడను పురుసేటలోని డాక్టరు ఆనంద లక్ష్మీపతిగారి భవనమునుండి జాతీయజండాలతోను ఆరోగ్య ప్రచారమునకు అవసరమగు చిత్రలేఖనములు, సూత్రములు వ్రాయబడిన చిత్రవర్ణములకు పటములతోను బయలుదేరి ముఖద్వారముద్ద రహదారిలో గౌరవనీయులగు మంత్రి వి. వి. గిరిగారి ఆధిపత్యమున జరగసభ గావింపబడెను. ఆసభలో ప్రథమమున ధన్వంతరి ప్రార్థనము ఆయుర్వేద డాక్టరు శ్రీనివాసరావుగారిచేతను తదితరఆయుర్వేదవైద్యులచేతను జరుపబడెను. పిమ్మట డా॥ లక్ష్మీపతిగారు ఆయుర్వేదయాత్రియొక్క ఉద్దేశ్యములను గూర్చియు అద్దాని అవసరమును గూర్చియు సూత్రార్థములను వివరీకరించుచు ఉపన్యసించిరి.

గౌ॥ మంత్రి వి. వి. గిరిగారు ఇట్టిప్రచారము ముఖ్యావసరమనియు, హిందూదేశమున ప్రథమమున ఇట్టి ప్రచారము ప్రారంభించిన శ్రీ లక్ష్మీపతిగారు నందనీయులనియు, కాలక్రమమున కాంగ్రెసు గవర్నమెంటువారు వీనిని ప్రోత్సహించెదరనియు, అతిఉత్సాహముతో ఆచరణయోపమునకు తెచ్చిన లక్ష్మీపతిగారిని కొనియాడిరి. అచ్చటనుండి గౌ॥ మంత్రి గిరిగారును లక్ష్మీపతిగారు ప్రయాణమును సాగించిరి.

1. ముందు సూత్రార్థములను వివరీకరించు పటములు వెనుక క్రమక్రమమున.
2. ఆరోగ్యసూత్రములను అధ్యయనము చేయుచుండు శిష్యబృందము.
3. ఆ వెనుక గ్రహణాపస్తులగు పురజనులు.
4. పరివారజనము.
5 మార్గశిశు నివారకములకు పాసీయములు, ఘనములు, నీరుమజ్జిగలను మోయుబండ్లు.
6. ఇరుపార్శ్వములను ఎదుటను మార్గము విశదీకరించి బారబరిచేయు రక్షకభటులు (పోలీసులు.)

మొదలగు బహువిధజనులతో గూడి సుమారు 4 ఫర్లాంగులు నిడివిగల యాత్ర శాంతియుతమై, సూత్రాధ్యయనములచే వ్యక్తిగోష్ఠితో గూడి జైత్రయాత్రవలెను సాగించబడెను. చూపరులకు శ్రోతానందకరముగా నడుపబడెను.

శ్రీ గిరిగారు తమకుమారుండు కాన్సులు కార్యములయొక్క తొందర్లల్ల లక్ష్మీపతిగారి పంప్రతిపుపైని జనుకకు మరలిరి.

మార్గమధ్యమున పొగ్లమెంటరీ శకటకిగారకు శ్రీ బాపినీడుగారు కలసి కొంతవరకు సాగి మరలిరి.

శ్రీ కాశ్వర రావుగారున్నూ వెనువెంట కలసి యాత్రలో పాల్గొని మరలిరి.

మార్గమధ్యమున అనేకపౌరులు శ్రీ లక్ష్మీపతిగారిని పుష్పమాలలతోను ఉపచార వాక్యములతోను సత్కరించి వెంటనడచిరి.

యాత్రి సుమారు 3 గంటలకు పట్టణమార్గమున నడచి పట్టణమును కదలి గ్రామముల ప్రవేశించెను.

అయినావరం

అయినావరంనుండి పౌరులను పంచాయితీవారును మార్గమధ్యమున ఎదుర్కొని ఆత్యుత్సాహముతో తమ వీటికిగొనిపోయి బహువిధ అలంకారములతో విడిదిలో కూడిన సభయందు పరివారు డిను డాక్టరుగారిని సుఖాసీనుల చేసిరి. ఆర్ఘ్యపాద్యముల నిచ్చిరి.

పిమ్మట గ్రామవాసులతోను, యాత్రపరులతోను మూడి సభ ప్రారంభింపబడెను. శ్రీ లక్ష్మీపతిగారికి పంచాయితీవారిపక్షమున ఆహ్వానము యివ్వబడెను. వారిని శ్రీపాలకోడేటి వెంకటకృష్ణరావు డాక్టరుగారిని పుష్పమాలలచే పూజించిరి. మిగతావారితోకలసి అందరికి ఫలపుష్పములను పంచిపెట్టబడెను.

శ్రీ లక్ష్మీపతిగారు జవాబుయిచ్చుచు గ్రామములో సనాతనమను ఆచారవ్యవహారములు నశించలేవనియు, పరపరిపాలనచే ఆయుర్వేదమునకు సహాయము లేకున్నను జీవించియున్నదనియు, యిప్పటి కాంగ్రెసు గవర్నమెంటువారు తప్పక సహాయులై ప్రజలకొరకు నెరవేర్చగలరనియు. అయినను ప్రజలఆరోగ్యనమఖ్యావసరమనియు మృదుమధురముగా పలువిషయములు సుబోధకముగా బోధించిరి. కొందరు పౌరులును, పంచాయితి ప్రసిడెంటుగారును ఆయుర్వేదమునకు స్వానుభవములను, దానివలనను, ఇంగ్లీషు వైద్యమువ తమకుగల అపనమ్మకమును, సత్యమును వివరించు మా తమకు ఆయుర్వేదవైద్యులచే నయపడు ఆయుర్వేదవైద్యమే ముఖ్యావసరమనియు, ప్రస్తుత కాంగ్రెసు గవర్నమెంటువారు ఆయురారోగ్యమును సనాతనధర్మములను కాపాడుదు రనునమ్మకముగల దనియు ఏకగ్రీవముగా నొక్కి పల్కిరి. పైవిషయములలోని సత్యమును తాము బాగుగా గుర్తించితిమనియు, ఆయుర్వేదవైద్యము ముఖ్యావసరమయిన దనియు, స్వానుభవములతో చర్చించుచు శ్రీ పాలకోడేటి కృష్ణారావు డాక్టరుగారు చక్కగా ఉపన్యసించిరి. అచ్చటనుండి వీడ్కోలునుపొంది ఆగ్రామవాసులు మార్గదర్శకులుగా ఆరోగ్యసూత్రాధ్యయనముతో బయలుదేరిరి.

విల్లివాకం

మార్గమధ్యమున విల్లివాకం పౌరులు, పంచాయితివారు ఎదుర్కొని విల్లివాకమున అంతకు పూర్వమే ఆమర్చబడిన సభకు తోడ్కొనిపోయిరి. సభాప్రదేశము బహురమణీయముగా నుండెను. తటాకతీరమున పెంకాయ, మొదలగు వృక్షవాటికయందు సభ మార్చబడెను. అదియే నిజమగు ఆరోగ్యాశ్రమముగా నుండెను.

యాత్రికులందరకు అర్ఘ్యపాద్యముల నిచ్చి చల్లని కొబ్బరికాయనీటితో సేదతీర్చిరి. శ్రీ లక్ష్మీపతిగారిని, డాక్టరు కృపారావుగారిని, ఆయుర్వేద వైద్యులను కొందరను పుష్పమాలాలంకృతులచేసి మిగిలినవారికి పుష్పగుచ్ఛములనిచ్చి సత్కరించిరి.

పంచాయతి ప్రెసిడెంటుగారును కొందరు ఆంగ్లేయవైద్యకరోమణులును స్వాగతమును పలుకుచు పరిచయపరిచిరి. ఆయుర్వేదముయొక్క ప్రాముఖ్యమును తెలుపు స్వానుభవమున గుర్తించితిమనియు, అదియే దేశమునకు ముఖ్యావసరమనియు, ఆయుర్వేదప్రచారకసభవారి యీప్రచారము అదృష్టప్రాయ మని దీనియందలి సత్యముచే ఇది వృద్ధికి రాకతప్పదనియు, ఆయుర్వేద ప్రాశస్త్యమును బహువిధముల వివరీకరించిరి. అందరను ఉపన్యసించిన పిమ్మట డాక్టరు లక్ష్మీపతిగారు 30 సం॥ రములనుండి ఆయుర్వేదమున తమకుగల అనుభవములను, ఆంగ్లేయవైద్యమునకంటె ఆయుర్వేదమున గల అధిక్యతిమ, ఆరోగ్యప్రచారము యొక్క అవసరమును చెప్పి సభ కృతజ్ఞతలతో చాలించి కగుపక్క గ్రామమునకు ప్రయాణమైరి.

కరుక్కు

అంతకుపూర్వము అద్భుత వేదియుండిన కరుక్కు గ్రామవాసులుమార్గమునూపగా సాయంసమయమున, కాలిమార్గమున పొలములమీదుగాను రయిలగట్టుమార్గమునను నడచిరి. రైలుగట్టునుండి గ్రామమునకు పోవుమార్గము నీటిలోను, రైలుగట్టులమీదుగాను నడచి అచ్చట స్కూలు ఉపాధ్యాయులచే ఏర్పాటు చేయబడినసభకు పోయిరి.

వారు బహువిధముల సన్మానించిరి. అర్ఘ్యపాద్యముల నిచ్చిరి. సభలో అభ్యర్థనపత్రిక సమర్పించబడెను. ఆగ్రామమున పబుగారు గ్రామకాంగ్రెసుసంఘ ప్రెసిడెంటుగారు ఉపాధ్యాయులును మరికొందరును ఆయుర్వేదవైద్య ప్రాముఖ్యమును ఆరోగ్యప్రచారావసరమును, ప్రచార సభవారి ఆదర్శత్వమును, డాక్టరు లక్ష్మీపతిగారి స్వార్థరహితజీవనమును గుర్తించునూ చెప్పిన ఉపన్యాసములకు జవాబుగా శ్రీ లక్ష్మీపతిగారు ఆయుర్వేదప్రాశస్త్యమును గూర్చియు, ప్రచారమును గూర్చియు, ప్రచారసభవారి లక్ష్యమును గూర్చియు ఉపన్యసించిరి.

వెంకటాపురం

వెంకటాపురినుండి కొందరువచ్చి తోడ్కొనివెళ్లిరి. కాలిదారి, చీకటి, నీరు బురద అయినను అత్యుత్సాహముతో ప్రచారకులు పరివారముతోడుగా నడచిరి.

వెంకటాపురంగ్రామస్థులును సమీపగ్రామము లైలుగట్టుకు రెండువైపులనున్న వరదరాజపురం గ్రామస్థులును కలసి స్కూలుభవనములో దేర్పరచిన సభలో ప్రవేశించిరి. పూర్వులకు తీసిపోవని సమస్త ఉపచారములును వారుకూడ జరిగించి అర్ఘ్యపాద్యముల నిచ్చి పుష్పమాలికలు నిచ్చిరి.

దైవప్రార్థనతో గోవిందరాజు మొదలియారు గారి ఆధిపత్యమున సభ ప్రారంభించబడెను. సభలో రెండు గ్రామములవారును, కొందరు వైద్యవిద్యార్థులును, పాలకోడేటి కృష్ణారావు డాక్టరుగారును డాక్టరు లక్ష్మీపతిగారి సోదరులు ఆనంద కృష్ణమూర్తిగారు (మాధవరం)రు ఆయుర్వేదవైద్యప్రాశస్త్యమును గూర్చియు దీనియందు మన పూర్వుల విజ్ఞానమును ప్రస్తుత స్థితిగతియు వివిధవిషయములను ఉపన్యసించిరి.

పిమ్మట డాక్టరు లక్ష్మీపతిగారు ఆర్షేయమగు ఆయుర్వేదసూత్రములు తాము చదివియు శిష్యులచే చదివించియు సూత్రార్థమును విపులముగా నుపన్యసించిరి.

సోయంబేడు

అంతట జయధ్వనులతో సభ ముగిసెను. అచ్చటనుండి కాలిదారిని రోడ్డుదారిని కొంతవరకు నడచి రాత్రి సుమారు 9½ గంటలకు సోయంబేడు గ్రామములో దేవాలయమున ఏర్పాటుకాబడిన సభాస్థలమునకేగిరి. అచ్చట వారలచే సమకూర్చబడి సమర్పించబడిన పుష్పహారాదులు గ్రహించిరి. పలువురు ఉపన్యసించిరి. ఆయుర్వేదప్రాముఖ్యమును ప్రజలే గ్రహించి ఆయుర్వేదమును ప్రోత్సహింపవలెనని తొలుదొల్త నొక్కి వక్కాణించిరి.

ఆవడి

గ్రామవాసులు మార్గముచూపగా ఆరోగ్యాశ్రమముచేరిరి. అద్భుత ఆశ్రమవాసులచే సమకూర్చబడిన పండ్లు, నీరుమజ్జిగలు సేవించి విశ్రమించిరి. భోజనముచేసి నాటిరాత్రి నిద్రించి ఉదయము రైలుమార్గమున పట్టణము చేరిరి.

ఇట్టి యాత్రివలన ముఖ్యముగ గ్రహింపవలసిన విషయము, పల్లెలలో ఎవ్వరికిగాని ఆంగ్లేయవైద్యవాంఛ లేదని, పూర్వాచారములుగాని, అతిథి అభ్యాగతపూజలు నగరములలోవలె పూర్తిగా నశించలేదనియు ప్రబోధమువలన పునరుద్ధరించుటకు ఇట్టిప్రచారము మిక్కిలి అవసరమనియు స్పష్టమగుచున్నది.

యాత్రాసందర్భమున చెన్నపురి రక్షకభటులు తమధర్మమును గుర్తించి అధికారభావమును లేక సహకారభావముగలిగి సాంగముగా యాత్రకు తోడ్పడుట ముదావహమై ప్రజారాజ్యప్రాప్తియొక్క సూచనగా వున్నది. (ఒ. వి)

బస్సులపై హెచ్చుపన్ను

బస్సులయజమానుల అసమ్మతి

మదరాసు, మార్చి 7:—

ఇటీవల మద్రాసు అసెంబ్లీయందు ఆమోదింపబడిన ట్రాఫిక్ కంట్రోలు బిల్లు విషయము గూర్చి ఆలోచించుటకు చెన్నపురియొక్కయు యితర పౌరసంస్థలయొక్కయు బస్సుల యజమానుల సభ నిన్న టిబోజన మాంటు రోడులో శ్రీ. యస్. సుందరం అయ్యరుగారి అధ్యక్షతను జరిగెను. సభవారు యీ క్రిందితీర్మానములను గావించిరి.

బస్సులమూలమున ఆదాయము తక్కువగానున్న యీ సమయమున బస్సు యజమానులు మూడునెలల కొకమారు కట్టవలసిన పన్నును ప్రభుత్వమువారు హెచ్చింప నుద్దేశించుటను యీసభవారు నిరసించుచున్నారు. బస్సులపై యిప్పుడే పన్ను అధికముగానున్నది. ప్రజాహిత ప్రభుత్వము పన్నును తగ్గించునని సంఘమువారు ఎదియుండిరి. పన్నును తగ్గించుటకు బదులు దానిని హెచ్చుజేయుటవలన యీవ్యాపారమునకు భంగము వాటిల్లును గనుక పన్నును హెచ్చించుటను గూర్చి యీసభవారు తమ నిరసనము దెలుపుచు తీర్మానము గావించిరి.

ట్రాఫిక్ కంట్రోలు బిల్లును అసెంబ్లీయందు ప్రవేశపెట్టుటకు పూర్వము బస్సుల సంఘముయొక్క అభిప్రాయమును ప్రభుత్వము వారు తెలిసికొని యుండవలెను. అటుల జేయక పైబిల్లును, ఆతురతతో ప్రజల అభిప్రాయ మెరుగనుటకు వ్యవధి నొసగకయే అసెంబ్లీలో ఆమోదించుట యీసభవారు ఖండించుచున్నారు. ఈ పైవిషయములను ప్రభుత్వమువారికి తెలుపు కొనుటకై నొక రాయబారము వెళ్లవలసినదిగ తీర్మానింపబడెను.

వాతావరణస్థితి

1938 సం॥ మార్చినెల 8 వ తేదీ మంగళవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణత	అత్యల్పోష్ణత	గత 24 గంటలలో వర్షము	సంవత్సరం 1-వ తేదీనుండి వర్షపాతము	సాధారణ వర్షపాతము, తేడా
గోపాలపురం	84	73	0	1.1	—4.7
విశాఖపట్టణం	86	75	0	2 1	—3.7
కాకినాడ	88	74	0	0.6	—6.8
మచిలీపట్టణం	91	78	0	1.1	—6.1
కర్నూలు	102	72	0	0 4	—1.4
[illegible]	100	76	0	0 3	—2 8
[illegible]	102	74	0	4.8	—0.8
నెల్లూరు	95	73	0	18 8	+2.0
[illegible]వేలూరు	87	72	0	33.5	+8 7
బెల్లారి	95	68	0	17.6	+6 1
కడప	99	72	0	4.0	—1.8
కోయంబత్తూరు	98	69	0	7.6	+1.7
కాకినాడ	86	78	0	37.6	+6 2
తిరుచునాపల్లి	97	75	0	8 1	—1.8
మధురై	98	73	0	7.8	+0 1
పాంబన్	89	77	0	22.1	+0 3
పాలంకోట	0	0	0	14 8	+0.9
తిరువేంద్రం	90	78	0	11 8	+1.8
కొచ్చిన్	88	79	0	8.3	—1 7
మంగళూరు	89	78	0	0.5	—3.2
మెర్కారా	77	65	0	4.4	—0
మద్రాసు	88	71	0	32 5	10.6
వెంగుర్లా	93	66	0	2.4	—1 5
కూనూరు	75	52	0	20 4	—0
కొడైకెనాల్	68	50	0	13.6	—3.4
కాలికట్టు	91	77	0	4.2	—2.9
కొలంబో	87	76	0	28.1	+8.9
కొలంబో	85	74	0	0	—0.6
కలకత్తా	97	70	0	1.8	—.8
[illegible]	94	64	0	0.8	+1.0
ఢిల్లీ	86	57	0	2 8	+0.4
[illegible]	83	71	0	2 6	+1.4
[illegible]	88	69	0	3.5	+0.9
[illegible]	94	62	0	0.9	—1.1
[illegible]	93	67	0	2 7	—[illegible]
కరాచీ	100	65	0	0 8	—2.1
పెషావర్	76	57	0	2.7	—1.5
రంగూను	96	69	0	8.4	+4.8
సిమ్లా	58	43	0	9.8	+1.5
అనంతపురం	0	0	0	0.6	—0
మద్రాసు	51	40	0	16 6	+5 8

పూనా, మార్చి 8:—

అసామలో వానపడెను, సిల్చారులో 3, చిరపుంజి 2, డిబ్రుగర్ 1, సిబ్సాగర్ ½ అంగుళముల వానపడెను. పశ్చిమోత్తరమున కూడా కొద్దిగా వర్షించెను, పశ్చిమోత్తర పరివార్తు పశ్చిమహిమాలయములందు ఎక్కువగనుఅసాము మద్రాసుకు ఆగ్నేయమున కొద్దిగను వర్షించును. (అ. ప్రె.)

స్థానికవార్తలు

సన్నబియ్యము
కీపాలు కాలిగిచుచేరు
ఇపు 9 వ తేదీ సాయం. 6-49 గం.
10 వ తేదీ సాయం. 6-49 గం

మదరాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 9 వ తేది సాయంకాలము 4 నుండి 4-30 గంటలవరకు దేవాలయములు (బడిపిల్లలకు గాను).

సాయంకాలము 5-30 నుండి 7-30 గంటలవరకు సలాము హుసేను నేటుగారు - హిందూస్థానీ సంగీతము (గాత్రము).

10 వ తేది సాయంకాలము 4 నుండి 4-30 గంటలవరకు సంగీతము (బడిపిల్లలకు గాను).

సాయంకాలము 5-30 నుండి 7-30 గంటలవరకు శ్రీ టి. యస్. కృష్ణమాచార్యులుగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము).

శ్రీసమర్థసంప్రదాయభజనసభ:—

పైపభియాజనూన్యమున మదరాసు గోవిందప్ప నాయునివీధి 215 నెంబరుగల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానపు పత్రమునందు 1938 సం॥ మార్చి నెల 9 తేదీ బుధవారము సాయంత్రము 6 గంటలకు శ్రీమతి కే. కామాక్షిబాయిచే "ఉపా పరిణయము" అను కాలక్షేపము జరుపబడును.

సర్. యం. సి. టి. ముత్తయ్య చెట్టియార్ ఉన్నతపాఠశాల (మదరాసు) తెలుగుసంఘము, ఈ సంఘమువారపున ఈనెల 9 వ తేదీబుధవారము (9-3-1938) సాయంత్రము 4-20 గంటలకు పచ్చప్పకళాశాల హైస్కూలునందు ప్రధాన ఆంధ్రపండితులైయుండు బ్రహ్మశ్రీ విద్వాన్, రామలింగశాస్త్రిగారు "లఘువాతి నాంధ్రము" అనువిషయమునుగూర్చి యుపన్యసించెదరు.

రాష్ట్రభాష తరగతి:—రాష్ట్ర భాషాశిక్షణ తరగతి త్యాగరాయనగరంలో హిందూప్రచారసభలో రేపు 9 వ తేదిమండి ప్రారంభింపబడును. ఈ తరగతి వారమున మూడురోజులు సాయంకాలము 6 నుండి 7 గంటలవరకు జరుగును. తరగతిలో చేరదలచువారు హిందీప్రచారసభ మేనేజరుకు మార్చి 9 లోగా దరఖాస్తుపెట్టుకోవలెను.

హిందూ మత ధర్మాదాయముల బోర్డు కమిషనరు పర్యటనము

హిందూమత ధర్మాదాయముల బోర్డుకమిషనరగు శ్రీ ఇ. ఫి. సుందరరెడ్డిగారు యీ క్రింది కార్యక్రమము ననుసరించి పర్యటనమొనర్చెదరు. మార్చి 7 రాత్రి మద్రాసునుండి బొంబాయి మెయిలులో బయలుదేరుట. మార్చి 8, 9, ఆదోని నిరానికికి వెళ్లుట. మార్చి 10 బళ్లారి, మార్చి 11 నుండి 14 తేదీ వరకు హుబ్లీనేట, హాంపి, హుబ్లీసూర్యనారాయణపురం, మైలారులకు వెళ్లుట. మార్చి 15 ఉదయము చెన్నపురం చేరుట.

అ॥ భా॥ రైతుమహాసభ

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రకటన

బెజవాడ, మార్చి 6:—

అఖిలభారత రైతుసంఘ కార్యనిర్వాహక వర్గము వారిపుమలో ఏమార్పులను నిర్ణయించునదాని ననుసరించి అ. భా. రైతుమహాసభ ఎన్నికక్రమములో యీ క్రింది మార్పులు చేయబడెను.

(1) అ. భా. రైతు మహాసభకు డెలిగేట్ల ఎన్నిక—ది 23-3-38 లోపు.

(2) అ. భా. రైతుమహాసభాధ్యక్షునినూహించు నామినేషను—ది 2-4-38 వ తేదీ ఉదయం 10 గంటలకు. మరా. నామినేషనులు బెజవాడ రాష్ట్రరైతుసంఘ ఆఫీసులో తీసుకోబడును.

(3) అ. భా. రైతు మహాసభాధ్యక్షుని అ. భా. రైతుసంఘ ప్రతినిధులను ఎన్నుకొనుట. ది 2-4-38 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు డెలిగేట్ల సమావేశము బెజవాడలో అ. రా. రైతుసంఘ ఆఫీసులో జరుపబడును.

(4) అ. భా. రైతుమహాసభ—ది 21.4-38 నుండి 24.4-38 వరకు బెంగాలులో తిప్పరా జిల్లాకోమిల్లా.

అ. భా. రైతుసంఘ తీర్మానము ప్రకారం డెలిగేట్లు ఎన్నిక 27-3-38 వ తేదీలో జరుగవలెనన్నను ఆంధ్రరాష్ట్రరైతురక్షణదినము 25-3-38 వ తారీఖున మద్రాసు చేరుచుండుటవలన, ఆనాడు రాష్ట్రమంతటా రైతుసంఘాలు తెవిన్యూఆఫీసులకు పోవలసివుండుటచే డెలిగేట్ల ఎన్నిక ది 23-3-38 వ తేదీలోపున జరుపుటను నిశ్చయించవలసినది. అ. భా. రైతుసంఘ కార్యదర్శిగారి అంగీకారము తీసుకొనబడెను.

జిల్లా పభ్యత్వము-జిల్లాప్ర	మొత్తం పభ్యత్వం	ప్రతినిధుల సంఖ్య
ఉత్తర విశాఖపట్నం	6186	11
దక్షిణ విశాఖపట్నం	8214	14
తూర్పుగోదావరి	10000	18
పశ్చిమగోదావరి	6000	11
కృష్ణా	11248	20
గుంటూరు	6956	12
నెల్లూరు	8192	6
కడప	400	2*
కర్నూలు		2*
అనంతపురం		2*
చిత్తూరు		2*

* ప్రతిజిల్లాకు కనీసము ఇద్దరు డెలిగేట్లను పంపుటకు ఏర్పాటుచేయుటచేత కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలకు ఇద్దరు ప్రతినిధుల చొప్పున తక్కిన జిల్లాలకు 570 సభ్యులకు 1 ప్రతినిధి చొప్పునను ఏర్పాటుచేయడమైనది.

అ. భా. రైతుసంఘసభ్యులు మన రాష్ట్రమునకు 10 కన్న హెచ్చుపుండరాదు. వీరి ఎన్నిక బెజవాడలో ది 2-4-38 వ తారీఖున అం. రా. రైతుసంఘ ఆఫీసులో జరుగు డెలిగేట్లసమావేశములో జరుగును. అ. భా. రైతుమహాసభ ప్రతినిధి రు 0-8-0 న్ను అ. భా. రైతుసంఘ ప్రతినిధి రు నుము రు 1-0-0 న్నూ ఏర్పరుచుటకు సదరు రుసుము పదరు సభ్యులు 2-4-38 వ తారీఖున 12 గంటలకు అ. రా. రైతుసంఘఆఫీసు చేర్చకపోయిన డెలిగేట్ల సమావేశములో పాల్గొనుటకు అర్హత గోల్పోవుదురు.

కొమ్మారెడ్డిసత్యనారాయణమూర్తి.
అధ్యక్షుడు, అ. భా. రైతుసంఘం.

ఆరోగ్యము యౌవనము ధాతుపుష్టి
మీరు తిను ప్రతి ఒకాసా మాత్రలో గలవు



10 సంవత్సరములనుండి అమోఘమైనది.

మనిషిలో అపరిమితారోగ్యమును ధాతుపుష్టిని కలిగించు గుణములు గలవు. శరీరములోని నిస్సత్తువను బాపి బలమును, ఆరోగ్యమును శక్తిని కలిగించి నూతనపురుషుని గావించును. నరములకు [illegible] నూతనపురుషుని గావించును.

మాదిరిలను జూచి మోసపోకుడు
ఎల్లప్పుడును దానిని వాడుడు.

ఒకాసా
రెండుసైజులలో దొరకును.
చిన్నది రు 3/12/- పెద్దది రు 10/-
క్రొత్త పరమునకు వివరములకు మద్రాసు ఏజన్సీ వారికి వ్రాయుడు.

ఒకాసా కంపెనీ,
బర్లిన్ (ఇండియా) లిమిటెడ్.
4-153, బ్రాడ్వే, మదరాసు.
హెడ్ ఆఫీసు:—పో. బా. 396, బొంబాయి.

ఆంధ్రదేశమునకు నూతన సంవత్సర కానుక?

జయాఫిలిమ్సువారి పౌరాణికచిత్రము

కృష్ణజరాసంధ

17-3-38 తేది సికింద్రాబాదు - మనోహరటాకీస్.
,, విజయనగరం - భారతలక్ష్మీటాకీస్
1-4-38 తేది కాకినాడ - క్రౌనుటాకీస్
1-4-38 తేది బెజవాడ - మారుతీ సినిమా
1-4-38 తేది మచిలీపట్టణం - మినర్వా టాకీస్

1935, 1936, 1937 వరుసగా మూడు సంవత్సరములందు మద్రాసు ఫిలిం లీగు చేబట్టియందు ప్రథానగౌరవము నొందిన

శ్రీయుత వేమూరి గగ్గయ్య — జరాసంధుడు

ఆంధ్రనాటక సినిమారంగములకు చిరపరిచితులగు

కొచ్చర్లకోట సత్యనారాయణ — టి. రామకృష్ణశాస్త్రి — కొత్తూరి సత్యనారాయణ — బి. బ్రహ్మయ్య — రాజమ్మ — దుర్గాకుమారి

మున్నగు తారాగణము యిందు పాల్గొనినది.

కర్ణపేయమగు పాటలతో, ఆకర్షణీయమగు నృత్యములతో, నేత్రానందకరమగు దృశ్యములతో, శ్రీ వెంకటగిరి సంస్థానమువారి రథగజతురగపదాతి బృందములతో, సర్వలక్షణసమన్వితమై, మీ నగరములలో విడుదల చేయబడుచున్నది. తేదీల గుర్తింపుడు.

దర్శకుడు: చిత్రపు నరసింహారావు.
కవి: శతావధాని, వేలూరి శివరామశాస్త్రి

Printed & Published by K. Nageswara Rao At Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras. Editor:—K NAGESWARA